జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం




కృష్ణ శుక్రవారం 27 మార్చి 2026 సంపుటి : 01 సంచిక : 63 పేజీలు : 12 వెల : 4/- PRGI No. APTEL/26/A0119,

విక్రం సంవత్సరం – పింగళ 2081, ఆషాఢము 3 ఇండియన్ సివిల్ క్యాలెండర్ – 1946, ఆషాఢము 17 పూర్ణిమంతా – 2081, ఆషాఢము 16 అమాంత – 2081, ఆషాఢము 3 తిథి శుక్లపక్షం తదియ నక్షత్రం పుష్యమి

Published from KRISHNA, GUNTOORU, VIJAYAWADA, VISHAKAPATANAM, TIRUPATHI http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com

## ఘోర బస్సు ప్రమాదం

- 14 మంది ప్రయాణికులు సజీవదహనం
- ఏపీలోని మార్కాపురంలో ప్రైవేట్ బస్సు దగ్ధం
- 14 మంది సజీవదహనం
- ప్రమాద సమయంలో బస్సులో 41 మంది ఉన్నారని సమాచారం
- హరికృష్ణ ట్రావెల్స్ బస్సుగా గుర్తించిన అధికారులు



హైదరాబాద్

ఏపీలోని మార్కాపురం జిల్లాలో టిప్పర్‌ను ఢీకొని ప్రైవేట్ బస్సు దగ్ధమైంది. ఈ ఘటనలో 14 మంది సజీవ దహనమవ్వగా, 28 మందికి గాయాలయ్యాయి. ప్రమాదం జరిగిన సమయంలో బస్సులో 41 మంది ఉన్నట్లు సమాచారం. ప్రమాద సమాచారం తెలుసుకున్న పోలీసులు హుటాహుటిన ఘటనా స్థలానికి చేరుకుని, క్షతగాత్రులను మార్కాపురం ప్రభుత్వాస్పత్రికి తరలించారు. ప్రైవేటు బస్సు హరికృష్ణ ట్రావెల్స్‌కు చెందినది గుర్తించారు. ఈ ప్రమాదంలో కోరుట్ల, జగిత్యాల ప్రాంతానికి చెందిన నలుగురు ఉన్నట్లు సమాచారం. జీవనోపాధి కోసం ఆంధ్రా ప్రాంతానికి చెందిన సుతారీలు, కార్మికులు వచ్చి ఇక్కడ గృహ నిర్మాణ పనులు చేస్తుంటారు. ఏపీలోని కనిగిరి, పామూరు వాసులు ఉన్నట్లు తెలిసింది. 3 అగ్నిమాపక యంత్రాలతో పోలీసులు మంటలను అదుపులోకి తీసుకువచ్చారు. - మిగతా3లో



## వంట గ్యాస్‌కు కొరత లేదు

- పెట్రోలు, డీజిల్ కూడా కావాల్సినంత అందుబాటు
- ప్రజలు పుకార్లు నమ్మవద్దని ప్రజలకు మంత్రి నాదెండ్ల మనోహర్ సూచన

అమరావతి

రాష్ట్ర వ్యాప్తంగా నెల రోజుల్లో లక్షకు పైగా పైప్డ్ నేచరల్ గ్యాస్ (పీఎన్జీ) కనెక్షన్లు అందించాలని లక్ష్యంగా నిర్ణయించుకున్నామని రాష్ట్ర పౌర సరఫరాలు, ఆహారం, వినియోగ దారుల వ్యవహారాల శాఖామాత్యులు నాదెండ్ల మనోహర్ తెలిపారు. రాష్ట్ర మంత్రి మండలి ఆమోదించిన ముఖ్య నిర్ణయమైన పీఎన్జీ కనెక్షన్లు పెంపుపై ఏపీ సచివాలయంలో గురువారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మంత్రి నాదెండ్ల మనోహర్ వెల్లడించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలోని విజయవాడ,గుంటూరు, నెల్లూరు, కాకినాడ, విశాఖపట్నం, తిరుపతి తదితర నగర ప్రాంతాల్లోని ఎల్పీజీ - మిగతా3లో

## 96 కొత్త కోర్టులు ఏర్పాటుకు ఏపీ కేబినెట్ ఆమోదం



- కర్నూలు జిల్లా గురు రాఘవేంద్ర ప్రాజెక్ట్ పరిధిలో 7 లిఫ్ట్ ఇరిగేషన్ స్కీముల పనులకు రూ. 4.40 కోట్లు
- సీఎం చంద్రబాబు అధ్యక్షతన జరిగిన సమావేశంలో పలు నిర్ణయాలకు గ్రీన్ సిగ్నల్
- కేబినెట్‌లో తీసుకున్న నిర్ణయాలను మీడియాకు వివరించిన మంత్రి పార్థసారథి

అమరావతి

రాష్ట్రంలో 96 కొత్త కోర్టులు ఏర్పాటు చేసేందుకు కేబినెట్ ఆమోదం తెలిపింది. సీఎం నారా చంద్రబాబు నాయుడు అధ్యక్షతన రాష్ట్ర సచివాలయంలో గురువారం జరిగిన కేబినెట్ సమావేశంలో పలు అంశాలపై తీసుకున్న నిర్ణయాలు తీసుకున్నారు. సమావేశం అనంతరం రాష్ట్ర సచివాలయంలో సమాచార పౌర సంబంధాలు, గృహ నిర్మాణ శాఖ మంత్రి కొలుసు పార్థసారధి మీడియాకు వెల్లడించిన వివరాలు ఇలా ఉన్నాయి. కోర్టులకు అవసరమైన 1,730 పోస్టులు సృష్టించడానికి, ప్రతి కోర్టులో మసాల్చి సేవలను అడ్మిన్ ఖర్చుల్లో భాగంగా అవసరమేరకు వినియోగించడానికి, న్యాయాధికారుల పోస్టుల సంఖ్యను సంబంధిత కేడర్ స్ట్రెంత్‌లో చేర్చడానికి మంత్రి మండలి ఆమోదం తెలిపింది. 'ఏ కేసు కూడా ఐదేళ్లకు మించి పెండింగ్‌లో ఉండకూడదు, ప్రతి పది - మిగతా3లో



## రాహుల్ గాంధీకి ప్రాంతీయ నాయకుడికి ఉన్నంత అవగాహన కూడా లేదు

- కేరళలో ముదురుతున్న అధికార, విపక్షాల మాటల యుద్ధం
- 'రాహుల్ గాంధీకి సాధారణ నాయకుడికి ఉండాల్సిన అవగాహన కూడా లేదు
- ఏ విషయాన్ని స్పష్టంగా అర్థం చేసుకోవడానికి ఇష్టపడరు'
- కేరళ ముఖ్యమంత్రి పినరయి విజయన్ వ్యాఖ్యలు?

## గత సర్కార్ తప్పిదాలను సరిచేస్తున్నాం

- రాజీవ్ ఆరోగ్యశ్రీని రూ.10 లక్షలకు పెంచాం
- తెలంగాణ అసెంబ్లీ సమావేశాలలో ఆరోగ్య శ్రీ బకాయిలపై స్పందించిన సీఎం
- ఇప్పటి వరకు రూ.2408 కోట్లు చెల్లించాలని ప్రకటన
- బీఆర్ఎస్ ప్రభుత్వంలో సీఎం రిలీఫ్ ఫండ్ దుర్వినియోగం
- పేదలకు మెరుగైన సేవలు అందించేందుకు ప్రతీ కుటుంబానికి జీవిత బీమా సౌకర్యం కల్పిస్తాం
- మెడికల్ కాలేజీలకు ఆరోగ్యశ్రీ అనుసంధానం చెస్తే ప్రజలకు మెరుగైన సేవలు



హైదరాబాద్

రాజీవ్ ఆరోగ్యశ్రీ బకాయిలు గత ప్రభుత్వం నుంచి వచ్చాయన్న సీఎం రేవంత్ రెడ్డి బీఆర్ఎస్ హయాంలో రాజీవ్ ఆరోగ్యశ్రీ కింద నెలకు రూ.52 కోట్ల ఖర్చు చేస్తే తమ ప్రభుత్వం ప్రతీనెలా రూ.89 కోట్లు వెచ్చిస్తోందని తెలిపారు. ఇప్పటివరకు రూ.2408.51 కోట్లు తమ ప్రభుత్వం చెల్లించిందని స్పష్టం చేశారు. ఇందులో ప్రభుత్వ ఆస్పత్రులకు రూ.927 కోట్లు, ప్రైవేటు ఆస్పత్రులకు రూ.1,480 కోట్లు బకాయిలు చెల్లించామని రేవంత్ రెడ్డి అసెంబ్లీలో ప్రకటించారు. గత ప్రభుత్వం రూ.600.27 కోట్లు బకాయిలు పెట్టిందని, అందులో ప్రభుత్వం ఆస్పత్రులకు రూ.240.11 కోట్లు, ప్రైవేటు ఆస్పత్రులకు రూ.360.16 కోట్ల బకాయిలు ఉన్నాయని తెలిపారు. పేదల వైద్యానికి ప్రజా ప్రభుత్వం - మిగతా3లో



## ఐసోలేషన్‌లో ఉంటే పెట్టుబడులు రావు

- దావోస్ ఒప్పందాలతో రూ.2.19 లక్షల కోట్ల పెట్టుబడులు తెచ్చాం
- దావోస్ పెట్టుబడులపై అసెంబ్లీలో మంత్రి శ్రీధర్‌బాబు సమాధానం
- పెట్టుబడుల ఒప్పందాలపై శ్వేతపత్రం విడుదల చేస్తామని ప్రకటన
- రూ.2.19 లక్షల కోట్ల పెట్టుబడులు వచ్చినట్లు వెల్లడి

హైదరాబాద్

దావోస్ పెట్టుబడులు, ఎంవోయూలపై విపక్షాల విమర్శలకు అసెంబ్లీలో ఐటీ శాఖ మంత్రి శ్రీధర్ బాబు తీవ్రంగా స్పందించారు. రాష్ట్రానికి పెట్టుబడులు తీసుకొస్తుంటే ఓర్వలేక విపక్షాలు విష ప్రచారం చేస్తున్నాయని మండిపడ్డారు. స్వార్థ రాజకీయాల కోసం చేస్తున్న ఈ తప్పుడు ప్రచారం రాష్ట్ర అభివృద్ధికి మంచిది కాదని హితవు పలికారు. తన శాఖల్లో పూర్తి పారదర్శకతకు కట్టుబడి ఉన్నానని శ్రీధర్ బాబు తెలిపారు. ఇప్పుడే కాదు, భవిష్యత్తులో కూడా ఇదే విధానాన్ని కొనసాగిస్తానని చెప్పారు. - మిగతా3లో



## పెట్రో వాత షురూ!

- పెట్రోలు రూ. 5 , డీజిల్ రూ. 3 పెంపు
- భారీగా పెరిగిన ముడిచమురు ధరలు
- దేశంలో పెట్రోలు బంకుల వద్ద భారీగా రద్దీ
- ఆందోళన అవసరం లేదని కేంద్రం పదే పదే స్పష్టత

## దౌత్యంలో మోదీ ప్రభుత్వం ఘోర వైఫల్యం

- పశ్చిమాసియా యుద్ధంలో పాక్ మధ్యవర్తిత్వంపై కాంగ్రెస్ ఫైర్
- పశ్చిమాసియా యుద్ధం విషయంలో భారత దౌత్యంపై విమర్శలు గుప్పించిన కాంగ్రెస్



## ఎంఎంటీఎస్‌లో ప్రయాణికుల తగ్గుముఖంపై సీఎం ఆరా

- కోర్ అర్బన్ ఏరియాలో ప్రయాణికుల అవసరాలకు అనుగుణంగా ఎంఎంటీఎస్ సర్వీసులు ఉండాలి
- కార్యాలయాల సమయాల్లో ఎంఎంటీఎస్‌ల సంఖ్య పెంచడంతో పాటు క్రమం తప్పకుండా సమయ పాలన పాటిస్తూ సర్వీసులు నడపాలి



## రహస్య పొత్తులు- రాజకీయ ఎత్తులు

- కేరళలో పొలిటికల్ హీట్.. ఎల్‌డీఎఫ్, యూడీఎఫ్ ఆరోపణాస్త్రాలు!
- సీపీఎం సీజేపీగా మారిపోయిందన్న రాహుల్
- బీజేపీతో సీపీఎం రహస్య డీల్ కుదుర్చుకుందని ఆరోపణ
- కాంగ్రెస్-ముస్లిం లీగ్-బీజేపీ కలిసి పనిచేస్తాయ్

క్రాస్ ఓటింగ్‌కు సీపీఎం, బీజేపీ ప్లాన్



# జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన ఎమ్మెల్యే ఎంజీఆర్.



**తేది 26/03/2026.ప్రజాజ్యోతి రిపోర్టర్ :-యం. నరేష్.:** వ్యవసాయ శాఖ మంత్రి ని కలిసి శుభాకాంక్షలు తెలియజేసిన ఎమ్మెల్యే ఎంజీఆర్.విజయవాడ తన స్వగృహంలో రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రివర్యులు కింజరాపు అచ్చెం నాయుడు ని కలిసిన జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన పాతపట్నం నియోజకవర్గం శాసనసభ్యులు మామిడి గోవిందరావు.

# ప్రభుత్వాలకు పండగ సంబరాలు.. ఉపాధి హామీ కూలీలకు ఆకలి కేకలు...




**బనగానపల్లె ప్రతినిది ప్రజా జ్యోతి మార్చి 26 :** బనగానపల్లె సిపిఐ కార్యాలయంలో మండల కార్యదర్శి శివయ్య మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో నివసించే జాతీయ ఉపాధి హామీ కార్మికులు దాదాపుగా మూడు నెలలుగా ఉపాధి హామీ కార్మికులకు వారి అకౌంట్లో డబ్బులు జమ కాలేదు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఉగాది సంబరాలు శ్రీరాములు సంబరాలు అంగరంగ వైభవంగా నడుపుతున్నాయి కానీ నిత్యవసర ధరలు ఒకవైపు గ్యాస్ కొరతతో గ్యాస్ రేట్లు పెరిగి పేదవాళ్లు చితికి పోతున్నాను ఉపాధి హామీ పథకంలో పనిచేసే అధికారులను సమాచారం అడిగితే మా వంతు పని మేము చేశాము ప్రభుత్వం నుంచి నిధులు రాలేదు మా జీతాలకే గతి లేదని వాపోతున్నారు కష్టం చేసి కూలీలు వస్తాయి ఉగాది శ్రీరామనవమి బాగా చేసుకోవచ్చు అని కలలుగన్న ఉపాధి హామీ కూలిలకు వాళ్ళ ఆశలపై నీళ్లు చల్లింది కేంద్ర ప్రభుత్వం నేను దృఢంగా ఉన్నాను దేశం వెలిగిపోతుంది అని ప్రధానమంత్రి నరేంద్ర మోడీ గారు చట్టసభల పైన ప్రకటించడం కాదు గ్రామీణ ప్రాంతాల్లోకి వెళ్లి చూస్తే వారి కష్టాలు ఏందో తెలుస్తాది కావున భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ గా డిమాండ్ చేస్తా ఉన్నాం తక్షణమే ఉపాధి హామీ బిల్లులను విడుదల చేసి కార్మికులను ఆదుకోవాలని డిమాండ్ చేస్తా ఉన్నాం సమావేశంలో సిపిఐ జిల్లా సమితి సభ్యులు సుబ్బారెడ్డి సంజీవులు మండల సమితి సభ్యులు శివ నాగయ్య రవి ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు ఏరి స్వామి తదితరులు పాల్గొన్నారు

# దివ్యాంగుల బ్యాక్లాగ్ పోస్టులను పారదర్శకంగా భర్తీ చేయండి

## దివ్యాంగుల బ్యాక్లాగ్ పోస్టులను పారదర్శకంగా భర్తీ చేయండి.



**బనగానపల్లె ప్రతినిది. ప్రజా జ్యోతి మార్చి 26 :** ఉమ్మడి కర్నూలు జిల్లాలో దివ్యాంగుల జేఏసీ నాయకులు దివ్యాంగుల ఏడి గారిని కర్నూల్ లో కలవడం జరిగింది. దివ్యాంగుల బ్యాక్లాగ్ పోస్టులు ఎటువంటి అవకతవకలు లేకుండా భర్తీ చేయాలని గురువారం దివ్యాంగులు ఏడి ఫాతిమా గారికి వినతి పత్రం సమర్పించడం జరిగింది ఏడి ఫాతిమా గారు మాట్లాడుతూ సీనియార్టీని బట్టి ఉత్తీర్ణ శాతాన్ని బట్టి దివ్యాంగుల బ్యాక్లాగ్ పోస్టులు భర్తీ చేస్తున్నామని వీటిలో ఎటువంటి ఔకత్వకలు లేవు జరగవు అని ఆమె మాట ఇవ్వడం జరిగింది త్రీ వీలర్ స్కూటీలు త్వరలో పంపిణీ చేస్తామని కూడా చెప్పడం జరిగింది ప్రభుత్వ రుణాల విషయంలో ఇంకా స్పష్టత రాలేదని కూడా చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో దివ్యాంగుల జేసీ ఉపాధ్యక్షులు చెన్నయ్య సెక్రటరీ వెంకటరమణ పాల్గొన్నారు

# హన్సిత పుట్టిన రోజున అన్నదానం






**కోవెలకుంట్ల ప్రజా జ్యోతి మార్చి 26 :** బనగానపల్లె నియోజకవర్గం సంజామల మండలం మంగపల్లి గ్రామ వాస్తవ్యులు సోదం మధుసూధనరెడ్డి గారు సుబ్బమ్మ గారి కూతురు సోదం హన్సిత రెడ్డి పుట్టినరోజు సందర్భంగా కోవెలకుంట్ల విక్కీ ఫౌండేషన్ అధ్వర్యంలో నిరాశ్రయులకు అన్నదానం చేశారు, కావున చిట్టితల్లి హన్సిత కి విక్కీ ఫౌండేషన్ తరపున పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలియ జేస్తున్నాను

# బీజేపీ శిక్షణ తరగతులను విజయవంతం చేయండి

## ఎటపాక మండల అధ్యక్షులు నలజాల శ్యామ్ ప్రసాద్ పిలుపు



**ఎటపాక, మార్చి 26 (ప్రజాజ్యోతి):** భారతీయ జనతా పార్టీ బలోపేతమే లక్ష్యంగా పార్టీ సిద్ధాంతాలను కార్యకర్తల్లోకి బలంగా తీసుకెళ్లేందుకు 'పండిట్ దీన్ దయాళ్ ఉపాధ్యాయ ప్రశిక్షణ మహా అభియాన్' పేరుతో ప్రత్యేక శిక్షణ తరగతులు నిర్వహించనున్నట్లు బీజేపీ ఎటపాక మండల అధ్యక్షులు నలజాల శ్యామ్ ప్రసాద్ తెలిపారు. గురువారం ఆయన మీడియాతో మాట్లాడుతూ, శిక్షణ కార్యక్రమానికి సంబంధించిన వివరాలను వెల్లడించారు. ఈ నెల 28వ తేదీ (శనివారం) సాయంత్రం 4 గంటల నుండి 29వ తేదీ (ఆదివారం) వరకు నెల్లిపాక గ్రామంలో నూతనంగా ప్రారంభించనున్న పార్టీ కార్యాలయంలో శిక్షణ తరగతులు జరగనున్నాయని చెప్పారు. పార్టీ విధానాలు, భావజాలంపై నాయకులు మరియు కార్యకర్తలకు సమగ్ర అవగాహన కల్పించడం ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశమని వివరించారు. ఈ శిక్షణ కార్యక్రమం రెండు రోజుల పాటు నిరంతరాయంగా కొనసాగుతుందని, శనివారం సాయంత్రం నుంచే శిక్షణ ప్రాంగణంలో బస చేయాల్సి ఉంటుందని తెలిపారు. అందుకు తగిన ఏర్పాట్లు చేసుకోవాలని సూచించారు. హాజరయ్యే నాయకులు, కార్యకర్తలు తమ వెంట దుప్పట్లు, బ్రష్, సబ్బు, టవల్, అదనపు దుస్తులు వంటి వ్యక్తిగత అవసరాల వస్తువులు తప్పనిసరిగా తెచ్చుకోవాలని కోరారు. మండల పరిధిలోని బీజేపీ నాయకులు, శక్తి కేంద్రాల ఇన్చార్జ్‌లు, బూత్ స్థాయి కార్యకర్తలు క్రమశిక్షణతో పాల్గొని శిక్షణ తరగతులను విజయవంతం చేయాలని ఈ సందర్భంగా నలజాల శ్యామ్ ప్రసాద్ విజ్ఞప్తి చేశారు.

# మూలపేట పోర్ట్ సందర్శన సన్నాహక సమావేశం





**తేది. 26/03/2026ప్రజా జ్యోతి రిపోర్టర్ :-యం. నరేష్.**
పాతపట్నం మండలంలోని కె యస్ యం ప్లాజాలో ఈ సమావేశానికి పాతపట్నం నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే, రాష్ట్ర క్రమశిక్షణ కమిటీ సభ్యురాలు రెడ్డి శాంతి అధ్యక్షత వహించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, ఉత్తరాంధ్ర ముఖచిత్రాన్ని మార్చగల భారీ ప్రాజెక్టుగా మూలపేట పోర్టు నిలుస్తుందని తెలిపారు. జిల్లా ప్రజల దశాబ్దాల కల అయిన ఈ ప్రాజెక్టును వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ప్రాధాన్యతనిచ్చి ప్రారంభించి, నిర్మాణ పనులను ముందుకు తీసుకెళ్లిందని పేర్కొన్నారు.
మూలపేట పోర్టు నిర్మాణానికి అవసరమైన భూ సమీకరణ, పర్యావరణ, అటవీ తదితర అనుమతులు ప్రభుత్వం హయాంలోనే పూర్తయ్యాయని తెలిపారు. సౌత్, నార్త్ బ్రేక్‌వాటర్ నిర్మాణంతో పాటు జనరల్ బెర్త్ పనులు కూడా వేగంగా కొనసాగుతున్నాయని చెప్పారు. ప్రాజెక్టు అమలు కోసం 'మూలపేట పోర్ట్
ద్వారా శ్రీకాకుళం జిల్లా జాతీయ, అంతర్జాతీయ వాణిజ్యంతో అనుసంధానం కావడంతో పాటు పారిశ్రామికాభివృద్ధికి కొత్త అవకాశాలు ఏర్పడతాయని పేర్కొన్నారు. వేలాది మంది యువతకు ప్రత్యక్ష, పరోక్ష ఉపాధి అవకాశాలు లభిస్తాయని తెలిపారు.
అలాగే, ఈ ప్రాజెక్టు ప్రధానంగా వైఎస్ జగన్మోహన్ రెడ్డి హయాంలో ముందుకు సాగిందని, ప్రస్తుతం కూటమి ప్రభుత్వం తాము చేసినట్లు చెప్పుకోవడం సరికాదని విమర్శించారు. ప్రతి కార్యకర్త ఇంటింటికి వెళ్లి వాస్తవాలను ప్రజలకు తెలియజేయాలని సూచించారు.
మూలపేట పోర్టు విషయంలో తప్పుడు ప్రచారం చేయడం సరికాదని, ఈ ప్రాజెక్టు జిల్లా అభివృద్ధికి కీలకంగా నిలుస్తుందని తెలిపారు. శ్రీకాకుళం జిల్లా ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచే ప్రాజెక్టుగా ఇది నిలుస్తుందని పేర్కొన్నారు. మన పోర్టు.. మన కృషి.. మన భవిష్యత్తు అనే నినాదంతో జిల్లా అభివృద్ధికి ప్రతి ఒక్కరూ సహకరించాలని రెడ్డి శాంతి పిలుపునిచ్చారు.

# నేడు సీతాపురంలో వైభవంగా శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవం



**ఎటపాక, మార్చి 26 (ప్రజా జ్యోతి):** పోలవరం జిల్లా ఎటపాక మండలం టీపీవీడు పంచాయతీ పరిధిలోని సీతాపురం గ్రామంలో శ్రీరామనవమి వేడుకలకు సర్వం సిద్ధమైంది. సమరసత సేవా ఫౌండేషన్ ఆధ్వర్యంలో, తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) ఆర్థిక సహకారంతో నూతనంగా నిర్మించిన శ్రీ సీతారామచంద్ర స్వామివారి దేవాలయంలో శుక్రవారం (మార్చి 27న) శ్రీరామనవమి పురస్కరించుకుని సీతారాముల కళ్యాణ మహోత్సవాన్ని అత్యంత వైభవంగా నిర్వహించనున్నారు.కళ్యాణ మహోత్సవం అనంతరం మధ్యాహ్నం 12 గంటల నుంచి భక్తులకు భారీ ఎత్తున అన్నసంతర్పణ కార్యక్రమం ఏర్పాటు చేసినట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ ఆధ్యాత్మిక కార్యక్రమానికి మండలంలోని భక్తులు, గ్రామస్థులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి స్వామివారి కృపకు పాత్రులు కావాలని ఆలయ కమిటీ ప్రతినిధులు కోరారు. ఈ వేడుకకు సంబంధించి సమరసత సేవా ఫౌండేషన్ ఎటపాక మండల కమిటీతో పాటు ఆలయ కమిటీ సభ్యులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు తెలిపారు. భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా తగిన చర్యలు తీసుకున్నామని వారు పేర్కొన్నారు.


# అనారోగ్యంతో మృతి చెందిన యువతికి గ్రామస్తుల ఆర్థిక సాయం



**ఎటపాక, మార్చి 26 (ప్రజాజ్యోతి):** పోలవరం జిల్లా ఎటపాక మండల పరిధిలోని రాంగోపాలపురం గ్రామానికి చెందిన పెనుబల్లి శ్రీవాణి అనారోగ్యంతో మృతి చెందగా, గ్రామస్తులు మనవత్వాన్ని చాటుకున్నారు .గ్రామస్తులందరూ కలిసి సంతాప సూచకంగా చందా సేకరించి రూ.11,500లను ఆర్థిక సాయంగా మృతురాలి కుటుంబానికి అందజేశారు. ఈ సహాయాన్ని గ్రామ పెద్దల చేతుల మీదుగా మృతురాలి తండ్రి, తెలుగుదేశం పార్టీ గ్రామ జనరల్ సెక్రటరీ పెనుబల్లి శ్రీనుకు అందించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ పెనుబల్లి వెంకటేష్, 283 బూత్ ఇన్‌చార్జ్ సవలం ముత్తయ్య, గ్రామ అధ్యక్షుడు సవలం నాగేశ్వరరావు, గ్రామ కమిటీ సభ్యుడు సవలం రాజేష్, చిక్కాల కృష్ణ తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని రాంగోపాలపురం యూత్ కమిటీ నిర్వహించింది.

# పాతపట్నం కేంద్రలో ఘనంగా మంత్రి అచ్చెం నాయుడు జన్మదినవేడుకలు.






**తేది. 26/03/2026.ప్రజాజ్యోతి రిపోర్టర్ :**-యం. నరేష్. పాతపట్నం రాష్ట్ర మంత్రి కింజరాపు అచ్చెంనాయుడు జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహణ. పాతపట్నం నియోజకవర్గం శాసన సభ్యులు మామిడి గోవిందరావు ఆదేశాలతో ఐదు మండలాల్లో జన్మదిన వేడుకలు.పాతపట్నం నియోజకవర్గ కేంద్ర కార్యాలయంలో కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపిన నాయకులు పార్టీ శ్రేణులు, నాయకుల సమక్షంలో అచ్చెంనాయుడు జన్మదిన వేడుకలు.పాతపట్నం నియోజకవర్గ కేంద్ర కార్యాలయం మరియు ఐదు మండలాలలో రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెంనాయుడు జన్మదిన వేడుకలను ఘనంగానిర్వహించారు.ఈ కార్యక్రమాలు పాతపట్నం నియోజకవర్గ శాసనసభ్యులు మామిడి గోవిందరావు ఆదేశానుసారం నిర్వహించబడ్డాయి.ఈ సందర్భంగా పార్టీ నాయకులు,కార్యకర్తలు కలిసి కేక్ కట్ చేసి మంత్రి కి హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.ఆయన రాష్ట్ర వ్యవసాయ రంగ అభివృద్ధికి చేస్తున్న సేవలను ప్రశంసిస్తూ, రైతుల సంక్షేమానికి మరింతగా కృషి చేయాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో ఐదు మండలాల మండల అధ్యక్షులు, జిల్లా పార్టీ పార్లమెంటరీ ఆర్గనైజింగ్ సెక్రటరీలు, పిఎసిఎస్ అధ్యక్షులు, ఏఎంసీ చైర్మన్లు, మండల ప్రధాన కార్యదర్శులు, క్లస్టర్, యూనిట్, బూత్ ఇన్చార్జిలు మరియు పెద్ద సంఖ్యలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# నేడు సీతారాముల కళ్యాణం,,

**ప్రజా జ్యోతి న్యూస్, చెన్నూరు, మార్చ్ 26** మండల కేంద్రమైన చెన్నూరు లోని రామాల యంలో సీతారాముల కళ్యాణం 42వ వార్షికోత్సవం అత్యంత విభంగా జరుగుతుందని ఆలయ కమిటీ సభ్యులు చెప్పారు. సీతారాముల కల్యాణానికి భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని స్వామివారి కృపకు పాత్రులు కాగలరని ఆలయ కమిటీ సభ్యులు ఒక ప్రకటనలో తెలిపారు. శుక్రవారం ఉదయం ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం స్వామివారి కల్యాణోత్సవం అత్యంత వైభవంగా జరుగుతుందని కళ్యాణోత్సవంలో దంపతులు పాల్గొంటారని కళ్యాణంతో అనంతరం తీర్థ ప్రసాదాలు పంపిణీ చేసి మధ్యాహ్నం ఒంటిగంట నుంచి అన్నదానం ఉంటుందని గ్రామంలోని ప్రజలు భక్తులు అందరు పాల్గొనాలని ఆయన కోరారు, అదేవిధం బుడ్డాయి పల్లె గ్రామంలో సీతారాముల కళ్యాణము జరుగుతుందని అదేవిధంగా అన్నదాన కార్యక్రమం ఉంటుందని ఆలయ కమిటీ సభ్యుడు టిఎన్ పరమేశ్వర్ రెడ్డి తెలిపారు అనంతరం గ్రామంలో సీతారాముల ఊరేగింపు ఉంటుందని ఈ కార్యక్రమంలో ప్రజలు పాల్గొనాలని ఆయన కోరారు

# ఆర్డీటీ ఎఫ్ సీ ఆర్ ఎ ప్రజా ఉద్యమాలతోనే సాధ్యం

**– ఎమ్ ఎస్ ఎఫ్ జిల్లా అద్యేక్షులు రవికుమార్**

**హిందూపురం: ప్రజా జ్యోతి న్యూస్:మార్చి 26:** శ్రీ సత్యసాయి జిల్లా బ్యూరో అంజి: ఎమ్మెస్ ఎఫ్ జిల్లా అధ్యక్షులు రవికుమార్ మాట్లాడుతూపేద ప్రజల సంక్షేమ అభివృద్ధి కోసం కృషి చేస్తున్న ఆర్డీటీకి ఎఫ్ సీ ఆర్ ఎ రెన్యూవల్ చేయడం సంతోషకరమని ఎమ్ ఎస్ ఎఫ్ జిల్లా అద్యేక్షులు రవికుమార్ పేర్కొన్నారు బుధవారం కేంద్ర ప్రభుత్వం ఆర్డీటీకి విదేశీ నిధులు వచ్చే విధంగా ఎఫ్ సి ఆర్ ఎ రెన్యువల్ హర్షిస్తూ హిందూపూరం లోని స్థానిక అంబేద్కర్ కూడలిలో ఆర్డిటీ వ్యవస్థాపకులు ఫెర్రర్ ఆశయాలు కొనసాగిద్దాం అంటూ నినాదాలు చేశారు అనంతరం ఎమ్ ఎఫ్ ఎఫ్ జిల్లా అద్యేక్షులు రవికుమార్ మాట్లాడుతూ కుల మతాలకు అతీతంగా అనేక సేవలందిస్తున్న ఆర్డీటీపై ఆంక్షలు విధిస్తూ విదేశీ నిధులు రాకుండా ఆపడంతో పేద ప్రజలలో ఆవేదన గందరగోళం ఏర్పడిందన్నారు ఆర్డీటీ అనంతను ఉమ్మడి జిల్లాలను వదిలిపోతే పేదల బతుకుల్లో చీకట్లు ఏర్పడి పేదరికంపెరిగిపోతుందన్నారదాదాపుగా ఆర్డీటీ శ్రీలంక నేపాల్ పోతోందన్న విషయాన్ని జీర్ణించాకొలేక ఆర్డీటీ కోసం పెద్ద ఎత్తున ఉద్యమాలు చేశామని అదేవిదంగా ఆర్డిటీ సేవలు గుర్తించి ఎఫ్ సి ఆర్ ఎ అందించిన కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు ఉమ్మడి జిల్లాల ప్రజలు రుణపడి ఉంటారని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో నాయకులు వి ఎస్ పి శ్రీరాములు ఎమ్ ఐఎం మున్నా ఎస్ డి పితాసీఫ్ ఏఐ బీఎస్పీ హరి దళిత నాయకులు ఎమ్మెస్సార్ మధు గణపతిపల్లి హనుమంతు మోహన్ తిమో దిఊటుకూరు మూర్తి లోకేష్ తదితరులు పాల్గొన్నారు



# మేము ఆడిందే ఆట పాడిందే పాట అంటున్న కోయిదా సచివాలయ సిబ్బంది

**హాజరు పట్టికలో మార్చి నెల 28 న పెట్టాల్సిన సంతకాలు ముందే నింపేసిన వైనం**

**అధికారుల పర్యవేక్షణ లోపం తో కోయిదా సచివాలయ సిబ్బంది నిర్వాకం**





**వేలేరుపాడు :26 మార్చివేలేరుపాడు : ప్రజాజ్యోతి రిపోర్టర్ (శివరామ్ ) :** వేలేరుపాడు మండలం కోయిదా గ్రామ పంచాయతీలో ఉన్న సచివాలయం సిబ్బంది విధులకు హాజరు అవుతున్నది లేనిది ప్రజలకు తెలియని పరిస్థితి, సచివాలయం ఎప్పుడు చూసిన అధికారులు లేకపోగా ప్రతిరోజు తాము హాజరు అవుతున్నట్టు ముందు గానే ఐదుగురి అధికారుల సంతకాలు హాజరు పట్టికలో ఉండటం ఒకింత ఆశ్చర్యానికి గురిచేస్తుంది, విషయాల్లోకి వెళ్తే కోయిదా సచివాలయంలో ఆరుగురు ఉద్యోగులు పి, కార్తీక్ ఈ ఎన్ ఏ, సిహెచ్, కృష్ణమ్మ డి ఏ, సిహెచ్, సాయి కృష్ణ ఏ హెచ్ ఏ, కే ఆదిలక్ష్మి ఏ ఎన్ ఏం, కే సాగర్ బాబు డబ్ల్యూ ఈ ఏ, బి, దావీదు పి డి ఒ ఈ ఉద్యోగులు అందరూ కూడా మార్చి నెల శనివారం రోజు 28 న విధులకు హాజరు అయిన తరువాత పెట్టాల్సిన సంతకాలు ముందుగానే అనగా గురువారం రోజునే 26 మార్చి న పెట్టేసారు, అంటే శనివారం రోజున అసలు విధులకు హాజరు అవుతారో లేదో తెలియని పరిస్థితి,సంబంధిత అధికారుల పర్యవేక్షణ లోపించడంతో సచివాలయ సిబ్బంది ఇలా ప్రవర్తిస్తున్నారని ప్రజలు అనుకుంటున్నారు,సిగ్నల్ లేని ఏరియా కావడం వీరు ఆడిందే ఆటగా, పాడిందే పాటగా సాగుతుంది, ఆ మమ్మల్ని ఎవరు ఆపేది అనుకున్నారేమో ఈ విధంగా చేస్తున్నారు ఆ ఆరుగురు.

# సూర్యలంకలో ప్రభుత్వ భూములపై కలెక్టర్ ఆకస్మిక తనిఖీ







**బాపట్ల మార్చి 26 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి) :** బాపట్ల జిల్లా సూర్యలంక అడవి రెవెన్యూ పంచాయతీ పరిధిలోని ప్రభుత్వ భూముల పరిస్థితిని జిల్లా కలెక్టర్ డా. వినోద్ కుమార్ వాసుదేవ స్వయంగా పరిశీలించి, ఆక్రమణల నివారణతో పాటు అభివృద్ధి చర్యలకు వెంటనే చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశించారు. సూర్యలంక అడవి రెవెన్యూ పంచాయతీ పరిధిలోని పలు ప్రభుత్వ భూములను గురువారం జిల్లా కలెక్టర్ సమగ్రంగా తనిఖీ చేశారు. ముఖ్యంగా మెరైన్ పోలీస్ స్టేషన్ పరిసర ప్రాంతాల్లోని సర్వే నంబర్ 547/3లా7లో ఉన్న సుమారు 4 ఎకరాల 3 సెంట్ల భూమిపై మ్యాప్ ద్వారా వివరాలను మండల సర్వే అధికారులు కలెక్టర్‌కు వివరించారు. ఈ సందర్భంగా ఆ భూభాగంలో ఉన్న శివాలయం, మెరైన్ పోలీస్ స్టేషన్, ఫిష్ ఆంధ్ర షాపులు, పంచాయతీ స్థలాలను కలెక్టర్ పరిశీలించారు. అలాగే సూర్యలంక బీచ్ సమీపంలోని తుఫాను రక్షణ భవనాన్ని కూడా ఆయన తనిఖీ చేసి, భవనంలోని రెండు అంతస్తులలోని గదుల పరిస్థితిని పరిశీలించారు. పై అంతస్తు నుంచి పరిసర ప్రాంతాల పరిస్థితిని సమీక్షించారు. ప్రభుత్వ భూమిలో ఉన్న సుమారు 3 ఎకరాల ప్రాంతానికి ప్రహరీ గోడ ఏర్పాటు చేయాలని, ఇందుకు సంబంధించి అంచనాలు సిద్ధం చేయాలని పంచాయతీరాజ్ అధికారులను ఆదేశించారు. ఆక్రమణకు గురైన ప్రాంతాలను వెంటనే గుర్తించి, సంబంధిత వారికి నోటీసులు జారీ చేసి ఖాళీ చేయించే చర్యలు చేపట్టాలని రెవెన్యూ అధికారులకు సూచించారు. అదేవిధంగా ప్రభుత్వ భూమిలో నిర్మితమైన శివాలయానికి సంబంధించిన అనుమతులు, వివరాలపై ఎంపీడీవోను ప్రశ్నించి పూర్తి సమాచారం సమర్పించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ డివిజనల్ అధికారి గ్లోరియా, మండల రెవెన్యూ అధికారి సలీమా, పంచాయతీరాజ్ ఇన్చార్జి డిఈ రామారావు, ఎంపీడీవో బాబురావు, మండల సర్వేయర్ లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# మహిళా శక్తికి గుర్తింపు ఎక్కడ?

**నేడు మహిళలు త్రివిధ సమస్యలతో సతమతం**

**ఐద్వా రాష్ట్ర సహాయ కార్యదర్శి సి.హెచ్. రమణి ఆవేదన**

**కూనవరంలో ఐద్వా 4వ మహాసభలు ప్రారంభం**




**కూనవరం, మార్చి 26 (ప్రజా జ్యోతి):** సమాజంలో మహిళలు నేటికీ వివక్షకు గురవుతూ, మూడు రకాలైన ప్రధాన సమస్యలతో సతమతమవుతున్నారని అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం (ఐద్వా) రాష్ట్ర సహాయ కార్యదర్శి సి. హెచ్. రమణి ఆవేదన వ్యక్తం చేశారు. గురువారం కూనవరం కేంద్రంలోని స్థానిక సీపీఎం పార్టీ కార్యాలయంలో సుధారాణి అధ్యక్షతన ఐద్వా నాలుగో మహాసభలు ఘనంగా నిర్వహించారు. ప్రభుత్వ విధానాలతోనే ఇబ్బందులు ఈ సందర్భంగా రమణి మాట్లాడుతూ, ప్రభుత్వాలు అనుసరిస్తున్న వ్యతిరేక విధానాల వల్ల మహిళలు పౌరులుగా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. రాష్ట్రంలో మ ద్యం దుకాణాల సంఖ్య విపరీతంగా పెరగడం వల్ల కుటుం బాలపై ఆర్థిక భారం పడుతోందని, ముఖ్యంగా బెల్ట్ షాపుల కారణంగా అనేక కుటుంబాలు కటిక పేదరికంలోకి జారుకుం టున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. నేటికీ అందని 'సున్నా' వడ్డీ.. అసంపూర్తి హామీలు మహిళా సంక్షేమం పట్ల ప్రభు త్వాల నిర్లక్ష్యాన్ని ఆమె ఎండగ ట్టారు. ఆకాశాన్నంటుతున్న ధ రలు, గ్యాస్ సిలిండర్ భారం మహిళల బతుకులను చిన్నా భిన్నం చేస్తున్నాయి. ఆర్థిక సా యం: నెలకు రూ. 1500 సా యం హామీ అమలు కాకపో వడం, డ్వాక్రా మహిళలకు 'సున్నా' వడ్డీ రుణాలు అందకపోవడం దారుణమన్నారు. సమా జంలో పెచ్చుమీరుతున్న లైంగిక దాడులు, లింగ వివక్ష, వరకట్న వేధింపులు, మూఢనమ్మకాలు మహిళా సాధికారతకు ఆ టంకంగా మారాయని విమర్శించారు. సమాన పనికి సమాన వేతనం ఎక్కడ? శ్రామిక మహిళలకు నేటికీ సమాన పనికి స మాన వేతనం దక్కడం లేదని, పని ప్రదేశాల్లో లైంగిక వేధిం పులు కొనసాగుతూనే ఉన్నాయని ఆమె మండిపడ్డారు. యుద్ధ వాతావరణం వల్ల నిత్యావసరాల ధరలు పెరిగి సామాన్యుడి జీవనం క్లిష్టతరంగా మారిందని, కేంద్ర ప్రభుత్వం సకాలంలో స్పందించి తగిన నిర్ణయాలు తీసుకోకపోతే భవిష్యత్తులో ఉద్యమాలు తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు. ఈ మహా సభల్లో ఐద్వా పోలవరం జిల్లా కమిటీ సభ్యులు రమాదేవి, ప్రసన్న, గుండం బుచ్చమ్మ, సత్యవతి మరియు అధిక సంఖ్యలో మహిళా ప్రతినిధులు పాల్గొన్నారు.

# జిల్లా అధ్యక్షులు సిరిపురం తేజేశ్వరరావు ఘనంగా పుట్టినరోజు వేడుకలు.





**తేది. 26/03/2026.ప్రజాజ్యోతి రిపోర్టర్ :-యం. నరేష్. పాతపట్నం :** శ్రీకాకుళం జిల్లా పాతపట్నం నియోజకవర్గం పాతపట్నం కె యస్ యం ప్లాజా కల్యాణ మండపం లో మెగా వైద్య శిభిరం తో పాటు జన్మదిన వేడుకలు జిల్లా వ్యాప్తంగా వేలాది మంది భారీ సంఖ్యలో కూటమి నాయకులతో కలిసి జిల్లా అధ్యక్షులు సిరిపురం తేజేశ్వరరావు జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మాజీ శాసన సభ్యులు కలమట వెంకటరమణ. జనసేన జిల్లా అధ్యక్షులు పిసిని చంద్రమోహన్. సమక్షంలో కూటమి నాయకులతో కలిసి కేక్ కట్ చేసారు. అదేవిధంగా బీజేపీ నాయకులు శ్రీకాకుళం జిల్లా ఇంఛార్జ్ విజయానంద రెడ్డి ,పార్వతీపురం జిల్లా ఇంచార్జ్ ప్రకాష్ రెడ్డి. హాజరయ్యారు. నాయకులు మాట్లాడుతూ జిల్లా అధ్యక్షులు సిరిపురం తేజేశ్వరరావు గారు గత 13 సంవత్సరాలనుండి రాజకీయాలలో పనిచేస్తూ నియోజకవర్గ సమస్యలపై పోరాటం చేస్తు,ప్రస్తుతం జిల్లా అధ్యక్షులు గా ఎనలేని సేవలు బీజేపీ బలోపేతం కోసం పనిచేస్తున్నారు అని,భవిష్యత్ లో ఉన్నతమైన పదవులు అధిరోహించాలని, నిండు నూరేళ్లు ఇలాంటి పుట్టినరోజులు మరెన్నో జరుపుకోవాలని ఆశీర్వదించారు. ముఖ్యం గా శ్రీకాకుళం జిల్లా వ్యాప్తంగా ఉన్న బీజేపీ నాయకులు, కార్యకర్తలు, అదే విధంగా పాతపట్నం నియోజకవర్గం 5 మండలాల బీజేపీ నాయకులు, కార్యకర్తలు, 5 మండలాల సర్పంచులు, ఎంపీటీసీలు,కూటమి నాయకులు, కార్యకర్తలు పార్టీలకు అతీతంగా పాల్గొని జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసారు.

# శ్రీ శ్రీ శ్రీ నీలమణి దుర్గమ్మ వారి దేవస్థాన హుండీ లెక్కింపు.



**తేది. 26/03/2026. ప్రజా జ్యోతి రిపోర్టర్:- యం.నరేష్.:** పాతపట్నం శ్రీశ్రీశ్రీ నీలమణి దుర్గ అమ్మవారు దేవస్థానం లో ఈ రోజు ఉండి లెక్కింపు జరిగింది 53రోజులుగాను రూ 7,67,176 వచ్చింది టెక్కలి ఈవో మనస్విని ఆధ్వర్యంలో జరిగింది కార్యక్రమంలో ఈఓ వాసుదేవరావు చైర్మన్ అక్కంద్ర సన్యాసిరావు సమక్షంలో హుండీ తెరవబడింది. కమిటీ సభ్యులు ఉమాశంకర్ మిశ్రో ఎ.శ్రావణి కె రమాదేవి. శాసనపురి బుల్లిబాబు, ప్రసాదు శ్రీ వెంకటేశ్వర సేవాసమితి భక్తులు ఆలయ సిబ్బంది పాల్గొన్నారు. అక్కంద్ర సన్యాసిరావు చైర్మన్ మరియు కమిటీ సభ్యులు శ్రీ నీలమణి దుర్గ అమ్మవారు దేవస్థానం పాతపట్నం.

# పాతకోట గ్రామ రహదారి నిర్మాణపు పనులు పై పలు అనుమానాలు

**మండల ఇంజనీరింగ్ అధికారి కి ఫోన్ ద్వారా వివరాలు కోరిన జ.డ్పి.టి.సి గంగరాజు.**

**పనుల వివరాలు తెలపకపోతే శాఖ పరమైన చర్యలు తప్పవనిహెచ్చరిక**



**అనంతగిరి మండలం. మార్చి 26. ప్రజా జ్యోతి న్యూస్.రిపోర్టర్ శంకర్.:** అల్లూరి సీతారామరాజు జిల్లా. అనంతగిరి మండలం అనంతగిరి గ్రామపంచాయతీ పరిధి అనంతగిరి. పాతకోట. మాలింగవలస. రేగం మొదలగు తొమ్మిది గ్రామాలకు పక్కా రహదారుల నిర్మాణం కొరకు 11. కోట్ల 86.లక్షలు నిధులు ప్రభుత్వం మంజూరు చేయగా అరకొర పనులు చేపట్టి రహదారుల పనులు నిలిపి వేసి ఉన్నారు. పనులు నిలిపివేయ డంతో స్థానిక గ్రామాల ప్రజలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తూ గురువారం నాడు అనంతగిరి సచివాలయంలో జరిగిన గ్రామ సభలో పనులు నిలుపుదలపై ప్రజల ఫిర్యాదు చేశారు. పనుల వివరాలు తెలుసుకునే భాగంలో అనంతగిరి మండల జ.డ్పి.టి.సి గంగరాజు స్థానిక మండల ఇంజనీరింగ్ అధికారికి ఫోన్ చేసి వివరాలు కోరారు. అధికారి వివరాలు తెలపకుండా కుంటి సాకులు చెప్పడంతో అధికారి సమాధానం తీరుపై మండల జడ్పిటిసి గంగరాజు ఆగ్రహం వ్యక్తం చేస్తూ పనులు వివరాలు ప్రజలకు తెలియపరచకపోతే కఠిన చర్యలు ఉంటాయని ఫోన్ ద్వారా హెచ్చరించారు. ఈ సందర్భంగా గంగరాజు మాట్లాడుతూ అధికారి తీరు సక్రమంగా లేదని విధుల పట్ల బాధ్యత రహితంగా వ్యవహరిస్తున్నారని ఇటువంటి అధికారి వల్ల అభివృద్ధి కుంటుపడుతుందని జిల్లా పరిషత్ సమావేశంలో ఫిర్యాదుచేస్తానని గంగరాజు గ్రామ సభలో తెలిపారు. అదేవిధంగా అనంతగిరి మండల బి.జె.పి ఉపాధ్యక్షుడు చిట్టెం సింహాద్రి మాట్లాడుతూ జే.ఈ నిర్లక్ష్యం వలన పనులు సాగటం లేదని గత కొన్ని నెలల నుండి కుంటి సాకులు చెప్తూ అధికారి తప్పించుకు తిరుగుతున్నారని అధికారి పై శాఖాపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

# మాదకద్రవ్యాలు, మహిళా భద్రత, ట్రాఫిక్ నియమాలపై ప్రజలకు అవగాహన



**బాపట్ల మార్చి 26 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి) :** జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో వెదుళ్ళపల్లి ప్రాంతంలో ప్రజల్లో చట్టాలపై చైతన్యం పెంచేందుకు ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు. జిల్లా ఎస్పీ బి. ఉమామహేశ్వర్ ఐపీఎస్ మార్గదర్శకత్వంలో ఎస్సై భాగ్యరాజ్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. పూల మార్కెట్ ప్రాంతంలో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమానికి స్థానికులు విశేషంగా స్పందించారు.ఈ సందర్భంగా మాదకద్రవ్యాల వినియోగం వల్ల యువత భవిష్యత్తు ఎలా ప్రమాదంలో పడుతుందో వివరించారు. గంజాయి వంటి నిషేధిత పదార్థాలకు అలవాటు పడితే ఆరోగ్యంతో పాటు కుటుంబ వ్యవస్థ కూడా దెబ్బతింటుందని హెచ్చరించారు. ఇటువంటి అక్రమ కార్యకలాపాల్లో పాల్గొంటే కఠినమైన చట్టపరమైన చర్యలు తప్పవని తెలిపారు.మహిళలపై జరిగే వేధింపుల విషయంలో కూడా పోలీసులు కఠినంగా వ్యవహరిస్తున్నట్లు చెప్పారు. ఈవ్ టీజింగ్, వెంబడించడం వంటి చర్యలు నేరాలుగా పరిగణించబడతాయని, మహిళలు ఎలాంటి భయం లేకుండా ఫిర్యాదులు చేయాలని సూచించారు. పోలీస్ శాఖ ఎల్లప్పుడూ వారి పక్షాన నిలుస్తుందని భరోసా ఇచ్చారు.రోడ్డు భద్రతపై మాట్లాడుతూ ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలని, మద్యం సేవించి వాహనం నడపడం, అతివేగం ప్రమాదాలకు దారితీస్తాయని తెలిపారు. ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నియమాలను పాటించడం ద్వారా ప్రమాదాలను తగ్గించవచ్చని చెప్పారు.ఈ కార్యక్రమంలో ఈగిల్ టీమ్ హెడ్ కానిస్టేబుల్ సురేష్ సహా పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు. స్థానికులు పెద్ద ఎత్తున హాజరై కార్యక్రమాన్ని ఆసక్తిగా వీక్షించారు.

# మత్స్యకారుల ఉపాధికి వాహనాల పంపిణీ చేసిన ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ





**కాకినాడ జిల్లా మార్చి 26(ప్రజా జ్యోతి స్టాఫ్ రిపోర్టర్) :** మత్స్యకారుల ఉపాధిని మెరుగుపరచడానికి మరియు వారి ఆదాయాన్ని పెంచడానికి ప్రధానమంత్రి మత్స్య సంపద యోజన పథకంలో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం సబ్సిడీపై 2 వీలర్ మరియు 3 వీలర్ వాహనాలను రాష్ట్ర మత్స్య శాఖ ఆధ్వర్యంలో ఇవ్వడం జరుగుతుందని ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ రాజా అన్నారు.కాకినాడ జిల్లా ప్రత్తిపాడు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎస్సీ,ఎస్టీ మహిళా మత్స్యకారులకు చేపలు అమ్ముకుని జీవనం సాగించడానికి 60 శాతం రాయితీతోను,బీసీ మరియు ఓసీ మత్స్యకారులకు 40 శాతం రాయితీతోను ద్విచక్ర మరియు త్రిచక్ర వాహనాలను మరియు ఐస్ బాక్సులను దర్తీ అభా జన్ జాతీయ గ్రామ ఉత్కర్ష్ అభియాన్ పథకం క్రింద 90 శాతం రాయితీతో 8 మంది లబ్ధిదారులకు ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ రాజా చేతుల మీదుగా పంపిణీ చేసారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సత్యప్రభ రాజా మాట్లాడుతూ వాహనాలు చేపల రవాణాకు, మార్కెటింగ్ కు సహాయపడతాయని అన్నారు. మహిళలు వ్యాపారంలో రాణించేందుకు వాహనాల కేటాయింపులో వారికే అధిక ప్రాధాన్యం ఇవ్వడం జరిగిందన్నారు.జిల్లా మత్స్య శాఖ అధికారి వి.కృష్ణారావు సూచనల మేరకు మత్స్యశాఖ సహాయ సంచాలకులు లావణ్య, ఏలేశ్వరం మత్స్యశాఖ ఇన్స్పెక్టర్ ఏలేశ్వరం బి.రాజేందర్ రావు ఆధ్వర్యంలో ఈ వాహనాల పంపిణీ కార్యక్రమం జరిగింది.ఈ కార్యక్రమంలో మత్స్య సహాయకులు హేమంత్,పవన్ కుమార్ అచ్చిరాజు,నాయకులు పాల్గొన్నారు.

# ఇంటింటికీ తాగునీరు లక్ష్యం...

## భారీగా నిధుల కేటాయింపు

## ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు



**బాపట్ల మార్చి 26 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి) :** బాపట్ల నియోజకవర్గంలోని గ్రామీణ ప్రాంతాల్లో తాగునీటి సమస్యను పూర్తిగా నివారించేందుకు ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు కృషితో సుమారు రూ.20 కోట్లకు పైగా నిధులు మంజూరై, జలజీవన్ మిషన్ ద్వారా పలు గ్రామాల్లో తాగునీటి పథకాలు అమలు దశలోకి వచ్చాయి. ఈ వేసవి నాటికే ఇంటింటికీ తాగునీరు అందించేలా చర్యలు తీసుకుంటున్నామని ఆయన తెలిపారు.బాపట్ల, కర్లపాలెం, పిట్టలవానిపాలెం మండలాల్లోని పలు గ్రామాలకు ప్రత్యేకంగా నిధులు కేటాయించి తాగునీటి పథకాలు చేపడుతున్నారు. ఉప్పలవారి పాలెం, అప్పికట్ల, భర్తిపూడి, పెదపులుగువారి పాలెం, నర్రావారి పాలెం, చందోలు, అలకాపురం, సంగుపాలెం కోడూరు గ్రామాల్లో ఈ పనులు చేపట్టనున్నారు. ఎక్కడా తాగునీటి కొరత లేకుండా అవసరమైన చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే స్పష్టం చేశారు.తీరప్రాంత గ్రామాల్లో కూడా తాగునీటి సరఫరాను పునరుద్ధరించి, ప్రజలు నీళ్ల కోసం ఇబ్బందులు పడకుండా చూడటం లక్ష్యమని తెలిపారు. ఈ పథకాల అమలుకు సహకరించిన ప్రభుత్వానికి ఎమ్మెల్యే కృతజ్ఞతలు తెలిపారు.

# రేపు విద్యుత్ సరఫరాకు అంతరాయం



**పొందూరు ,ప్రజా జ్యోతి న్యూస్ :** పొందూరు సబ్ స్టేషన్ కెపాసిటర్ , ఎబి స్విచ్ మెయింటెనెన్స్ , లైన్ అడ్డుగా ఉన్న చెట్టు కొమ్మలు తొలగించుట , ఇతర మరమ్మత్తుల చేయుటకు సబ్ స్టేషన్ పరిధిలో నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడుతుందని మండల విద్యుత్ శాఖ ఏ.ఈ సుధీర్ పత్రికా ప్రకటనలో తెలిపారు. ఈ మేరకు పొందూరు టౌన్ ఫీడర్, దేవరవలస ఫీడర్, కృష్ణాపురం ఫీడర్, కొంచాడ ఇండస్ట్రియల్ ఫీడర్స్ లో గల పొందూరు, లక్ష్మీపేట, మలకాం, బొట్లపేట, రాపాక. ఇల్లయ్య గారి పేట, కోటిపల్లి, విఆర్ గూడెం, వావిలిపల్లి పేట, కృష్ణాపురం, ఇండస్ట్రియల్స్ తదితర గ్రామాలకు రేపు శనివారం నాడు విద్యుత్ సరఫరా నిలిపివేయడం జరుగుతుందన్నారు. ఈ నేపథ్యంలో మధ్యాహ్నం 2 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకూ విద్యుత్ సరఫరా నిలిపి వేయబడునని ఆయా గ్రామాల ప్రజలు ఈ విషయాన్ని గమనించి తమకు సహకారం అందించాలని కోరారు.

# “జిల్లా క్రైమ్ సమీక్ష సమావేశం





-- నేర నియంత్రణపై ఎస్పీ శ్రీ బిందు మాధవ్ ఐపీఎస్ దిశానిర్దేశం”

**కాకినాడ జిల్లా :** కాకినాడ లో పోలీసు కార్యాలయంలో జిల్లా ఎస్పీ శ్రీ బిందు మాధవ్ ఐపీఎస్ అధ్యక్షతన జిల్లా క్రైమ్ సమీక్ష సమావేశం నిర్వహించబడింది. ఈ సమావేశానికి సబ్ డివిజనల్ పోలీస్ అధికారులు (SDPO\T), సర్కిల్ ఇన్స్పెక్టర్లు, స్టేషన్ హౌస్ అధికారులు (SHOs) మరియు ఇతర సంబంధిత అధికారులు హాజరయ్యారు.ఈ సమావేశంలో హత్యలు, మహిళలపై నేరాలు, ఆస్తి సంబంధిత నేరాలు, చీటింగ్ కేసులు, సైబర్ నేరాలు మరియు పెండింగ్ కేసుల స్థితిగతులను సమీక్షించారు. కేసుల దర్యాప్తు వేగవంతంగా పూర్తి చేసి, నిర్దిష్ట కాలపరిమితిలో చార్జ్ షీట్లు దాఖలు చేయాలని ఎస్పీ ఆదేశించారు.మహిళలు మరియు చిన్నారులపై జరిగే నేరాలపై ప్రత్యేక దృష్టి సారించాలని, అలాంటి కేసులను సున్నితంగా తీసుకొని నిందితులపై కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు. అలాగే పాఠశాలలు, కళాశాలలు మరియు సమస్యాత్మక ప్రాంతాల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని ఆదేశించారు.వారెంట్లు, సమన్లు, నాన్-బెయిలబుల్ వారెంట్లు (NBWs) అమలు విషయంలో పురోగతిని సమీక్షించి, ఈ విషయంలో పనితీరు మెరుగుపరచాలని సూచించారు. అలాగే రౌడీ షీటర్లు, హిస్టరీ షీటర్లు మరియు పునరావృత నేరస్థులపై కఠిన నిఘా పెట్టాలని ఆదేశించారు..వాహన తనిఖీలు, నైట్ పట్రోలింగ్ మరియు జూదాల తనిఖీలు క్రమం తప్పకుండా నిర్వహించాలని, అక్రమ కార్యకలాపాలను అరికట్టాలని సూచించారు. సున్నిత ప్రాంతాల్లో చట్టం-వ్యవస్థను కట్టుదిట్టంగా నిర్వహించాలని ఆదేశించారు.జిల్లాలో నేరాలను తగ్గించేందుకు అన్ని అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఎస్పీ స్పష్టం చేశారు.జిల్లాలో శాంతి భద్రతలను పరిరక్షించడం, ప్రజల భద్రతను కాపాడటం పోలీసు శాఖ ప్రధాన కర్తవ్యమని ఎస్పీ పేర్కొన్నారు.

# మన గ్రామం -- మన బాధ్యత

## పోచారంలో ఇంకుడు గుంతల నిర్మాణం

## నీటి వనరుల సంరక్షణ అందరి కర్తవ్యం

## టీడీపీ మండల అధ్యక్షుడు ఏదవల్లి భాస్కర్ రావు









**కూనవరం, మార్చి 26 (ప్రజాజ్యోతి):** మండల పరిధిలోని పోచారం గ్రామంలో ఏఎస్‌డీఎస్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో గురువారం “మన గ్రామం -- మన బాధ్యత” కార్యక్రమాన్ని అత్యంత ఉత్సాహంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ అభివృద్ధి, పర్యావరణ పరిరక్షణే ధ్యేయంగా పలు సేవా కార్యక్రమాలను చేపట్టారు. ప్రధానంగా గ్రామంలోని ఐదు ప్రధాన బోరింగ్ (చేతి పంపుల) ప్రాంతాల వద్ద నీరు వృథా కాకుండా, భూగర్భ జలమట్టం పెంచే ఉద్దేశంతో ఇంకుడు గుంతలను తవ్వించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన టీడీపీ మండల అధ్యక్షుడు ఏదవల్లి భాస్కర్ రావు మాట్లాడుతూ.. ఇంకుడు గుంతల ప్రాముఖ్యతను వివరించారు. ప్రతి నీటి చుక్కను పొదుపు చేయాల్సిన అవసరం ఉందన్నారు. ఇంకుడు గుంతల నిర్మాణం ద్వారా రానున్న కఠినమైన వేసవి కాలంలో కూడా నీటి ఎద్దడిని అధిగమించవచ్చని, మన జీవనాధారమైన జలవనరులను కాపాడుకోవచ్చని సూచించారు.ప్రజల్లో అవగాహన..కార్యక్రమంలో భాగంగా గ్రామానికి చెందిన 117 మంది లబ్ధిదారులకు ప్రత్యేక కిట్లను పంపిణీ చేశారు. గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలకు సామాజిక బాధ్యతపై అవగాహన కల్పిస్తున్న ఏఎస్‌డీఎస్ ఫౌండర్ & డైరెక్టర్ వి. గాంధీ బాబు కృషిని ఈ సందర్భంగా కొనియాడారు. ఇలాంటి సేవా కార్యక్రమాలు గ్రామాల అభివృద్ధికి ఎంతో తోడ్పడతాయని పేర్కొంటూ ఆయనకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వీఓఏ చంద్రకొండ పిచ్చయ్య, ప్రోగ్రామ్ కోఆర్డినేటర్ రవి నేరుపాటి, గ్రామ పెద్దలు మరియు అధిక సంఖ్యలో గ్రామస్తులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఆసుపత్రికి జిల్లా సమన్వయకర్త ఆకస్మిక సందర్శన





**చింతూరు, మార్చి 26(ప్రజాజ్యోతి :** జిల్లా హాస్పిటల్ సేవల సమన్వయకర్త ( డి సి హెచ్ ఎస్ ) డా . నీలవేణి చింతూరు కమ్యూనిటీ హెల్త్ సెంటర్ ( సిహెచ్ సి ) ని ఆకస్మికంగా పర్యటించి, ఆసుపత్రిలో అందిస్తున్న వైద్య సేవలను పరిశీలించారు.ఈ సందర్భంగా ఆమె అన్ని వార్డులను సందర్శించి, పరిశుభ్రత, రోగులకు అందిస్తున్న సేవలు, నిర్వహణ పరిస్థితులను సమీక్షించారు. స్పెషల్ న్యూ బోర్న్ కేర్ యూనిట్ ( ఎస్ ఎన్ సి యు ) ను పరిశీలించి, అక్కడ నిర్వహణ బాగా ఉన్నందుకు సిబ్బందిని అభినందించారు.డయాలసిస్ కేంద్రాన్ని సందర్శించి, అక్కడ చికిత్స పొందుతున్న రోగులతో నేరుగా మాట్లాడి వారి అభిప్రాయాలను తెలుసుకున్నారు. ఆసుపత్రిలో అందిస్తున్న సేవలపై రోగులు సంతృప్తి వ్యక్తం చేశారు.పర్యటనలో భాగంగా అన్ని వైద్య పరికరాలను తనిఖీ చేయగా, అవి సక్రమంగా పనిచేస్తున్నట్లు గుర్తించారు. ఆసుపత్రి మొత్తం పనితీరుపై డి సిహెచ్ఎస్ సంతృప్తి వ్యక్తం చేసి, వైద్య సిబ్బంది సహాయక సిబ్బంది కృషిని ప్రశంసించారు.భవిష్యత్తులో కూడా ఇలాంటి మంచి సేవలను కొనసాగిస్తూ, రోగులకు మరింత మెరుగైన వైద్యం అందించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో డా ఎం వి కోటిరెడ్డి( సూపరింటెండెంట్,) డా రమణరావు గైనిక్, డా భరద్వాజ్, డా స్పందన, డా రామలక్ష్మీనారాయణ – ఎస్ ఎన్ సి యు మెడికల్ ఆఫీసర్, హెడ్ నర్స్ కుమారి సిబ్బంది పాల్గొన్నారు.

# చోరీ కేసు ఛేదించిన పోలీసులు

## ముద్దాయి అరెస్ట్, రూ. 5 లక్షల విలువైన బంగారం స్వాధీనం



**హొళగుంద, మార్చ్ 26,ప్రజా జ్యోతి న్యూస్:-** మండల పరిధిలోని కొత్తపేట గ్రామంలో ఫిబ్రవరి 11వ తేదీన అదే గ్రామానికి చెందిన బోయ ఆటో అంపయ్య నివాసంలో పగలు చోరీ కావడంతో పోలీసు అధికారులు కేసు నమోదు చేసిన విషయం తెలిసిందే. అందులో భాగంగానే గురువారం చోరీకి పాల్పడిన వ్యక్తిని అరెస్టు చేసి ఆలూరు కోర్టుకు హాజరు పరిచినట్లు ఎస్సై దిలీప్ కుమార్ తెలియజేశారు. ఈ సందర్భంగా ఎస్సై దిలీప్ కుమార్ మాట్లాడుతూ కొత్తపేట గ్రామానికి చెందిన బోయ సురేష్ అనే యువకుడు ఆటో అంపయ్య నివాసంలో చోరీకి పాల్పడి సుమారు 5 లక్షలు విలువ చేసే బంగారు ఆభరణాలను చోరీ చేయడంతో, చోరీకి పాల్పడిన వ్యక్తి నుండి ఆ బంగారు ఆభరణాలను స్వాధీన పరుచుకుని ముద్దాయిని అరెస్టు చేసి కోర్టుకు హాజరు పరచడం జరిగిందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఏఎస్సై నాగరాజు,కానిస్టేబుల్ లు సుధాకర్,వెంకటేశ్వర్లు,రాజగోపాల్ పాల్గొన్నారు.

# 28న వేలం పాటలు



**హొళగుంద, మార్చ్ 26,ప్రజా జ్యోతి న్యూస్:-** మేజర్ గ్రామపంచాయతీకి గ్రామపం చాయతీకి సంబంధించిన 5 దుకాణాలతో పాటు, బస్టాండ్, కమేళ, వారపు సంత మార్కెట్, ఎన్టీఆర్ సుజల స్రవంతి త్రాగునీటి పథకానికి సంబంధించిన వేలం పాటలను డివిజనల్ పంచాయతీ అధికారి, డివిజనల్ అభివృద్ధి అధికారి, మండల అభివృద్ధి అధికారి, డిప్యూటీ ఎంపీడీవో ,సర్పంచ్ చలవాది రంగమ్మ ఆదేశాల మేరకు గ్రామపంచాయతీ వేలంపాటలు నిర్వహిస్తున్నట్లు గ్రామపంచాయతీ అభివృద్ధి అధికారి రాజశేఖర్ తెలియజేశారు.ఈ సందర్భంగా గురువారం ఆయన మాట్లాడుతూ రేపు అనగా 28న శనివారం బహిరంగ వేలం పాటలను నిర్వహిస్తున్నట్లు గ్రామపంచాయతీ అభివృద్ధి అధికారి రాజశేఖర్ అన్నారు.మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ చలవాది రంగమ్మ అధ్యక్షతన వార్డు సభ్యుల సాధారణ సమావేశం నందు బహిరంగ వేలం పాటలకు సంబంధించి తీర్మానం చేయడం జరిగిందని ఆయన తెలియజేశారు. అదేవిధంగా వేలంపాటలో పాల్గొను వ్యక్తులు ఒక లక్ష రూపాయలను డిపాజిట్ గా గ్రామపంచాయతీ అధికారికి చెల్లించి వేలంపాటలో పాల్గొనాలని తెలియజేశారుఅదేవిధంగా గతంలో వేలంపాటలో పాల్గొని గ్రామ పంచాయతీకి నగదును చెల్లించకుండా బకాయిలో ఉన్న వారిని వేలంపాటలకు జిల్లా అధికారుల ఆదేశాల మేరకు పాల్గొనడానికి అనర్హులని వెల్లడించారు.ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఆసుపత్రుల్లో ప్రసవాల సంఖ్య పెంచాలి

### డి.సి.హెచ్.ఎస్ డాక్టర్ ఎం. నీలవేణి దేవి ఆదేశం

### కోతులగుట్ట కమ్యూనిటీ హెల్త్ సెంటర్ ఆకస్మిక తనిఖీ



**కూనవరం, మార్చి 26 (ప్రజాజ్యోతి):** ప్రభుత్వ ఆసుపత్రులపై ప్రజలకు నమ్మకం కలిగేలా వైద్య సేవలు అందించాలని, ముఖ్యంగా కూనవరం మండలం కోతులగుట్ట కమ్యూనిటీ హెల్త్ సెంటర్ లో ప్రసవాల సంఖ్యను గణనీయంగా పెంచేందుకు చర్యలు తీసుకోవాలని పోలవరం జిల్లా జిల్లా ఆసుపత్రుల సేవల సమన్వయకర్త (డి.సి.హెచ్.ఎస్) డాక్టర్ ఎం. నీలవేణి దేవి పేర్కొన్నారు. గురువారం నాడు ఆమె కోతులగుట్ట సి.హెచ్.సిని సందర్శించి, ఆసుపత్రిలోని వివిధ విభాగాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ప్రతి నెలా నిర్దేశించిన లక్ష్యాలను వైద్యాధికారులు, సిబ్బంది తప్పనిసరిగా సాధించాలని స్పష్టం చేశారు. ఆసుపత్రిలో ఎక్కువ కాన్పులు జరిగేలా స్టాఫ్ నర్సులు గర్భిణీలతో, స్థానిక ప్రజలతో స్నేహపూర్వక వాతావరణాన్ని కల్పించుకోవాలని సూచించారు. ఆసుపత్రిలో అన్ని లక్ష్యాలు సాధించినప్పుడే మరిన్ని నిధులు, సౌకర్యాలు మెరుగుపడతాయని వివరించారు. సమన్వయంతో మెరుగైన వైద్యం: రోగులకు నాణ్యమైన వైద్య సేవలు అందించడంలో వైద్యులు, సిబ్బంది సమన్వయంతో పని చేయాలని ఆమె పిలుపునిచ్చారు. ఆసుపత్రిలో ఖాళీగా ఉన్న వైద్యులు, సిబ్బంది పోస్టుల భర్తీకి తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఆదాయం పెంచే దిశగా ఆన్‌లైన్ నమోదు:ఆసుపత్రికి వచ్చే ప్రతి రోగి వివరాలను, ఓపి రిజిస్ట్రేషన్‌ను ఆన్‌లైన్‌లో పొందుపరచాలని ఆదేశించారు. ముఖ్యంగా ఆయుష్మాన్ భారత్, ఆరోగ్యశ్రీ సేవలను ప్రతిరోజూ ఆన్‌లైన్ చేయాలని, తద్వారా ఆసుపత్రికి వచ్చే ఆదాయంతో అవసరమైన మందులు, వైద్య పరికరాలు కొనుగోలు చేసే వీలుంటుందని తెలిపారు. చిన్నపిల్లలకు మెరుగైన వైద్యం అందేలా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు. అనంతరం ఆసుపత్రిలోని రోగులతో మాట్లాడి, వారికి అందుతున్న సేవలపై ఆరా తీశారు. ఈ కార్యక్రమంలో చింతూరు ఏరియా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ ఎం.వి. కోటిరెడ్డి, కూనవరం ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ కె. మహేష్ బాబు, వైద్యులు డా. తేజ, డా. అరుణ్, హెడ్ నర్స్ బొజ్జి, ఫార్మసీ ఆఫీసర్ తుష్టి జోగారావు, జూనియర్ అసిస్టెంట్ శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు. వీరితో పాటు కే పలీనా, రాజేశ్వరి, అనసూయ, తులసి, రాజమణి, దేవి ప్రసన్న, నగేష్, దిలీప్ కుమార్, సతీష్, ఎన్.ఆర్.సి కౌన్సిలర్ రమేష్, నాచుపల్లి వెంకన్న, ప్రసాద్, రమాదేవి, సాయికుమార్, సుబ్బయ్య, భువనేశ్వరి తదితర సిబ్బంది పాల్గొన్నారు.

# భద్రతే లక్ష్యం -- అధికారులకు స్పష్టమైన ఆదేశాలు

### 24 గంటల్లో ప్రమాదకర స్తంభాలు తొలగించాలి -- వినోద్ కుమార్



**బాపట్ల మార్చి 26 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి) :** బాపట్ల–రేపల్లె జాతీయ రహదారిపై వరుస ప్రమాదాలపై జిల్లా కలెక్టర్ డా. వినోద్ కుమార్ వాసుదేవ తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తూ, ప్రమాదాల నివారణకు తక్షణ చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు.గురువారం శివంగులపాలెం, కన్నెగంటి వారి పాలెం, ఓలేరు ప్రాంతాల్లో జరిగిన ప్రమాదాలపై ఆయన ప్రత్యక్షంగా సమీక్ష నిర్వహించారు. ముఖ్యంగా జాతీయ రహదారి నుంచి గ్రామాలకు వెళ్లే మలుపుల వద్ద ఉన్న ఎత్తైన స్తంభాలు ప్రమాదాలకు ప్రధాన కారణమని గుర్తించారు. ఈ ప్రాంతాల్లో గతంలో జరిగిన ప్రమాదాల వివరాలను కూడా ఆయన అధికారుల నుంచి సేకరించారు.ప్రమాదాల నివారణలో భాగంగా కీలక నిర్ణయాలు తీసుకున్న కలెక్టర్, మలుపుల వద్ద ఉన్న ఎత్తైన స్తంభాలను 24 గంటల్లో తొలగించాలని స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. అదేవిధంగా ఆ ప్రాంతాల్లో తగిన లైటింగ్ ఏర్పాటు చేయడం, వేగ నియంత్రణ సూచికలు, రబ్బరు స్ట్రిప్స్ ఏర్పాటు చేయడం వంటి చర్యలు చేపట్టాలని సూచించారు.శివంగులపాలెం మలుపు వద్ద ఇప్పటికే ఉన్న లైట్లు సాయంత్రం నుంచి తెల్లవారుజాము వరకు నిరంతరం వెలిగేలా చర్యలు తీసుకోవాలని ఆర్‌డబీ అధికారులను ఆదేశించారు. అలాగే ప్రమాదాల నివారణకు సంబంధించి తీసుకోవాల్సిన చర్యలపై నివేదిక సిద్ధం చేసి జాతీయ రహదారుల ప్రాంతీయ అధికారులకు పంపించాలని ఉప రవాణా అధికారికి సూచించారు.ఈ సమీక్షలో రేపల్లె ఆర్డీవో శ్రీదేవి, డిటిఓ పరంధామ రెడ్డి, ఆర్‌డబీ డీఈ పి. రాజేష్, భట్టిప్రోలు, నగరం, చెరుకుపల్లి ఎస్సైలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రశాంతంగా మండల పరిషత్ సర్వసభ్య సమావేశం





### – గ్యాస్ ఇబ్బందులు లేకుండా చూడాలి

### – గత ఏడాది మాదిరిగా ఈ ఖరీఫ్ కు యూరియా కొరత లేకుండా చర్యలు చేపట్టాలి

### – మార్క్ ఫెడ్ ద్వారా మొక్కజొన్న కొనుగోలు చేస్తామని రైతులకు ఇచ్చిన హామీపై స్పష్టత ఇవ్వాలి


### – పలు సమస్యలపై వినతి జారీ చేసిన మండల నేతలు

**పొందూరు ,ప్రజా జ్యోతి న్యూస్ :** పొందూరు మండల కేంద్రంలో స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ కిల్లి ఉషారాణి అధ్యక్షతన నిర్వహించిన మండల పరిషత్ సర్వసభ్య సమావేశం ప్రశాంతంగా ముగిసింది. పౌరసరఫరాల శాఖ సమీక్షలో మండలంలో గ్యాస్ వినియోగదారులకు గ్యాస్ సిలిండర్ల కొరత లేకుండా చూడాలని సభ్యులు కోరారు. మండల కేంద్రంలో ఉన్న ఇం డేన్ గ్యాస్ ఏజెన్సీ పరిధిలోని సుమారు మూడు మండలాలలో 27 వేల గ్యాస్ కనెక్షన్లు ఉన్నాయని ,ఎవరికీ ఇబ్బందులు లేకుండా పర్యవేక్షిస్తున్నామని తహసీల్దార్ వెంకటేష్ రామానుజుల తెలిపారు. ఇంటింటికీ సరఫరా కావడం లేదని వచ్చిన సభ్యుల పిర్యాదు మేరకు సుమారు 10 వాహనాలు ఇంటింటికీ గ్యాస్ తీసుకెళ్తున్నాయన్నారు. వ్యవసాయ శాఖ సమీక్షలో గత ఏడాది మాదిరిగా ఈ ఖరీఫ్ కు యూరియా కొరత లేకుండా చూడాలని సర్పంచులు బుడుమూరు పోలినాయుడు, పప్పల వేణుగోపాల రావు మండల వ్యవసాయ శాఖ ఏ. ఓ శ్రీనివాస రావు ను కోరారు. గ్రామాల్లో వ్యవసాయ సచివాలయం సిబ్బంది మార్క్ ఫెడ్ ద్వారా మొక్కజొన్న కొనుగోలు చేస్తామని రైతులకు హామీ ఇస్తున్నారని దీనిపై స్పష్టత ఇచ్చి రైతులకు న్యాయం చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రరాష్ట్ర నాగవంశ వెల్ఫేర్ కార్పొరేషన్ డైరెక్టర్,టిడిపి మండల పార్టీ మహిళా అధ్యక్షురాలు అనకాపల్లి విజయలక్ష్మి ,పి. ఏ.సి.ఎస్ అధ్యక్షులు వండాన మురళీ ,నాల్గవ ఎంపీటీసీ బాడాన హారిక , కె సూర్యారావు ,వి పద్మావతి , సర్పంచులు కిలాన జ్యోతి ,రాజప్పడు , అంబల్ల శ్రీను ,కూటికుప్పల హనుమంతు రావు ,ఎంపిడిఓ వాసుదేవ రావు ,డిప్యూటీ ఎంపిడిఓలు దుంపల అప్పన్న ,పొందూరు సింహాచలం , ఎం.ఈ. ఓ రాజారావు ,డి.ఈ చంద్రశేఖర్ , ఏ.ఈ లు పీటీ రాజు , దయాసాగర్ , ఏపీఎం గురుగుబెల్లి శ్యామల రావు, ఏ.పి. ఓ పైల శ్రీనివాస రావు తదితరులు పాల్గొన్నారు.

# టిడిపి ప్రజా ప్రతినిధులను ఆశ్రయిస్తున్న పిఠాపురం రైస్ మిల్లర్లు

### పవన్ ఎలాగాలో వైసీపీ హవా..!

### –పిఠాపురంలో విచిత్ర పరిస్థితి.





**కాకినాడ జిల్లా గొల్లప్రోలు :** ఉప ముఖ్యమంత్రి సొంత నియోజకవర్గం పిఠాపురంలో రైస్ మిల్లర్లు తమ సమస్యలను పవన్ దృష్టికి తీసుకు వెళ్లకుండా టిడిపి పెద్దలు, ప్రజాప్రతినిధులను ఆశ్రయించడంపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. పిఠాపురం రైస్ మిల్లర్స్ అసోసియేషన్ ప్రతినిధులు చాలామంది జనసేన పార్టీలో కొనసాగుతున్నప్పటికీ తమ యూనియన్ ఇతర అంతర్గత సమస్యలపై చర్చించేందుకు సమీప నియోజకవర్గానికి చెందిన టిడిపి ప్రజాప్రతినిధిని ఆశ్రయిస్తున్నారు.రెండు రోజుల క్రితం గొల్లప్రోలులోని ఒక రైస్ మిల్లులో పిఠాపురం,తుని ఏరియా రైస్ మిల్లర్స్ అసోసియేషన్ సమావేశం నిర్వహించారు. కాకినాడ జిల్లా రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్ష పదవి ఎవరికి ఇవ్వాలి అన్న అంశంపై సుదీర్ఘంగా చర్చించారు.ప్రస్తుతం జిల్లా అధ్యక్షునిగా కొనసాగుతున్న పెద్దాపురం నియోజకవర్గానికి చెందిన ఒక రైస్ మిల్లు యజమాని స్థానంలో అదే నియోజకవర్గానికి చెందిన వేరొకరిని నియమించాలని మెజార్టీ సభ్యులు ప్రతిపాదించారు.అనారోగ్యంతో గతంలో పదవి నుండి వైదొలిగిన పాత అధ్యక్షునినే ఎన్నుకోవాలని సమావేశానికి విచ్చేసిన 118కి సుమారు 110 మంది రైసు మిల్లర్లు తీర్మానించారు.అనంతరం అధ్యక్షుని మార్పుపై చర్చించేందుకు టిడిపి ప్రజా ప్రతినిధిని రైస్ మిల్లర్స్ అసోసియేషన్ ప్రతినిధులు కలసి వారి సమస్యను వివరించారు.అయితే అధ్యక్షుని మార్పుకు సదరు ప్రజాప్రతినిధి అంగీకరించకుండా ప్రస్తుత అధ్యక్షుడినే తిరిగి కొనసాగించాలని సూచించినట్లు సమాచారం.ప్రస్తుత అధ్యక్షుడు కాకినాడకు చెందిన వైసిపి మాజీ ప్రజా ప్రతినిధికి అనుచరుడిగా విమర్శలు రావడం,సీఎంఆర్ ( క్లస్టర్ మిల్లింగ్ రైస్ )కు సంబంధించి ఎసికె ల కేటాయింపులో వివక్షత చూపిస్తున్నారంటూ పలువురు రైస్ మిల్లుల యజమానులు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు.అయితే అసోసియేషన్ అధ్యక్షుడు మార్పు జరగదంటూ టిడిపి ప్రజాప్రతినిధి తేల్చి చెప్పడంతో కంగు తిన్న రైస్ మిల్లర్లు,రైస్ మిల్లర్స్ ప్రతినిధులు మల్ల గుల్లాలు పడుతున్నారు.కాగా కాకినాడ ఎంపీ తో పాటు జిల్లాలో ఇద్దరు ఎమ్మెల్యేలు జనసేనకు ఉన్నప్పటికీ ఉప ముఖ్యమంత్రి నియోజకవర్గానికి చెందిన రైస్ మిల్లర్లు సొంత పార్టీ పెద్దలను సంప్రదించకుండా ఇతర పార్టీల నాయకులతో అంతర్గతంగా సమావేశాలు నిర్వహిస్తూ అసోసియేషన్ కు సంబంధించి పలు అంశాలపై సంప్రదిస్తుండడం పై విమర్శలు వ్యక్తమవుతున్నాయి.అలాగే రేషన్ మాఫియా కింగ్ గా పేరుపొందిన కాకినాడలోని వైసీపీ మాజీ ప్రజా ప్రతినిధితోను స్థానిక రైస్ మిల్లర్ల ప్రతినిధులు కొంతమంది తరచూ లాబీయింగ్ చేస్తుండడం పై స్థానిక జనసేన నాయకులు మండిపడుతున్నారు.

# పేదల సంక్షేమమే కూటమి ప్రభుత్వ ధ్యేయం

### ఆలూరు నియోజకవర్గ టిడిపి ఇన్చార్జి వైకుంఠం జ్యోతి

### ఆలూరులో ఘనంగా సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ

### లబ్ధిదారులకు అండగా నిలిచిన వైకుంఠం జ్యోతి



**ఆలూరు/హోళగుంద, మార్చ్ 26, ప్రజా జ్యోతి న్యూస్ :** పేదల సంక్షేమమే ధ్యేయంగా, ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా ఆపదలో ఉన్న వారికి అండగా కూటమి ప్రభుత్వం నిలుస్తోంది ఆలూరు నియోజకవర్గ టిడిపి ఇన్చార్జి వైకుంఠం జ్యోతి అన్నారు. గురువారం సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఆలూరు లోని స్థానిక ఆర్అండ్‌బి గెస్ట్ హౌస్‌లో జరిగిన ఈ కార్యక్రమంలో,అనారోగ్య కారణాలతో ఆర్థిక ఇబ్బందులు పడుతున్న పలువురు లబ్ధిదారులకు నియోజకవర్గంలోని లబ్ధిదారులకు రూ. 61,27,764/– రూపాయల విలువైన చెక్కులను ఇన్చార్జ్ వైకుంఠం జ్యోతి స్వయంగా అందజేశారు.ప్రజల కష్టాల్లో పాలుపంచుకోవడమే తెలుగుదేశం పార్టీ లక్ష్యమని,అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సాయం అందేలా నిరంతరం కృషి చేస్తాం అని ఈ సందర్భంగా జ్యోతి పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో నియోజకవర్గ స్థాయి ముఖ్య నాయకులు, కూటమి పార్టీల నాయకులు,కార్యకర్తలు ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఆళ్లగడ్డ కోర్టు బార్ అసోసియేషన్ అభివృద్ధికి శాయశక్తులా కృషి చేస్తా..

### ---- చింతకుంట శివరామిరెడ్డి



**ఆళ్లగడ్డ మార్చి 26 ప్రజా జ్యోతి న్యూస్ :** ఆళ్లగడ్డ కోర్టు బార్ అసోసియేషన్ అధ్యక్షునిగా సీనియర్ న్యాయవాది చింతకుంట శివరామిరెడ్డి 5 వ పర్యాయం ఏకగ్రీవంగా ఎంపిక అయినట్లు ఎలక్షన్ ఆఫీసర్ నాగేశ్వర్ రెడ్డి తెలిపారు. అడ్వకేట్స్ బార్ అసోసియేషన్ పదవీకాలం ముగియడంతో ఎన్నికల నోటిఫికేషన్ జారీ చేయడం జరిగిందని కాగా అనూహ్యంగా గత ప్రెసిడెంట్ శివరామిరెడ్డి నే తిరిగి అసోసియేషన్ సభ్యులందరూ నూతన అధ్యక్షునిగా ఎన్నుకున్నట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా కోర్టు బార్ అసోసియేషన్ కార్యాలయంలో గురువారం సాయంత్రం నిర్వహించిన అభినందన సభలో నూతన అధ్యక్షుడు శివరామి రెడ్డిని, సభ్యులను బారాసోసియేషన్ ఘనంగా సత్కరించింది. ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు శివరామిరెడ్డి మాట్లాడుతూ.. తనను ఐదవ పర్యాయం కూడా కూడా అధ్యక్షునిగా ఎన్నుకున్న న్యాయవాదులు అందరికీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. బార్ అసోసియేషన్ అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని, బార్ లో ఉన్న సమస్యలను పరిష్కరిస్తానని అడిషనల్ మెజిస్ట్రేట్ కోర్టు నూతన బెంచి ఏర్పాటుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమం లో ఆళ్లగడ్డ బార్ అసోసియేషన్ నూతన అధ్యక్షునిగా చింతకుంట శివరామిరెడ్డి, వైస్ ప్రెసిడెంట్ గా ప్రభాకర్ రెడ్డి, జనరల్ సెక్రటరీగా గోపాల్ రెడ్డి, జాయింట్ సెక్రటరీగా షాహినా బేగం, అవుకు వెంకటయ్య,కోశాధికారిగా లక్ష్మీ శ్రావణి, లైబ్రేరియన్ గా దాదా పీర్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సమావేశంలో ప్రముఖ న్యాయవాదులు బివి సుబ్బారెడ్డి, ఏపీపీ శివప్రసాదరావు, ఏ జి పి బాలగురెడ్డి, జయచంద్రా రెడ్డి, రమణయ్య, మురళి బాబు, సుధాకర్, షేక్ బాబా పక్రుద్దీన్ తిరుపాల్రెడ్డి, మురళీధర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# నిచ్చెన పైనుండి జారిపడి వ్యక్తి మృతి



**కాకినాడ జిల్లా గొల్లప్రోలు. :** ప్రమాదవశాత్తు నిచ్చిన పైనుండి జారిపడి గొల్లప్రోలు పట్టణానికి చెందిన ఒక వ్యక్తి మృతి చెందాడు.పోలీసులు తెలుగు వివరాలు పరిశీలిస్తే స్థానిక ఎస్సీ కాలనీలో (రంగప్ప చెరువు) నివాసం ఉంటున్న చిక్కాల పెద్ద సత్తిబాబు (52) గొల్లప్రోలు గ్రామంలో గల ఫార్చున్ డైరీ లో పనిచేస్తున్నాడు.డైరీ పనుల్లో భాగంగా సత్తిబాబు ప్రతిరోజు ఉదయం చేబ్రోలు గ్రామంలో గల వ్యవసాయ క్షేత్రంలో పశువులకు దాన పెట్టి పచ్చగడ్డి పశువులకు వేసిన అనంతరం మధ్యాహ్నం ఒంటి గంట సమయంలో ఇంటికి చేరుకుంటాడు.5 సంవత్సరాలుగా ఇదేవిధంగా సత్తిబాబు డైరీలో ఇదే పని చేస్తున్నాడు. ఈ నేపథ్యంలో గురువారం సత్తిబాబు యధావిధిగా చేబ్రోలు లో గల వ్యవసాయ క్షేత్రంలోకి వెళ్లి పనులు చేస్తుండగా ఉదయం 7 గంటల సమయంలో కరెంట్ లేకపోవడాన్ని గమనించి సత్తిబాబు కరెంట్ పనులపై అవగహన ఉండడంతో కరెంట్ పోల్ పై ఏదైనా లోపం ఉందేమోనని భావించి నిచ్చెన వేసుకొని ఎక్కుతున్న సమయంలో ప్రమాదవశాత్తు జారీ క్రింద పడి సృహ కోల్పోయినాడు. ఇది గమనించిన చుట్టూ ప్రక్కల రైతులు సత్తిబాబును 108 అంబులెన్సు లో పిఠాపురం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ప్రాథమిక చికిత్స అనంతరం వైద్యులు చూసిన మేరకు మెరుగైన వైద్యం కోసం సత్తిబాబును అతని బంధువులు కాకినాడ లో గల ఒక ప్రైవేట్ ఆసుపత్రికి తీసుకొని వెళ్లారు. అక్కడ చికిత్స పొందుతూ పరిస్థితి వికటించడంతో సత్తిబాబు మృతి చెందాడు.మృతునికి భార్య,ఇద్దరు అడ పిల్లలు,ఒక అబ్బాయి సంతానం ఉన్నట్లు బంధువులు తెలిపారు. కాగా సత్తిబాబు లైన్ పై సరిచేస్తుండగా కరెంట్ షాక్ కు గుర్రై మృతి చెంది ఉంటాడని పలువురు తెలిపారు.ఈ సంఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు గొల్లప్రోలు ఎస్సై నౌడు రామకృష్ణ తెలిపారు.

## తెలుగు గంగ ఉపకాల్వకు గండి



**రుద్రవరం మార్చి 26 ప్రజా జ్యోతి న్యూస్ :** రుద్రవరం మండలం లోని ఆర్ నాగులవరం గ్రామ సమీపానగల 22వ బ్లాక్ ఛానల్ కు నీటి సామర్థ్యం పెరిగి రెండు రోజుల క్రితం గండి పడినట్లు రైతు ఇడమడక వెంకటసుబ్బయ్య తోపాటు పలువురు రైతులు తెలిపారు.గురువారం వారు మాట్లాడుతూ తెలుగు గంగ ప్రధాన కాలం నుండి నీటి సామర్థ్యం పెరిగి 22 వ ఉపకాలవ గండిపడి నీరు పంట పొలాల్లోకి వెళ్లి పంట నష్టం జరిగే ప్రమాదం పొంచి ఉందని వారు తెలిపారు. గత ఏడాది కూడా టి లింగం దిన్నె గ్రామానికి చెందిన రైతులు కాలువ గండిపడి వందల ఎకరాలలో వరి పంట నష్టపోయినట్లు పేర్కొన్నారు.గండిపడిన ఉపకాలవకు రెండు బ్రిడ్జిలు నిర్మించారు. దాని కింద ఉన్న పైపులు చిన్నవిగా ఉండడం వల్ల నీటి ప్రవాహానికి అణువుగా లేకపోవడం వల్ల నీటి ప్రవాహం ఎక్కువై కాలువ గెట్లు తెగి గండి పడుతుందని రైతులు తెలిపారు. అదేవిధంగా కాలువలలో పూడిక తీయకపోవడం కూడా ఒక కారణమని అన్నారు. కాలువకు గండి పడిన విషయం సంబంధిత తెలుగు గంగ అధికారులకు తెలియజేశామని రైతును తెలిపారు. గండ్లు పడకముందే తెలుగు గంగా అధికారులు స్పందించి సహాయక చర్యలు చేపట్టాలని రైతులు కోరుతున్నారు.

## ఎల్లార్తి దర్గాలో ప్రత్యేక ఫాతెహాలు..

**హొళగుంద, మార్చ్ 26, ప్రజా జ్యోతి న్యూస్ –** మండల పరిధిలోని ఎల్లార్తి గ్రామంలో వెలసి, రాష్ట్రంలోనే ప్రసిద్ధిగాంచిన ఎల్లార్తి షేక్షావలి, షాషావలి దర్గాలలో గురువారం సందర్భంగా భక్తులు పెద్ద ఎత్తున ప్రత్యేక ఫాతెహాలు నిర్వహించి తమ మొక్కుబడులు తీర్చుకున్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నుండే కాక కర్ణాటక,తెలంగాణ,మహారాష్ట్ర, తదితర రాష్ట్రాల నుండి భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చి దర్గాలను దర్శించుకుని ప్రత్యేక ఫాతెహాలు నిర్వహించారు.దర్గాకు వచ్చిన భక్తులకు నిత్యాన్నదాన కార్యక్రమంలో భాగంగా దర్గా ఈ ఓ ఇమ్రాన్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు.అదేవిధంగా గురువారం సందర్భంగా మండల కేంద్రంలోని సాయిబన్న దర్గా,సాయిబాబా ఆలయంలో భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు.

## జర్నలిస్టులకు నిత్యాసర సరుకులు పంపిణీ చేసిన శారదా శిల్పకళా మందిరం అధినేత దురగడ్డ రవీంద్ర చారి





**ఆళ్లగడ్డ మార్చి 26 ప్రజా జ్యోతి న్యూస్ :** ఆళ్లగడ్డ పట్టణశిలోని శ్రీ శారద శిల్పాకళా మందిరం అధినేత శిల్పి దురగడ్డ రవీంద్ర చారి కూతురు భువనేశ్వరి పుట్టినరోజు, శ్రీరామనవమి పర్వదినాలనుపురస్కరించుకుని గురువారం జర్నలిస్టులకు నిత్యావసర సరుకులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో రవీంద్ర చారి దంపతులతో పాటు మహిళా శిల్పి భువనేశ్వరి పాల్గొన్నారు. ఈ సందర్భంగా రవీంద్ర చారి మాట్లాడుతూ జర్నలిస్టులు సమాజానికి కళ్లజోడులంటూ, చాలా మంది జీతాలు లేకుండానే బాధ్యతాయుతంగా సేవలందిస్తున్నారని పేర్కొన్నారు. అలాంటి జర్నలిస్టులకు ప్రభుత్వం గౌరవ వేతనం అమలు చేసి ఆర్థికంగా ఆదుకోవాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అనంతరం జర్నలిస్టులను దృశ్యాలతో సన్మానించి మెమెంటోలు అందజేశారు. జర్నలిస్టులకు నిత్యావసర సరుకులు అందజేసి ఉదారతను చాటుకున్న దుర గడ్డరవీంద్ర చారి కుటుంబానికి జర్నలిస్టులు, సంఘాల ప్రతినిధులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## పలు అంశాలపై అధికారులతో చర్చించిన ఆర్డీవో ఆనందరావు



**తాళ్లపూడి, మార్చి 26,ప్రజాజ్యోతి న్యూస్ :** తాళ్లపూడి తహశీల్దార్ కార్యాలయాన్ని కొవ్వూరు నూతన ఆర్డీవో బాధ్యతలు చేపట్టిన కాకర ఆనందరావు గురువారం సందర్శించారు. కార్యాలయానికి విచ్చేసిన ఆర్డీవోకు తహసిల్దార్ లక్ష్మీ లావణ్య మరియుకార్యాలయ సిబ్బంది స్వాగతం పలికి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా యువ ప్రెస్ టీం సభ్యులతో ఆయన మాట్లాడుతూ రాబోవు పుష్కరాలకు వచ్చే భక్తులకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా ఘాట్లను , పార్కింగ్ స్థలాలను గూర్చి మరియు రీ సర్వే పై చర్చించడం జరిగిందన్నారు ముఖ్యంగా ప్రజలకు, నాయకులకు అధికారులకు వారిదిగా పనిచేస్తున్న విలేకరుల పాత్ర ఎంతో ముఖ్యమైనదని సమాజంలో ప్రజా సమస్యలను వార్తల రూపంలో అధికారుల దృష్టికి తీసుకురావాలని అన్నారు. విలేకరులు అంటే తనకు ప్రత్యేకమైన అభిమానం అని విలేకరుల సపోర్టు ప్రతి అధికారికి ఉండాలని ఆయన అన్నారు. ఈ సమావేశంలో తాసిల్దార్ లక్ష్మీ లావణ్య, సీనియర్ అసిస్టెంట్ కె. రామకృష్ణ, మండల పి.సర్వేయర్ సత్యనారాయణ, గ్రామ రెవెన్యూ అధికారులు, గ్రామ సర్వేయర్లు పాల్గొన్నారు

# ఘనంగా మంత్రి అచ్చెన్నాయుడు జన్మదిన వేడుకలు





**మెలియాపుట్టి (ప్రతినిది )ప్రజా జ్యోతి మార్చి 26 :** రాష్ట్ర మంత్రివర్యులు కింజరాపు అచ్చెన్నాయుడు జన్మదినం సందర్భంగా మండల తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో స్థానిక వేణుగోపాల స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ అధ్యక్షులు సలాన మోహన్ రావు, మండల టిడిపి అధ్యక్షులు నంబాల వెంకటరావు,మాజీ ఎంపిపి బైరిసింగి లక్ష్మీ నారాయణ,మాజీ వైస్ ఎం పి పి బైరిసింగి దినకర్, టిడిపి యువజన విభాగం అధ్యక్షులు బసవ పరమేశ్ రెడ్డి, సర్పంచ్ లు బమ్మిడి భాస్కరరావు, రవ్వల గణపతి రావు,రేఖాన వాసు,ఎం పి టి సి కదంబాల పైడి రాజు ,సనపల తిరుపతిరావు, ఎరుసు శ్రీనివాస్ రెడ్డి,బసవ భాస్కరరావు, మాడుగుల రవణయ్య, సిరిపురం వెంకట్రావు, తెలుగుదేశం పార్టీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# డిప్యూటీ సీఎం స్ఫూర్తితో పర్యావరణ పరిరక్షణకు ముందడుగు





– కుమారుని బారసాల సందర్భంగా అతిథులకు జామ మొక్కలు అందజేసిన జన సైనికుడు గార రమణ

**ఆమదాలవలస , ప్రజాజ్యోతి న్యూస్:** ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సీఎం ,పర్యావరణ శాఖ మంత్రి పవన్ కళ్యాణ్ స్ఫూర్తితో ఆమదాలవలస నియోజకవర్గం రామచంద్రపురం గ్రామానికి చెందిన దేశ సైనికుడు గార రమణ మూర్తి తన కుమారుడు బారసాల సందర్భంగా ఒక ఆదర్శ కార్యక్రమాన్ని నిర్వహించారు. పవన్ కళ్యాణ్ పర్యావరణం పై ఉన్న అభిమానం , ఆలోచనలను ప్రేరణగా తీసుకుని ,పర్యావరణ పరిరక్షణ దిశగా ఒక మంచి సందేశాన్ని సమాజానికి అందించారు.ఈ మేరకు బూర్జ మండలం అయ్యవారిపేట గ్రామంలో జరిగిన ఈ కార్యక్రమంలో తన కుమారుడిని ఆశీర్వదించడానికి వచ్చిన అతిథులందరికీ గార రమణమూర్తి దంపతులు ఆధ్వర్యంలో నియోజకవర్గ జనసేన పార్టీ నాయకుల కోరుకొండ మల్లేశ్వరరావు ( కె.ఎం.ఆర్ ), ఎంపిటిసి సిక్కోలు విక్రమ్, కొంచాడ చిన్నమనాయుడు చేతుల మీదుగా ప్రత్యేకంగా తెచ్చిన జామ మొక్కలను బహుమతిగా అందజేశారు .అనంతరం ఈ కార్యక్రమం ద్వారా పవన్ కళ్యాణ్ రాష్ట్రానికి చేస్తున్న సేవలను ప్రతి ఒక్కరికీ తెలియజేశారు.ఈ మహోన్నత కార్యక్రమంలో ఆముదాలవలస నియోజకవర్గ జనసేన పార్టీ నాయకులు,జిల్లా కార్యనిర్వాహక నాయకులు గార బాబురావు , జోగి చందు మనోహర్, బొంగు వెంకట్ నాయుడు, కోడిస మురళీమోహన్ , ఇతర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# వైద్య సహాయం కోసం ఎవరూ అధైర్యపడవద్దు

– ముఖ్యమంత్రి సహాయ నిధిద్వారా ప్రజలకు అండగా ఉంటాం


– పలు పేద కుటుంబాలకు సి.ఎం.ఆర్.ఎఫ్ చెక్కులను అందజేసిన పొందూరు మాజీ ఎంపీపీ కూన ప్రమీల





**ఆమదాలవలస , ప్రజాజ్యోతి న్యూస్:** వైద్య సహాయం కోసం ఎవరూ అధైర్యపడవద్దు అని ,అనారోగ్యం బారిన పడిన కుటుంబాలకు వైద్య సహాయం నిమిత్తం సి.ఎం.ఆర్.ఎఫ్ ద్వారాప్రతీ ఒక్క నిరుపేదలకు అండగా ఉంటామని పొందూరు మండల మాజీ ఎంపీపీ కూన ప్రమీల అన్నారు. ఆమదాలవలస మండలం తోటాడ , కనుగుల వలస , దన్నన పేట ,ఆర్ ఆర్ కాలనీ , వంజంగి గ్రామాలలో ఈ మధ్య కాలం లో అనారోగ్యంతో బాధపడుతున్న పలు కుటుంబాలకు వైద్య ఖర్చులు నిమిత్తం చికిత్స నిమిత్తం ఆర్థిక సహాయంగా వారి కుటుంబాలకి ముఖ్యమంత్రి సహాయ నిధి (సి.ఎం.ఆర్.ఎఫ్) నుండి వచ్చిన చెక్కులను ఆమదాలవలస, శాసన సభ్యులు రాష్ట్ర పియుసి చైర్మన్ కూన రవికుమార్ సతీమణి, పొందూరు మండల మాజీ ఎంపీపీ కూన ప్రమీల స్వయంగా లబ్ధిదారులు కుటుంబాల ఇంటి వద్దకు వెళ్లి వారిని పరామర్శిం చారు. అనంతరం వారి ఆరోగ్య పరిస్థితులను తెలుసుకొని లబ్ధిదారులకి చెక్కులను అందజేశారు. ఈ కార్యక్రమంలో లబ్ధిదారులు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడికి, ఎమ్మెల్యే కూన రవికుమార్ కి ధన్యవాదాలు తెలిపారు. అర్హులైన ప్రతీ కుటుంబానికి వైద్య ఖర్చుల నిమిత్తం ఆర్థిక సాయం అందించేందుకు ప్రభుత్వం కృషి చేస్తున్నదని, సీఎం చంద్రబాబు నాయుడు కష్టాల్లో ఉన్న ప్రతి కుటుంబానికి పెద్ద కొడుకు వలే ఆదుకుంటున్నారని కూన ప్రమీలా తెలిపారు.ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, కూటమి ముఖ్య నాయకులు,పార్టీ నాయకులు, కార్యకర్తలు , గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# పాతపట్నం కేంద్రలో ఘనంగా మంత్రి అచ్చెన్నా యుడు జన్మదినవేడుకలు.






**తేది. 26/03/2026.ప్రజాజ్యోతి రిపోర్టర్ :-యం. నరేష్. పాతపట్నం :** రాష్ట్ర మంత్రి కింజరాపు అచ్చెంనాయుడు జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహణ. పాతపట్నం నియోజకవర్గం శాసనసభ్యులు మామిడి గోవిందరావు ఆదేశాలతో ఐదు మండలాల్లో జన్మదిన వేడుకలు.పాతపట్నం నియోజకవర్గ కేంద్ర కార్యాలయంలో కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపిన నాయకులు పార్టీ శ్రేణులు, నాయకుల సమక్షంలో అచ్చెంనాయుడు జన్మదిన వేడుకలు.పాతపట్నం నియోజకవర్గ కేంద్ర కార్యాలయం మరియు ఐదు మండలాలలో రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెంనాయుడు జన్మదిన వేడుకలను ఘనంగానిర్వహించారు.ఈ కార్యక్రమాలు పాతపట్నం నియోజకవర్గ శాసనసభ్యులు మామిడి గోవిందరావు ఆదేశానుసారం నిర్వహించబడ్డాయి.ఈ సందర్భంగా పార్టీ నాయకులు,కార్యకర్తలు కలిసి కేక్ కట్ చేసి మంత్రి కి హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.ఆయన రాష్ట్ర వ్యవసాయ రంగ అభివృద్ధికి చేస్తున్న సేవలను ప్రశంసిస్తూ, రైతుల సంక్షేమానికి మరింతగా కృషి చేయాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో ఐదు మండలాల మండల అధ్యక్షులు, జిల్లా పార్టీ పార్లమెంటరీ ఆర్గనైజింగ్ సెక్రటరీలు, పిఏసిఎస్ అధ్యక్షులు, ఏఎంసీ చైర్మన్లు, మండల ప్రధాన కార్యదర్శులు, క్లస్టర్, యూనిట్, బూత్ ఇన్చార్జిలు మరియు పెద్ద సంఖ్యలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# ఈనెల 28న రుద్రవరం మేజర్ పంచాయతీ మార్కెట్ వేలంపాటలు.



**రుద్రవరం మార్చి 26 ప్రజా జ్యోతి న్యూస్ :** ఈనెల 28వ తేదీన రుద్రవరం మేజర్ పంచాయతీసంత మార్కెట్ దిన మార్కెట్ మరియు కబేల మార్కెట్ వేలం పాటలు నిర్వహించనున్నట్లు ఇంచార్జీ ఈవో వడ్డేరామకృష్ణ తెలిపారు. గురువారం స్థానిక సచివాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ జిల్లా పంచాయతీ అధికారి ఆదేశాల మేరకు, సర్పంచ్ బైరి విజయలక్ష్మి ఆధ్వర్యంలో ఈ వేలం ప్రక్రియ కొనసాగుతుందని ఆయన పేర్కొన్నారు. ఈ ఏడాది వేలం పాటలను గతంతో పోలిస్తే 10 శాతం అదనంగా పెంచి ప్రారంభించడం జరుగుతుందని తెలిపారు. పెంచిన మొత్తాల ప్రకారం వారపు సంత మార్కెట్‌ను రూ 9,19,600 రూపాయలతో దిన మార్కెట్‌ను 4,20,200 రూపాయలతో కబేలా మా్కెట్ 9,350 రూపాయలతో పాట ప్రారంభమవుతుందని వివరించారు. ఈ వేలంలో పాల్గొనేవారు తప్పనిసరిగా రుద్రవరం గ్రామ నివాసులై ఉండాలని, సంత మార్కెట్‌కు ఒక లక్ష రూపాయలు, దిన మార్కెట్‌కు రూ 50 వేలు, కబేల మార్కెట్ కు రూ10 వేల రూపాయలు ధరావత్తు చెల్లించాలని సూచించారు. అత్యధిక పాట దక్కించుకున్న వారు 7 రోజుల్లోపు పూర్తి మొత్తాన్ని గ్రామ పంచాయతీలో జమ చేయాలని, గడువులోగా చెల్లించని పక్షంలో వేలం రద్దు చేసి తిరిగి నిర్వహించబడుతుందని స్పష్టం చేశారు. గ్రామ పంచాయతీ ఆదాయాన్ని పెంచి వేసవిలో తాగునీరు, విద్యుత్ దీపాలు మరియు ఇతర పారిశుధ్య పనుల నిర్వహణకు గ్రామస్తులు, వ్యాపారులు సహకరించాలని ఆయన కోరారు.

# పోలవరం ప్రజలకు శ్రీరామనవమి శుభాకాంక్షలు తెలిపిన ఏపీ స్పోర్ట్స్ అథారిటీ డైరెక్టర్ కొవ్వాసు జగదీశ్వరి నాయక్

**(?పోలవరం ప్రతినిధి ప్రజా జ్యోతి ) :** శ్రీరామనవమి పర్వదినాన్ని పురస్కరించుకుని పోలవరం నియోజకవర్గ ప్రజలకు ఆంధ్రప్రదేశ్ స్పోర్ట్స్ అథారిటీ డైరెక్టర్ కొవ్వాసు జగదీశ్వరి నాయక్ దంపతులు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు నియోజకవర్గ ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు.శ్రీరామనవమి ప్రాముఖ్యతను వివరిస్తూ వారు పలు కీలక వ్యాఖ్యలు చేశారు.

**ఆదర్శవంతమైన పాలన:** శ్రీరాముడి ఆచరణ, ఆయన ధర్మపాలన నేటి సమాజానికి, ప్రతి ఒక్కరికీ ఆదర్శప్రాయమని వారు




పేర్కొన్నారు.

**నైతిక విలువలు:** సమాజంలో సత్యం,న్యాయం,ధర్మం నిలవడానికి శ్రీరాముని జీవితం ఒక మార్గదర్శకమని తెలిపారు.

**యువతకు సందేశం:** యువత శ్రీరాముడిని స్ఫూర్తిగా తీసుకుని, క్రమశిక్షణతో కూడిన మంచి మార్గంలో ముందుకు సాగాలని సూచించారు.

**ఐకమత్యం:** ప్రజలందరూ కులమతాలకు అతీతంగా, ఐకమత్యంతో పండుగను జరుపుకోవాలని పిలుపునిచ్చారు.?"ప్రతి కుటుంబంలో సుఖశాంతులు, ఆనందాలు వెల్లివిరియాలని, శ్రీరాముని కృపతో రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాము. ముఖ్యంగా పోలవరం ప్రాంతం అభివృద్ధి పథంలో మరింత ముందుకు సాగాలి." కొవ్వాసు జగదీశ్వరి నాయక్ ఈ శుభదినం ప్రతి ఒక్కరి జీవితాల్లో కొత్త ఆశలను, ఆరోగ్యాన్ని, ఐశ్వర్యాన్ని నింపాలని వారు ఈ సందర్భంగా ప్రార్థించారు.

# సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యునిగా ఏకగ్రీవంగా ఎన్నికైన పిడుగు మస్తాన్

**బద్వేల్ స్టాఫ్ రిపోర్టర్ మార్చి 26 (ప్రజా జ్యోతి) :** భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ కడప జిల్లా కార్యవర్గ, కౌన్సిల్ సమావేశాలు,బద్వేల్ పట్టణంలోని పెన్షనర్ అసోసియేషన్ భవనం లో 24, 25 తేదీల్లో రెండు రోజులు ఘనంగా జరిగాయి. జిల్లా కౌన్సిల్ సమావేశంలో నిరంతరం పేదలు, కార్మికుల పక్షాన అలుపెరుగని పోరాటాలు చేస్తూ ప్రతి చిన్న కార్యకర్త నుండి, పై స్థాయి లీడర్ వరకు ఆప్యాయంగా పలకరించి, అధికారులతో, ప్రజలతో మంచి సంబంధాలు కలుపుకొని, అంచలంచెలుగా ఎదుగుతూ ఆటో కార్మికుడిగా మొదలై, 2000 సంవత్సరంలో పార్టీ సభ్యత్వం తీసుకొని, కార్మిక సంఘం ఏఐటీయూసీలో చేరి, సిపిఐ పార్టీ పట్టణ కార్యదర్శిగా చాలా రోజులు పని చేసి, బద్వేల్ ఏరియా మహాసభ పోరుమామిళ్ల పట్టణంలో అత్యంత అంగరంగ వైభవంగా జరిపి సిపిఐ ఏరియా సహాయ కార్యదర్శిగా పనిచేసే, 2025 అక్టోబర్ 9వ తేదీన సిపిఐ బద్వేల్ ఏరియా కార్యదర్శిగా ఎన్నికై ఐదు మాసాల తర్వాత కడప జిల్లా కార్యవర్గ సభ్యునిగా ఏకగ్రీవంగా నిన్నటి రోజున ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సిపిఐ పార్టీ నాపై నమ్మకంతో ఏ పని అప్పజెప్పినా అవి దిగ్విజయంగా చేయడం, గత ఎలక్షన్ లో జడ్పిటిసి గా పోటీ చేసి రెండవ స్థానాన్ని కైవసం చేసుకుని పార్టీ పేరును ప్రజలలోకి తీసుకుపోవడం, జరిగిందన్నారు నన్ను జిల్లా కార్యవర్గ సభ్యునిగా ఎంపిక కు సహకరించిన రాష్ట్ర కార్యదర్శి గుజ్జుల ఈశ్వరయ్య గారికి, జిల్లా కార్యదర్శి గాలి చంద్ర గారికి, జిల్లా కార్యవర్గ సభ్యులు, కౌన్సిల్ సభ్యులకు, ప్రత్యేకంగా బద్వేల్ నియోజకవర్గం లోని ప్రతి పార్టీ సభ్యునికి, రాష్ట్ర సమితి సభ్యులు వీరశేఖర్, కార్యవర్గ సభ్యులు బాలు, కు, నియోజకవర్గ పార్టీ సభ్యులందరికీ కృతజ్ఞతలు తెలిపారు.




# వివాహేతర సంబంధం తోనే నరేంద్ర హత్య

## ప్రియుడు వంశీ తో కలిసి భర్త ను హత్య చేసి భార్య

## నిందితులు అరెస్టు రిమాండ్

**ఎమ్మిగనూరు, మార్చి 26( ప్రజా జ్యోతి ):** ఎమ్మిగనూరు పట్టణంలో మార్చి 21 వ తేదీ శనివారం జరిగిన జరిగిన హత్య కేసులో నిందితులను అరెస్టు చేసి రిమాండ్ కు పంపారు.గురువారం స్థానిక ఎమ్మిగనూరు రూరల్ పోలీస్ స్టేషన్ లో మీడియా సమావేశంలో డిఎస్పీ భార్గవి వివరాలు వెల్లడించారు. ఎమ్మిగనూరు పట్టణంలోని ఎస్సీ కాలని లో నరేంద్ర అలియాస్ (ఏసోబు 28) ను భార్య పద్మ తో పాటు ఆమె ప్రియుడు వంశీ కలిసి హత్య చేసి పెట్రోల్ పోసి కాల్చినట్లు తెలిపారు. ఎమ్మిగనూరు పట్టణం ఎస్సీ కాలని కి చెందిన పద్మ ను గోనెగండ్ల మండలం పెద్దనేలటూరు గ్రామానికి చెందిన నరేంద్ర కు ఇచ్చి పెళ్లి వేశారు. అదే గ్రామానికి చెందిన వంశీ తో పద్మ వివాహేతర సంబంధం



పెట్టుకుంది. దీంతో బార్య భర్తలు నిత్యం గొడవ పెడేవారు. గ్రామస్థులు పంచాయితీ చేసి పద్మ సొంత ఊరు ఎమ్మిగనూరు లో కొన్నాళ్ళు ఉండే విధంగా సర్ది చెప్పారు.దీంతో నరేంద్ర బార్య పద్మ వారి ముగ్గురు పిల్లలు తో కలిసి ఎమ్మిగనూరు లో ఉండేవారు. 2026 మార్చి 21 వ తేదీన పద్మ తన ప్రియుడు వంశీ ను ఫోన్ చేసి ఇంటికి పిలిపించుకుని ఇంటిలో పడుకొని ఉన్న భర్త నరేంద్ర ను బార్య పద్మ తన ప్రియుడు వంశీ కలిసి నరేంద్ర గొంతు పై కత్తి తో పొడిచారు.నరేంద్ర అరవడంతో పద్మ తమ పిల్లలను వారి బంధువుల ఇంటిలో తీసుకెళ్లి ఉంచింది.తిరిగి ఇంటికి వచ్చి వంశీ తో కలిసి బర్త కాళ్లను అదిమి పట్టుకుంది.వంశీ గొంతు ను నులిమి ఊపిరి ఆడకుండా చేశాడు.దీంతో నరేంద్ర మరణించాడు. నరేంద్ర మృతదేహాన్ని చాప లో చుట్టి స్కూటర్ పై పద్మ ,వంశీ లు ఎమ్మిగనూరు మండలం కలగట్ల గ్రామం పరిధిలో మార్చి 21 వ తేదీ అర్ధ రాత్రి వ్యవసాయ పొలం లో పడేసి స్కూటర్ లోని పెట్రోల్ పోసి కాల్చారు. మార్చి 23 వ తేదీన కలగట్ల విఆర్ఓ భూలక్ష్మి పిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టాం. పద్మ, వంశీ పై అనుమానం మేరకు అదుపులోకి తీసుకొని విచారించాం. వారే హత్య చేసినట్లు ఒప్పుకున్నారు. నేరం ఎప్పటికైనా బయట పడుతుందని భయపడి ఎమ్మిగనూరు విఆర్ఓ ఎదుట లొంగిపోయారు. విఆర్ఓ పిర్యాదు మేరకు ఎమ్మిగనూరు రూరల్ సిఐ చిరంజీవి, ఎస్ఐ కే శ్రీనివాసులు,నందవరం ఎస్సై తిమ్మారెడ్డి ఆధ్వర్యంలో కేసు ను ఛేదించి నిందితులను అరెస్టు చేశారు.

# మహిళల భద్రత,బాల్య వివాహాలపై అవగాహన కార్యక్రమం

## --మహిళల భద్రత సమాజంలోని ప్రతి ఒక్కరి బాధ్యత

## --- ఎమ్మిగనూరు డిఎస్పి భార్గవి

## --నందవరం ఎస్సై తిమ్మారెడ్డి

**నందవరం మార్చి 26(ప్రజా జ్యోతి ):** మండల పరిధిలో హాలహర్వి గ్రామంలో మహిళల భద్రత,బాల్య వివాహాల నివారణ మరియు మహిళల విద్యాభివృద్ధిపై అవగాహన కార్యక్రమం నిర్వహించబడింది.ఈ కార్యక్రమాన్ని డీఎస్పీ భార్గవి ఆధ్వర్యంలో నందవరం ఎస్సై తిమ్మారెడ్డి ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా డీఎస్పీ భార్గవి మహిళల భద్రత సమాజంలోని ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు.మహిళలపై వేధింపులు,దౌర్జన్యాలకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.ఏదైనా ఇబ్బంది ఎదురైనప్పుడు వెంటనే పోలీసులను సంప్రదించాలని సూచించారు.మహిళల రక్షణ కోసం ప్రభుత్వం ప్రత్యేక చట్టాలు,హెల్ప్‌లైన్ సేవలు అందుబాటులో





ఉంచిందని తెలిపారు.బాల్య వివాహాల విషయమై ఆమె మాట్లాడుతూ, 18 సంవత్సరాల లోపు బాలికలకు, 21 సంవత్సరాల లోపు బాలురకు వివాహం జరపడం చట్టవిరుద్ధమని స్పష్టం చేశారు. బాల్య వివాహాలు బాలికల ఆరోగ్యానికి, విద్యకు,భవిష్యత్తుకు హానికరమని పేర్కొన్నారు.గ్రామస్థులు ఇలాంటి సంఘటనలు గమనించిన వెంటనే అధికారులకు సమాచారం ఇవ్వాలని కోరారు.నందవరం ఎస్సైతిమ్మారెడ్డి మాట్లాడుతూ మహిళల విద్యాభివృద్ధి సమాజ పురోగతికి మూలస్థంభమని అన్నారు.చదువుకున్న మహిళ కుటుంబాన్ని, సమాజాన్ని ముందుకు తీసుకెళ్తుందని పేర్కొన్నారు.తల్లిదండ్రులు తమ పిల్లల చదువుకు ప్రాధాన్యం ఇవ్వాలని,చిన్న వయసులో వివాహాలకు ఒప్పుకోకూడదని సూచించారు.చివరగా డిఎస్పీ భార్గవి మరియు నందవరం ఎస్సై తిమ్మారెడ్డి మహిళల భద్రత మన అందరి బాధ్యత మరియు బాల్య వివాహాలకు నో చెప్పండి,బాలికల విద్యకు అవును చెప్పండి అనే నినాదాలతో అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో టిడిపి మండల నాయకులు రైస్ మిల్ నారాయణ రెడ్డి,టిడిపి గ్రామ అధ్యక్షులు ఎర్రన్న,జగన్నాథ్ రెడ్డి,ప్రభుదాసు,మాజీ సర్పంచ్ దాసు, గోవిందు,మణికుమార్,రాగప్ప,చిన్న దావీదు,ఏసేపు,సురేష్,జి దుబ్బన్న,బుడ్డ రంగన్న,కార్పెంటర్ కాజా,గ్రామ ప్రజలు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# రైతుల రెవెన్యూ సమస్యలు త్వరగా పరిష్కరించండి

## యనమల మదన్మోహన్

**లక్కిరెడ్డిపల్లి మార్చి 26 ప్రజా జ్యోతి :** లక్కిరెడ్డిపల్లి మండలంలో రైతుల రెవెన్యూ సమస్యలు త్వరగా పరిష్కరించి అర్హులైన లబ్ధిదారులకు న్యాయం చేకూర్చాలని లక్కిరెడ్డిపల్లి మండల తహసిల్దార్ క్రాంతి కుమార్ ని తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు యనుముల మదన్ మోహన్ కోరారు. గురువారం నాడు స్థానిక తహసిల్దార్ కార్యాలయంలో మండలంలో ఉన్న వివిధ సమస్యలపై తహసిల్దార్ తో చర్చించి రెవెన్యూ సమస్యలపై కార్యాలయాలకు వచ్చే ప్రజలకు వీలైనంత త్వరగా సమస్యను పరిష్కరించి న్యాయం చేకూర్చాలని తెలిపారు. కూటమి ప్రభుత్వంలో రాష్ట్ర రవాణా,యువజనడ క్రీడా శాఖ మంత్రివర్యులు శ్రీ మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి మరియు వారి సోదరుడు డాక్టర్ మండిపల్లి లక్ష్మీ ప్రసాద్ రెడ్డి ప్రజా సమస్యలు పరిష్కరించేందుకు అనునిత్యం కృషి చేస్తున్నారని, మండలంలో శాశ్వత భూ సమస్య పరిష్కారం చేసేటందుకు అధికారులకు అనునిత్యం దిశా నిర్దేశం చేస్తున్నారని కూటమి ప్రభుత్వం ప్రజల ప్రభుత్వమని ప్రజా సమస్యల పరిష్కరించి ప్రజలకు పెద్దపీట వేయడమే తమ దేయమని యనమల మదన్ మోహన్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సింగల్ విండో అధ్యక్షుడు దేవేందర్ రెడ్డి, కాం ట్రాక్టర్ పాపయ్య, అగ్రహారం డీలర్ మండ్ల రామాంజనేయులు డీలర్ అన్వర్, సయ్యద్ మసూద్, సహదేవ, కొలిమి పకీరయ్య, లక్కిరెడ్డిపల్లి ఓబులేసు, రజాక్, రామాంజనేయులు, ఆదిమూలం గంగయ్య చింతకుంటపల్లి బాబు, రిజ్వాన్ టిడిపి నాయకులు కార్యకర్తలు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.




# కోయిలగూడెంలో వైభవంగా 'సౌభాగ్య డెంటల్ హాస్పిటల్' ప్రారంభం

## ముఖ్య అతిథిగా విచ్చేసిన రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ డైరెక్టర్ కొవ్వాసు జగదీశ్వరి



**(పోలవరం ప్రతినిధి ప్రజాజ్యోతి) :** స్థానిక కోయిలగూడెం టౌన్‌లో సౌభాగ్య డెంటల్ హాస్పిటల్ ప్రారంభోత్సవ కార్యక్రమం అత్యంత వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమానికి రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ డైరెక్టర్ శ్రీమతి కొవ్వాసు జగదీశ్వరి ముఖ్య అతిథిగా హాజరై, ఆసుపత్రిని రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. అనంతరం ప్రజలకు వైద్య సేవలను అందుబాటులోకి తీసుకువచ్చారు.

**గ్రామీణ సేవలు:** ఈ సందర్భంగా కొవ్వాసు జగదీశ్వరి మాట్లాడుతూ, గ్రామీణ ప్రాంతాల్లో అత్యాధునిక వైద్య సేవలు విస్తరించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు.

**ఆరోగ్య స్పృహ:** ప్రతి ఒక్కరూ తమ ఆరోగ్యంపై, ముఖ్యంగా దంత సంరక్షణపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని ఆమె సూచించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మహిళా కార్యదర్శి మేఘాలాదేవి, పోలవరం అసెంబ్లీ మైనారిటీ అధ్యక్షులు సిద్దు, వివిధ కూటమి నాయకులు, వైద్యులు మరియు ఆసుపత్రి సిబ్బంది పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

**ఉచిత పరీక్షలు:** ప్రారంభోత్సవానికి విచ్చేసిన పలువురు అతిథులు మరియు స్థానికులు దంత పరీక్షలు చేయించుకుని ఆసుపత్రి సేవలను వినియోగించుకున్నారు.

# ఆమదాలవలస బార్ ప్రెసిడెంట్ గా ఎన్నికైన విజయలక్ష్మీ

## - మర్యాదపూర్వకంగా కలిసి అభినందనలు తెలిపిన ప్రెస్ క్లబ్ అధ్యక్షులు సనపల శ్రీనివాస్ రావు



**ఆమదాలవలస , ప్రజాజ్యోతి న్యూస్:** శ్రీకాకుళం జిల్లా ఆమదాలవలస బార్ ప్రెసిడెంట్ గా విజయలక్ష్మి నూతనంగా ఎన్నికయ్యారు. ఈ మేరకు ఆముదాలవలస ప్రెస్ క్లబ్ అధ్యక్షులు సనపల శ్రీనివాసరావు, ఉపాధ్యక్షులు వామరవిల్లి జగ్గ నాయుడు సెక్రెటరీ బొడ్డేపల్లి రవికుమార్, జనరల్ సెక్రెటరీ రెడ్డి తౌడు , కోశాధికారి పాత్రుని రామ్మోహన్రావు , ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా సభ్యులు ఆమె స్వగృహం వద్ద మర్యాదపూర్వకంగా కలుసుకుని అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత రెండుసార్లు ఏకగ్రీవంగా ఎన్నికై ఈసారి పోటీల పాల్గొని తన ప్రత్యర్థి అభ్యర్థి పై 11 ఓట్లు తేడాతో విజయం సాధించి నందుకు తమకు ఎంతో ఆనందంగా ఉందని తెలిపారు. కోర్టు కొత్త భవనం ఆధునీకరణ చేయడంలో విజయలక్ష్మి కీలక పాత్ర పోషించి ,కోర్టు కొత్త భవనాన్ని సుందరంగా తీర్చిదిద్దాలని ఆశాభావం వ్యక్తం చేశారు.

# తాగునిటీ సమస్యపై అప్రమత్తంగా ఉండాలి. ఎం.పి.డి.ఓ




**దొర్నిపాడు. ప్రజాజ్యోతి. మార్చి 26. ( టి. అఖిల్ రిపోర్టర్ ) :** దొర్నిపాడు మండలంలోని గ్రామాలలో వేసవి నేపథ్యంలో తాగునిటీ సమస్యపై అప్రమత్తంగా ఉండాలని ఎం.పి.డి.ఓ సావిత్రి మాట్లాడారు. 26 వ తేదీ దొర్నిపాడు ఎం. పి.డి.ఓ కార్యాలయంలో. గ్రామాల ఎం. పి. టి. సి లు.సర్పంచులు. వార్డు మెంబెర్లు. నీటి సరఫరా. నీటి దుర్వినియోగం. వంటి తదితరాల అంశాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు.

## రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రివర్యులు అచ్చం నాయుడు గారికి జన్మదిన శుభాకాంక్షలు

గాజుల ఖాదర్ బాషా తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి కుప్పం పరిశీలకులు



**రాయచోటి మార్చి 26 ప్రజా జ్యోతి :** రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రివర్యులు అచ్చం నాయుడు గారి జన్మదిన సందర్భంగా జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన గాజుల ఖాదర్బాషా అనంతరం గాజుల ఖాదర్బాషా మాట్లాడుతూ. ముఖ్యమంత్రివర్యులు శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారి ఆదేశాన్ని మరియు పార్టీ కార్యక్రమాల్ని మరియు ప్రజా సేవే పరమావధిగా పనిచేస్తున్న నాయకుడు అచ్చం నాయుడు గారికి హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు. తెలియజేస్తూ ఆయన మరియువారి కుటుంబ సభ్యులు అందరూ ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో చల్లగా ఉండాలని అల్లాను ప్రార్థించారు.

## తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవంలో ప్రతి కార్యకర్త పాల్గొని ఘనంగా నిర్వహించాలి

మండల టిడిపి అధ్యక్షుడు యనమల మదనమోహన్



**లక్కిరెడ్డిపల్లి మార్చి 26 ప్రజా జ్యోతి :** తెలుగుదేశం పార్టీ ఆవిర్భావ దినోత్సవం రోజున మండలంలోని ప్రతి తెలుగుదేశం పార్టీ కార్యకర్త పాల్గొని ఘనంగా నిర్వహించి ప్రతి ఒక్కరి ఇంటిపైన పార్టీ పసుపు జెండా రెపరెపలాడాలని మండల టిడిపి అధ్యక్షుడు యనమల మదన్మోహన్ కార్యకర్తలకు పిలుపునిచ్చారు గురువారం స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు పార్టీ జెండాను ఆవిష్కరించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి నందమూరి తారక రామారావు పేదల కోసం తెలియసం పార్టీని స్థాపించి ఎన్నో సంక్షేమ పథకాలు గ్రామీణులకు పేదలకు అందించిన ఘనత ఎన్టీఆర్ది అన్నారు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి బడుగుల ఆశాజ్యోతి గా నిలిచారన్నారు మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి సహకారంతో మండలంలో ఎన్నడు లేని విధంగా అన్ని విధాల 3 కోట్ల రూపాయలతో సిమెంట్ రోడ్లు 6 కోట్ల 75 లక్షల రూపాయలతో తారు రోడ్లు మూడు కోట్ల రూపాయలతో త్రాగునీటి సమస్య పరిష్కరించిన ఘనత మంత్రి రాంప్రసాద్ రెడ్డి అన్నారు అంతే కాకుండా వచ్చే ఏడాదిలోపు జల్జీవన్ పథకం కింద ప్రతి ఇంటికి కొళాయి కలెక్షన్ ఇచ్చి తాగునీరు సమస్య లేకుండా తీర్చేందుకు మంత్రి ఎంతో కృషి చేస్తున్నారని ఆయన అన్నారు ప్రతి కార్యకర్త పార్టీ బలోపేతానికి కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో టిడిపి సీనియర్ నేత పాపయ్య మండల యువ నాయకుడు పకీరయ్య,మద్దిరేవల సింగల్ విండో అధ్యక్షుడు దేవేందర్ రెడ్డి అగ్రహారం డీలర్ మన్న రామాంజనేయులు, కావలి ఆంజనేయులు, వట్టికల రమణ, అది మూలం గంగయ్య, రిజ్వాన్,సహదేవ, రెడ్డయ్య, చింతకుంటపల్లి బాబు, పార్టీనాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

## మానవాళికి శాశ్విత ఆదర్శం శ్రీరామచంద్రుడు


శ్రీరామనవమి శుభాకాంక్షలు తెలిపిన వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్ రెడ్డి




**రాయచోటి మార్చి 26 ప్రజా జ్యోతి :** శ్రీరామచంద్రుడు మానవాళికి శాశ్విత ఆదర్శమని వైఎస్ఆర్ సిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గడికోట శ్రీకాంత్ రెడ్డి పేర్కొన్నారు. రాముని చరిత్ర గొప్పదని, రామబాణం ఆయన పరాక్రమానికి ప్రతీకమని అన్నారు. రామరాజ్యం త్రిభువన పూజ్యమై, ఆదర్శ పాలనకు నిలువెత్తు ఉదాహరణగా నిలిచిం దన్నారు. రామనామం పరమ పావనమని పేర్కొన్నారు .శ్రీరాముడి పాలనలో అయోధ్య నగరం సుభిక్షంగా, సస్యశ్యామలంగా వికసించిందని చెప్పారు. ఆయన ధర్మనిష్ఠ జీవన విధానం మనిషి ఎలా సజ్జనంగా, నీతిగా జీవించాలో బోధిస్తుందని వివరిం చారు. దుష్టులను శిక్షించడం తన కర్తవ్యంగా భావించి, ధర్మ మార్గంలో నిలకడగా ముందుకు సాగారని కొనియాడారు.పితృవాక్య పరిపాలనలో శ్రీరాముడు నేటికీ ఆదర్శమని అన్నారు. ప్రతి దంపతులు సీతారాముల్లా జీవిస్తే కుటుం బాల్లో ధార్మికత, సుఖశాంతులు వర్ధిల్లుతాయని సూచించారు.శ్రీరాముని కృపతో ప్రజల ందరి జీవితాల్లో ఆనందం, శాంతి, సౌఖ్యాలు నిండాలని ఆకాంక్షిస్తూ, నియోజకవర్గ ప్రజలకు శ్రీకాంత్ రెడ్డి శ్రీరామనవమి శుభాకాంక్షలు తెలిపారు.

## వైయస్సార్సీపి పట్టణ ఉపాధ్యక్షుడిగా మూడోసారి ఎన్నిక






**గుంతకల్లు మార్చి 26 (ప్రజా జ్యోతి):** వైఎస్ఆర్సిపి పార్టీలో నా సేవలను గుర్తించి వైయస్సార్ పార్టీ పట్టణ ఉపాధ్యక్షులుగా మూడవసారి అవకాశం కల్పించారని నవీన్ కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా వైఎస్ఆర్సిపి పట్టణ ఉపాధ్యక్షుడు ఎన్నికైన నవీన్ కుమార్ మాట్లాడుతూ అనంతపురం మాజీ ఎమ్మెల్యే అనంత వెంకట్రామిరెడ్డి, గుంతకల్ మాజీ ఎమ్మెల్యే వై వెంకట్రామిరెడ్డికి, అనంతపు రం జిల్లా ఉపాధ్యక్షురాలు నైరుతి రెడ్డి కి, గుంతకల్లు నియోజకవర్గం నాయకులు మంజునాథ్ రెడ్డికి, మాజీ మున్సిపల్ చైర్మన్ జింకల రామాంజనేయులు కి, పట్టణ మాజీ అధ్యక్షుడు బోయ సుంకప్ప కి వైయస్సార్ పార్టీ నాయకులు నాకు మరొకసారి అవకాశం కల్పించినందుకుఅ ప్రతి ఒక్కరికి పేరుపేరునా ప్రత్యేక ధన్యవాదాలు తెలుపు తూ పార్టీకి కట్టుబడిగా ఉంటూ ప్రజలను కలుపుకొని ప్రజా సమస్యల పైన ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తూ, ప్రజా సమస్యలను పరిష్కారం కోసం నిరంతరం కృషి చేస్తానని, రాబోయే కాలంలో వైకాపా పార్టీ అధికారంలోకి తేవడానికి నా వంతు కృషి చేస్తానని తెలిపారు.

# సరిహద్దుల్లో పోలీసుల 'మెరుపు తనిఖీలు' అక్రమ రవాణాపై ఉక్కుపాదం!

**(?జీలుగుమిల్లి / ప్రజాజ్యోతి ) :** ఆంధ్ర – తెలంగాణ రాష్ట్ర సరిహద్దు ప్రాంతాల్లో శాంతి భద్రతల పరిరక్షణకు ఏలూరు జిల్లా పోలీసులు నిఘాను అత్యంత కట్టుదిట్టం చేశారు. జిల్లా ఎస్పీ కె. ప్రతాప్ శివ కిషోర్ ఐపీఎస్ ఆదేశాల మేరకు, పోలవరం డీఎస్పీ ఎం. వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో అధికారులు తాటాయాకులగూడెం చెక్ పోస్ట్ వద్ద క్షేత్రస్థాయిలో విస్తృత తనిఖీలు నిర్వహించారు.



**అక్రమ రవాణాకు చెక్:** గంజాయి , అక్రమ మద్యం మరియు ఇతర నిషేధిత వస్తువుల రవాణాను పూర్తిగా అరికట్టడమే లక్ష్యంగా ఈ ఆపరేషన్ నిర్వహించారు.

**కొత్తగా ట్రాఫిక్ స్టాపర్లు:** వాహనాల రాకపోకలను నియంత్రించడానికి మరియు క్రమబద్ధీకరించడానికి సరిహద్దు వద్ద ఆధునిక ట్రాఫిక్ స్టాపర్లను ఏర్పాటు చేశారు.

**అధికారులకు డీఎస్పీ కీలకఆదేశాలు:** ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా తనిఖీ చేయాలని, అనుమానాస్పద కదలికలపై నిరంతరం కన్నేసి ఉంచాలని సిబ్బందికి డీఎస్పీ దిశానిర్దేశం చేశారు. చట్టపరమైన నిబంధనలు పాటిస్తూ, రిజిస్టర్లను పక్కాగా నిర్వహించాలని ఆదేశించారు.ఈ తనిఖీల్లో జీలుగుమిల్లి సీఐ బి. వెంకటేశ్వర రావు, ఎస్ఐ క్రాంతి కుమార్, బుట్టాయగూడెం ఎస్ఐలు దుర్గా నాగేశ్వరరావు, టి. నరసాపురం ఎస్ఐ జయ బాబు మరియు ఇతర పోలీస్ బలగాలు పాల్గొన్నాయి.

## వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎస్టీ సెల్ రాష్ట్ర కార్యదర్శి నాగేంద్ర నాయక్ చౌహాన్ కు ఎస్టీ కోటాలో ఎమ్మెల్యే అభ్యర్థిగా అవకాశం కల్పించాలి

గిరిజన స్టూడెంట్స్ ఫెడరేషన్ అన్నమయ్య జిల్లా అధ్యక్షులు నాగన్న డిమాండ్

**అన్నమయ్య జిల్లా మార్చి 26 ప్రజా జ్యోతి :** వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి లక్ష్యంగా , పనిచేస్తున్న వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎస్టీ సెల్ రాష్ట్ర కార్యదర్శి నాగేంద్ర నాయక్ చౌహాన్ కు ఎస్టీ కోటాలో ఎమ్మెల్యే అభ్యర్థిగా అవకాశం కల్పించాలి. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి లక్ష్యంగా జగనన్న సైనికుడుగా అనునిత్యం ,పేద ప్రజల కోసం ,పనిచేస్తున్న వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సైనికుడు ,మా గిరిజన జాతి, బంజారా ముద్దుబిడ్డ ,అయిన నాగేంద్ర నాయక్ చౌహాన్ కు అన్నమయ్య జిల్లాలో మరియు కడప జిల్లాలో ఎక్కడ ఎస్ టి కోటాలో అవకాశం వచ్చిన ఎమ్మెల్యే అభ్యర్థిగా అవకాశం కల్పించాలని డిమాండ్ చేస్తా ఉన్నామని నాగన్న తెలిపారు. ఉన్నత విద్యావంతుడు ,పేద ప్రజల కోసం పనిచేసేనాయకుడు ,వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీని రాజీలేని విధంగా ప్రజల్లోకి



తీసుకెళ్లి పనిచేస్తున్న గిరిజన ముద్దుబిడ్డ నాగేంద్ర నాయక్ చౌహాన్ అని ఈ సందర్భంగా నాగన్న తెలిపారు. ఉన్నత చదువు చదువుకొని ప్రజల కోసం పనిచేస్తూ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జగనన్న సైనికుడుగా రాష్ట్రస్థాయికి ఎదిగిన నేత నాగేంద్ర నాయక్ చౌహాన్ అని అన్నారు. రాబోయే రోజుల్లో నాగేంద్ర నాయక్ చౌహాన్ కు ఎస్టి కోటాలో ఎమ్మెల్యే అభ్యర్థిగా అవకాశం కల్పిస్తే అత్యధిక మెజారిటీతో గెలిపించుకుంటామని నాగన్న తెలిపారు. సైనికుడుగా ,అనునిత్యం పేద ప్రజల కోసం, యువత కోసం పనిచేస్తున్న వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సైనికుడు మా గిరిజన జాతి బంజారా ముద్దుబిడ్డ అయినా నాగేంద్ర నాయక్ చౌహాన్ కు అన్నమయ్య జిల్లాలో మరియు కడప జిల్లాలో ఎక్కడ ఎస్ టి కోటాలో అవకాశం వచ్చిన ఎమ్మెల్యే అభ్యర్థిగా అవకాశం కల్పించాలని డిమాండ్ చేస్తా ఉన్నామని నాగన్న తెలిపారు. ఉన్నత విద్యావంతుడు పేద ప్రజల కోసం పనిచేసే నాయకుడు , విద్యార్థుల కోసం యువత కోసం రాజీలేని పోరాటాలు చేసిన పోరాటయోధుడు నాగేంద్ర నాయక్ చౌహాన్ అని నాగన్న తెలిపారు.వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీని రాజీలేని విధంగా ప్రజల్లోకి తీసుకెళ్లి పనిచేస్తున్న గిరిజన ముద్దుబిడ్డ నాగేంద్ర నాయక్ చౌహాన్ అని ఈ సందర్భంగా నాగన్న తెలిపారు. ఉన్నత చదువు చదువుకొని ప్రజల కోసం పనిచేస్తూ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జగనన్న సైనికుడుగా రాష్ట్రస్థాయికి ఎదిగిన నేత నాగేంద్ర నాయక్ చౌహాన్ అని అన్నారు. రాబోయే రోజుల్లో నాగేంద్ర నాయక్ చౌహాన్ కు ఎస్టి కోటాలో ఎమ్మెల్యే అభ్యర్థిగా అవకాశం కల్పిస్తే అత్యధిక మెజారిటీతో గెలిపించుకుంటామని నాగన్న తెలిపారు.

## పుకార్లను నమ్మవద్దు.. పెట్రోల్ నిల్వలు పుష్కలం

– పోలవరం ఎస్సై పవన్ కుమార్



**( పోలవరం ప్రతినిధి ప్రజాజ్యోతి ) :** పోలవరం మండలంలో పెట్రోల్ కొరత ఉందంటూ సోషల్ మీడియాలో వస్తున్న వదంతులను ప్రజలెవరూ నమ్మవద్దని మండల సబ్ ఇన్స్పెక్టర్ (ఎస్సై) పవన్ కుమార్ ఒక ప్రకటనలో స్పష్టం చేశారు. ఈ సందర్భంగా ఆయన ప్రజలకు పలు కీలక సూచనలు చేస్తూ ఆందోళన చెందవద్దని కోరారు.

**సరిపడా నిల్వలు:** మండలంలోని అన్ని పెట్రోల్ బంకుల్లో పెట్రోల్, డీజిల్ నిల్వలు తగినంతగా అందుబాటులో ఉన్నాయి. ఎక్కడా ఎటువంటి కొరత లేదు.

**అనవసర నిల్వలు వద్దు:** కొరత ఏర్పడుతుందనే భయంతో అవసరానికి మించి ఇంధనాన్ని నిల్వ చేసుకోవద్దని ఆయన ప్రజలకు సూచించారు.

**చర్యలు తప్పవు:** సోషల్ మీడియా వేదికగా అసత్య ప్రచారాలు చేస్తూ ప్రజలను తప్పుదోవ పట్టించే వారిపై కఠిన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఎస్సై హెచ్చరించారు.

?ఫిర్యాదు చేయండి: ఎవరైనా అక్రమంగా ఇంధనాన్ని నిల్వ చేసినా లేదా కృత్రిమ కొరత సృష్టించినా వెంటనే ఈ క్రింది నంబర్లకు సమాచారం అందించాలని కోరారు:

9440796646
9440796663

## ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా వ్యవహరించి, వాస్తవాలను మాత్రమే ఇతరులకు చేరవేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

## అహుడా చైర్మన్ టీసీ వరుణ్ ను కలిసిన గుంతకల్ నియోజకవర్గం జనసేన పార్టీ సమన్వయకర్త వాసగిరి మణికంఠ



**గుంతకల్లు మార్చి 26 (ప్రజా జ్యోతి):** అహుడా చైర్మన్ టీసీ వరుణ్ ను కలిసిన గుంతకల్లు నియోజకవర్గం జనసేన పార్టీ సమన్వయకర్త వాసగిరి మణికంఠ మర్యాదపూర్వ కంగా కలిసి గుంతకల్లు ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం సూచనలతో అహుడా పరిధిలో గుంతకల్లు నియోజకవర్గ అభివృద్ధికి, నిధులు విడుదల చేయాలని చర్చ అనంతరం సమగ్ర నివేదిక అందజేశారు. ఈ సందర్భంగా వాసగిరి మణికంఠ మాట్లాడుతూ గుంతకల్లు గౌరవ శాసనసభ్యులు గుమ్మనూరు జయరాం సూచనలతో అహుడా పరిధిలో గుంతకల్ నియోజకవర్గం లో (పామిడి, గుత్తి, గుంతకల్) మూడు మండలాల పంచాయతీల్లో కాలవలు మరియు రోడ్లు అభివృద్ధి గురించి చర్చించా మన్నారు. ముఖ్యంగా రెండు మున్సిపాలిటీలు కలిగిన గత ప్రభుత్వంలో ఏమాత్రం అభి వృద్ధికి నోచుకోని గుంతకల్లు నియోజకవర్గంలో (మౌలిక సదుపాయాలు) అర్బన్ డెవలప్మెంట్ కు రాబోయే రోజుల్లో పెద్ద ఎత్తున నిధులు ఇచ్చి ఆదుకోవాలని సమగ్ర నివేదికను అందజేశారు. దీని కి అహుడా చైర్మన్ టి.సి వరుణ్ సానుకూలంగా స్పందించి అతి త్వరలో పంచాయతీరాజ్ శాఖ మరి యు అహుడా ద్వారా నిధుల విడుదలకు కృషి చేస్తానని హామీ ఇచ్చారని పేర్కొన్నారు.

## శ్రీ కళ్యాణ వెంకటేశ్వర స్వామికి వెండి కిరీటాల సమర్పణ

– దాతల భక్తి చాటింపు



**(పోలవరం ప్రతినిధి ప్రజాజ్యోతి) :** ఆధ్యాత్మిక వెలుగులో మునిగితేలుతున్న శ్రీ కళ్యాణ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో భక్తుల విరాళం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలకు చెందిన ఇద్దరు ప్రముఖ దాతలు తమ కుటుంబ సభ్యులతో కలిసి స్వామివారికి వెండి కిరీటాలను సమర్పించి తమ భక్తిని చాటుకున్నారు.

**దాతల వివరాలు:** తెలంగాణ రాష్ట్రం సూర్యాపేట జిల్లాకు చెందిన కునిరెడ్డి ప్రసాద్ రావు – రత్న కుమారి దంపతులు, అలాగే పోలవరం పట్టిసీమ గ్రామానికి చెందిన కొల్లా సత్యనారాయణ దంపతులు ఈ సేవా కార్యక్రమంలో పాల్గొన్నారు.

**కానుకల సమర్పణ:** ఆలయంలోని శ్రీదేవి, భూదేవి అమ్మవార్లకు ఒక్కొక్కరికి 1 కిలో వెండితో రూపొందించిన కిరీటాలను భక్తిశ్రద్ధలతో అందజేశారు.

**గత సేవలు:** ఈ దాతలు గతంలో కూడా స్వామివారికి 1 కిలో 300 గ్రాముల వెండితో చేసిన కిరీటం మరియు పాదాలను సమర్పించడం విశేషం.దేవస్థాన అధికారులు దాతల సేవలను అభినందిస్తూ, వారికి స్వామివారి తీర్థప్రసాదాలను అందజేశారు. స్వామివారి ఆశీస్సులతోనే ఇటువంటి సేవలు చేయగలుగుతున్నామని దాతలు ఈ సందర్భంగా సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంతో ఆలయ ప్రాంగణంలో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది.

## నూతన విగ్రహ ప్రతిష్టకు హాజరైన: మాజీ ఎమ్మెల్యే విజయమ్మ



**గోపవరం మార్చి 25 (ప్రజా జ్యోతి న్యూస్) :** బద్వేల్ నియోజకవర్గం, కాశినాయన మండలం, నాయనపల్లె గ్రామంలో నందు ఎస్సీ కాలనీలో వెలసిన శ్రీ సీతారామచంద్ర స్వామి వారి నూతన విగ్రహ ప్రతిష్ట మరియు ధ్వజస్తంభ స్థాపన మహోత్సవం లో అత్యంత భక్తిశ్రద్ధలతో, ఆధ్యాత్మిక ఉత్సాహంతో ఘనంగా నిర్వహించబడింది. ఈ పవిత్ర పుణ్యకార్యానికి బద్వేల్ నియోజకవర్గ టీడీపీ ఇన్చార్జ్ కే. రితేష్ రెడ్డి మాజీ శాసనసభ్యురాలు శ్రీమతి కే. విజయమ్మ మరియు కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి బొజ్జ రోషన్ గారితో కలిసి హాజరై స్వామి వారిని దర్శించుకున్నారు. గ్రామస్తులు వీరికి సంప్రదాయబద్ధంగా సాధార స్వాగతం తో శాలువాతో సన్మానించి పూలదండలతో సత్కరించి వేద పండితుల మంత్రోచ్చారణల మధ్య ప్రత్యేక పూజలు నిర్వహించారు గ్రామ ప్రజలందరికీ ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలు కలగాలని అలాగే సిరిసంపదలతో సంతోషంగా ఉండాలని మాజీ ఎమ్మెల్యే విజయమ్మ రితేష్ రెడ్డి ఆ సీతారాముడిని ప్రార్థించారు.

# రహస్య పొత్తులు- రాజకీయ ఎత్తులు



అసెంబ్లీ ఎన్నికల వేళ కేరళలో పొలిటికల్ హీట్ పెరిగిపోయింది. మూడు విమర్శలు, ఆరు ఆరోపణలు అన్నట్టుగా రాజకీయ పార్టీలు పరస్పరం తలపడుతున్నాయి. అధికార లెఫ్ట్ డెమొక్రటిక్ ఫ్రంట్(ఎల్‌డీఎఫ్), విపక్ష యునైటెడ్ డెమొక్రటిక్ ఫ్రంట్ (యూడీఎఫ్), బీజేపీ మధ్య త్రిముఖ పోరు జరుగుతోంది. రహస్య పొత్తులు, ఓట్ల చీలిక, క్రాస్ ఓటింగ్ గురించి అన్ని పార్టీల నేతల మధ్య వాగ్యుద్ధం జరుగుతోంది. ఇక ఇదే సమయంలో అత్యంత జనాకర్షక ఎన్నికల మేనిఫెస్టోల తయారీకి రాజకీయ పక్షాలు ముమ్మర కసరత్తు చేస్తున్నాయి. అందువల్లే ఇప్పటిదాకా మేనిఫెస్టోలను విడుదల చేయలేదని తెలుస్తోంది.

**సీపీఎం సీజేపీగా మారిపోయింది : రాహుల్**

తాజాగా కేరళ ఎన్నికల ప్రచారంలో కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ, ఆ పార్టీ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే చేసిన సంచలన వ్యాఖ్యలు రాజకీయ వేడిని మరింత పెంచాయి. కాంగ్రెస్ సారథ్యంలోని యూడీఎఫ్ కూటమిని బలహీనపర్చేందుకు సీపీఎం నేతృత్వంలోని ఎల్‌డీఎఫ్ కూటమి, బీజేపీతో రహస్య డీల్‌ను కుదుర్చుకుందని రాహుల్ ఆరోపించారు. ఇప్పుడు సీపీఎం పార్టీ కాస్తా కమ్యూనిస్ట్ జనతా పార్టీ (సీజేపీ)గా మారిపోయిందని ఆయన విమర్శించారు. కేంద్ర దర్యాప్తు సంస్థల నుంచి కేరళ ముఖ్యమంత్రి పినరయి విజయన్‌ను ప్రధానమంత్రి నరేంద్ర మోదీయే కాపాడుతున్నారని రాహుల్ అన్నారు. కాంగ్రెస్ చీఫ్ మల్లికార్జున ఖర్గే కూడా కేరళ వేదికగా ఈ వ్యాఖ్యలనే చేశారు.

**క్రాస్ ఓటింగ్‌కు సీపీఎం, బీజేపీ కసరత్తు**

రాహుల్ గాంధీ వ్యాఖ్యలను కాంగ్రెస్ నేతలు కే మురళీధరన్, వీడీ సతీశన్ సమర్థించారు. త్రిస్సూర్, వడకర వంటి కీలకమైన అసెంబ్లీ స్థానాలలో సీపీఎం, బీజేపీల మధ్య క్రాస్ ఓటింగ్ జరిగేందుకు క్షేత్రస్థాయిలో వ్యూహాత్మక ఏర్పాట్లను చేస్తున్నారని వారు ఆరోపించారు. కాసరగోడ్, మంజేశ్వరం, పాలక్కడ్, రణ్ని, కొణ్ని వంటి అసెంబ్లీ స్థానాల్లోనూ ఇదే విధమైన ఏర్పాట్లు జరుగుతున్నాయని పేర్కొన్నారు. కాంగ్రెస్, యూడీఎఫ్ కూటమి అభ్యర్థులను ఓడించేందుకు బీజేపీ, సీపీఎం కుమ్మక్కు అయ్యాయని కే మురళీధరన్, వీడీ సతీశన్ ధ్వజమెత్తారు.

**మైనారిటీ ఓట్లను చీల్చేందుకు సీపీఎం ప్లాన్**

కేరళలోని ఎల్‌డీఎఫ్ కూటమి ప్రభుత్వంపై తీవ్ర ప్రజా వ్యతిరేకత ఉందని కాంగ్రెస్, యూడీఎఫ్ కూటమిలోని ఇతర పార్టీలు విమర్శిస్తున్నాయి. పదేళ్ల పాటు రాష్ట్రాన్ని పాలించిన ఎల్‌డీఎఫ్‌కు మరోసారి ప్రజలు ఛాన్స్ ఇవ్వరని ఆ పార్టీలు అంటున్నాయి. కేరళ అసెంబ్లీలో 140 సీట్లు ఉండగా, ఈసారి యూడీఎఫ్ కూటమికి 100కుపైగా సీట్లు వస్తాయని యూడీఎఫ్ వర్గాలు విశ్వాసాన్ని వ్యక్తం చేస్తున్నాయి. అయితే యూడీఎఫ్‌కు కీలకమైన మైనారిటీ ఓట్లను చీల్చి, పరోక్షంగా బీజేపీ అభ్యర్థులకు సహాయపడేందుకే సీపీఎం కుట్ర చేస్తోందని కాంగ్రెస్ నేతలు ఆరోపిస్తున్నారు. ఇందుకోసమే కొన్ని అసెంబ్లీ స్థానాల్లో ఉద్దేశపూర్వకంగానే స్వతంత్ర అభ్యర్థులను సీపీఎం బరిలోకి దింపిందని వారు అంటున్నారు.

**కాంగ్రెస్-ముస్లిం లీగ్-బీజేపీ కలిసి పనిచేస్తాయ్ : సీఎం విజయన్**

యూడీఎఫ్ కూటమి, కాంగ్రెస్ ఆరోపణలను సీఎం పినరయి విజయన్ ఒక బహిరంగ సభ వేదికగా ఖండించారు. అవన్నీ నిరాధారమైన రాజకీయ ప్రేరేపిత ఆరోపణలు అని ఆయన స్పష్టం చేశారు. కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌తో తన సమావేశం పూర్తిగా పరిపాలనాపరమైందని తేల్చి చెప్పారు. కాంగ్రెస్-ముస్లిం లీగ్-బీజేపీ ఈ ఎన్నికల్లో కలిసి పనిచేసే అవకాశాలు ఉన్నాయని విజయన్ కౌంటర్ ఇచ్చారు. సీపీఎంను అడ్డుకునేందుకు ఆ మూడు పార్టీలు ఎంతకైనా తెగిస్తాయని మండిపడ్డారు. గతంలోనూ రహస్యంగా కాంగ్రెస్-ముస్లిం లీగ్-బీజేపీ కలిసి పనిచేశాయని ఆరోపించారు. కాంగ్రెస్, యూడీఎఫ్ కూటమి ఓటమి భయంతోనే తప్పుడు ఆరోపణలు చేస్తున్నాయని సీపీఎం నేత, మాజీ ఆర్థిక మంత్రి టి.ఎం.థామస్ ఐజాక్ తెలిపారు. మళ్లీ ఎల్‌డీఎఫ్ కూటమి గెలుపు ఖాయమన్నారు.

**నాడు బీఆర్‌ఎస్‌పై నేడు ఎల్‌డీఎఫ్‌పై బీ టీమ్ ముద్ర : బీజేపీ**

మైనారిటీల ఓట్లను ఏకీకృతం చేయడానికి యూడీఎఫ్ కూటమి, ఎల్‌డీఎఫ్ కూటమి యత్నిస్తున్నాయని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రాజీవ్ చంద్రశేఖర్ అన్నారు. ఆ రెండు కూటములు రాజకీయ ప్రేరేపిత ఉద్దేశంతో తప్పుడు ఆరోపణలను చేస్తున్నాయని ఆయన పేర్కొన్నారు. ఆ ఆరోపణల్లో అస్సలు వాస్తవాలు లేవన్నారు. దేశంలోని చాలా రాష్ట్రాల్లో కాంగ్రెస్, సీపీఎం పార్టీల మధ్య పొత్తులు కుదిరిన విషయం అందరికీ తెలుసని రాజీవ్ చంద్రశేఖర్ చెప్పారు. గత తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో అప్పటి అధికార బీఆర్‌ఎస్ పార్టీని బీజేపీకి బీ టీమ్‌గా కాంగ్రెస్ చిత్రీకరించిందన్నారు. ఇప్పుడు కేరళలోని ఎల్‌డీఎఫ్ కూటమిని కూడా అదే విధంగా కాంగ్రెస్ పార్టీ లక్ష్యంగా చేసుకుంటోందని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. తెలంగాణలో అమలుచేసిన ఎన్నికల వ్యూహాన్నే కేరళలోనూ వర్తింపజేసే యత్నాల్లో హస్తం పార్టీ ఉందన్నారు.

**సీపీఎం, బీజేపీ మధ్య అవగాహన కుదిరి ఉండొచ్చు, కానీ**

"కేరళలోని కొన్ని అసెంబ్లీ స్థానాల్లో రాజకీయ పార్టీల మధ్య అవగాహనలు కుదిరినా కుదరొచ్చు. స్థానిక పరిస్థితులను బట్టి, అభ్యర్థులను బట్టి అందుకు అవకాశాలు ఉంటాయి. ఈక్రమంలోనే కొన్ని స్థానాల్లో సీపీఎం, బీజేపీ మధ్య అవగాహన కుదిరి ఉండొచ్చు. కానీ రాష్ట్రవ్యాప్తంగా అన్ని స్థానాల్లో క్షేత్రస్థాయిలో ఇదే ఫార్ములాను అమలు చేయడం ఇప్పటికిప్పుడు సాధ్యపడదు. ప్రస్తుతం రాష్ట్రంలో అధికారంలో ఉన్న ఎల్‌డీఎఫ్ కూటమిపై ప్రజా వ్యతిరేకత స్పష్టంగా కనిపిస్తోంది. ఈ అవకాశాన్ని అందిపుచ్చుకునేందుకు యూడీఎఫ్, బీజేపీ సర్వశక్తులను ఒడ్డుతున్నాయి. దీంతో ఈ ఎన్నికల్లో హోరాహోరీ పోరు జరుగుతోంది" అని కాసరగోడ్‌లోని సెంట్రల్ యూనివర్సిటీ మాజీ వైస్ ఛాన్సలర్, ఎన్నికల విశ్లేషకుడు డాక్టర్ జి.గోపకుమార్ పేర్కొన్నారు.

**ఎన్నికల మేనిఫెస్టోలపైనే పూర్తి ఫోకస్**

మరోవైపు అన్ని రాజకీయ పార్టీలు తమ ఎన్నికల మేనిఫెస్టోల తయారీపై పూర్తి ఫోకస్ పెట్టాయి. రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజలను ఆకర్షించే హామీలతో జనరంజక మేనిఫెస్టోలను విడుదల చేయాలనే పట్టుదలతో పార్టీలు ఉన్నాయి. అందుకే ఇప్పటిదాకా మేనిఫెస్టోలను విడుదల చేయలేదని తెలుస్తోంది. పార్టీ శ్రేణులు, కుల సంఘాలు, ప్రజా సంఘాలు, కార్మిక సంఘాలు, మహిళా సంఘాలు, ఉద్యోగ సంఘాల నుంచి సేకరించిన సలహాలు, సూచనల ప్రాతిపదికన మేనిఫెస్టోల తయారీకి కసరత్తు జరుగుతోంది.

## రాహుల్ గాంధీకి ప్రాంతీయ నాయకుడికి ఉన్నంత అవగాహన కూడా లేదు

కేరళలో అసెంబ్లీ ఎన్నికల సమయం దగ్గరపడుతోంది. ఈ క్రమంలో అధికార విపక్షాల మధ్య మాటల యుద్ధం ముదురుతోంది. తాజాగా కేరళ ముఖ్యమంత్రి పినరయి విజయన్? కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీపై తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. రాహుల్? గాంధీ జాతీయ నాయకుడు అయినప్పటికీ, లోకల్ లీడర్?కు ఉన్నంత అవగాహన కూడాలేదని విమర్శలు గుప్పించారు. గత అనుభవాల నుంచి నేర్చుకోవడానికి ఆయన సిద్ధంగా లేరని ఎద్దేవా చేశారు. అంతేకాదు, రాహుల్ ఆయన పార్టీ బీజేపీకి బీ టీమ్?గా వ్యవహరిస్తోందని ఆరోపించారు. కోతమంగళంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన ఈ మేరకు వ్యాఖ్యానించారు. "వాస్తవం ఏమిటంటే, రాహుల్ గాంధీ ఓ జాతీయ నాయకుడు. అయినప్పటికీ ప్రాంతీయ నాయకుడికి ఉన్నంత అవగాహన కూడా ఆయనకు లేదు. అంతేకాదు, ఆయన ఏ విషయాన్ని ఆయన లోతుగా తెలుసుకునే ప్రయత్నం చేయరు. ఇలాంటి లక్షణాలు రాజకీయ నాయకుడికి తగవు. కాంగ్రెస్ వంటి పెద్ద పార్టీకి చెందిన ముఖ్య నాయకుడిలో ఇలాంటి దిగజారుడు కనిపించడం ఆశ్చర్యకరం"

**రాహుల్ వ్యాఖ్యలకు గట్టి కౌంటర్ ఇచ్చిన విజయన్**

ఇటీవల కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ, దేశవ్యాప్తంగా ప్రతిపక్ష నేతలపై కేసులు నమోదు చేస్తూ కేంద్ర సంస్థలు ఒత్తిడి తెస్తున్నాయని ఆరోపించారు. అయితే, కేరళలో ఉన్న అవినీతి కేసుల్లో పినరయి విజయన్‌పై ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం, ఎల్‌డీఎఫ్, బీజేపీ మధ్య కుమ్మక్కు ఉన్నదనే అనుమానాలకు దారితీస్తోందని ఆయన వ్యాఖ్యానించారు. అయితే, రాహుల్ గాంధీ వ్యాఖ్యలకు పినరయి విజయన్ గట్టి కౌంటర్ ఇచ్చారు.

**'కేజ్రీవాల్ విడుదల కాంగ్రెస్, బీజేపీకి గట్టి దెబ్బ'**

వీటితో పాటు మరిన్ని విషయాల గురించి కూడా ముఖ్యమంత్రి విజయన్? ప్రస్తావించారు. ఈ సందర్భంగా దిల్లీ మద్యం అవినీతి కేసును ఆయన ఉదహరించారు. దిల్లీ లిక్కర్ కుంభకోణం కేసులో ఆమ్ ఆద్మీ పార్టీ నేత అరవింద్ కేజ్రీవాల్?ను అరెస్ట్ చేయాలని కాంగ్రెస్? కోరిందని ఆయన? గుర్తు చేశారు. కానీ, ఆ తర్వాత కేజ్రీవాల్ నిర్దోషిగా విడుదలయ్యారని, అది కాంగ్రెస్, బీజేపీ రెండింటికీ గట్టి దెబ్బ అని విజయన్? వ్యాఖ్యానించారు.

**'కాంగ్రెస్ వల్లే దిల్లీలో బీజేపీ గెలిచింది'**

దిల్లీలో బీజేపీని గద్దె దించడానికి కాంగ్రెస్, ఆమ్ ఆద్మీ పార్టీతో కలిసి పనిచేయకుండా వ్యతిరేకంగా పోటీ చేయడం వల్లే బీజేపీ విజయం సాధించిందని విజయన్ ఆరోపించారు. ఇదే పరిస్థితి హరియాణా, బిహార్ రాష్ట్రాల్లో కూడా కనిపించిందని, అక్కడ కూడా కాంగ్రెస్ బీజేపీ వ్యతిరేక కూటమిని బలపరుచుకోలేకపోవడం వల్లే బీజేపీ గెలిచిందని ఆయన పేర్కొన్నారు. ఈ పరిణామాలన్నింటిని గమనిస్తే బీజేపీ గెలుపునకు కాంగ్రెస్ పార్టీ సహకరిస్తోందని, దాని భాగస్వామిగా వ్యవహరిస్తోందని అభిప్రాయపడ్డారు.

**'కాంగ్రెస్, బీజేపీ రెండింటిది ఒకే విధమైన ఆలోచనా ధోరణి'**

కేరళలో ఎల్‌డీఎఫ్‌ను ఓడించేందుకు దశాబ్దాలుగా బీజేపీతో పొత్తులో ఉన్నది కాంగ్రెసేనని విజయన్? అన్నారు. కేరళలో అధికారం సాధించడం కోసం గతంలో కాంగ్రెస్ ఆర్‌ఎస్‌ఎస్?తో, ఆ తర్వాత జనసంఘ్?తో, ఇప్పుడు బీజేపీతో పొత్తు పెట్టుకుంటోందని ?ఆరోపించారు. ఈఎంఎస్ నంబూద్రిపాద్? కాలం నుంచి ఈ విధానం కొనసాగుతోందని తెలిపారు. కాంగ్రెస్, బీజేపీ రెండింటికీ ఒకే విధమైన ఆలోచనా ధోరణి ఉందని వ్యాఖ్యానించారు.

**'ఓటమి భయంతో చేస్తున్న ఆరోపణలు ముందస్తు బెయిల్ లాంటివి'**

ఇదిలా ఉండగా, ఇటీవల యూడీఎఫ్ ఎన్నికల కార్యక్రమంలో రాహుల్ గాంధీ, కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే కీలక వ్యాఖ్యలు చేశారు. సీపీఎం-బీజేపీ మధ్య రహస్య ఒప్పందం ఉందని ఆరోపించారు. అయితే, వాటికి కూడా విజయన్ ఘాటుగా స్పందించారు. వారు చేసిన ఆరోపణలు రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమి భయంతో చేస్తున్న ముందస్తు బెయిల్ లాంటివని విమర్శించారు. కాగా, 140 అసెంబ్లీ స్థానాలు ఉన్న కేరళలో ఏప్రిల్ 9న ఒకే దశలో ఎన్నికలు జరగనున్నాయి. కౌంటింగ్ మే 4న నిర్వహించనున్నట్లు అధికారులు ఇదివరకే పేర్కొన్నారు.

# మహిళా కోటాలో సవరణలకు అంత తొందరెందుకు?



మహిళా రిజర్వేషన్ కోటా (నారీ శక్తి వందన్ అధినియం) చట్టంలో సవరణలు చేసేందుకు కేంద్ర ప్రభుత్వం ఎందుకంత తొందరపడుతోందని కాంగ్రెస్ చీఫ్ మల్లికార్జున ఖర్గే ప్రశ్నించారు. ఏప్రిల్‌లో అసెంబ్లీ ఎన్నికలు పూర్తయ్యాక దీనిపై చర్చించేందుకు అఖిలపక్ష సమావేశాన్ని నిర్వహించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈమేరకు పార్లమెంటరీ వ్యవహారాల శాఖ మంత్రి కిరణ్ రిజిజుకు ఖర్గే గురువారం ఒక లేఖ శారు. నారీ శక్తి వందన్ అధినియం చట్టంలో చేయనున్న సవరణలపై చర్చించేందుకు సమావేశం కావాలని కోరుతూ ప్రభుత్వం పంపిన లేఖ తనకు గురువారమే (మార్చి 26) అందిందని ఖర్గే తెలిపారు. దీనిపై కూలంకషమైన చర్చ కోసం ఏప్రిల్ 29 తర్వాత అఖిలపక్ష సమావేశాన్ని నిర్వహించమని సూచిస్తూ మార్చి 24నే విపక్ష పార్టీలు కేంద్రానికి ఒక లేఖను రాశాయని ఆయన గుర్తుచేశారు.

**ఇప్పుడు ఎన్నికల ప్రచారంలో బిజీగా ఉన్నాం**

"మహిళా రిజర్వేషన్ కోటాకు సంబంధించిన నారీ శక్తి వందన్ అధినియం అనేది ఒక రాజ్యాంగ సవరణ చట్టం. దానిలో మరిన్ని సవరణలు చేసేందుకు కేంద్ర ప్రభుత్వం ఇంతగా ఎందుకు తొందరపడుతోందో నాకైతే అర్థం కావడం లేదు. వాస్తవానికి ఈ చట్టానికి 30 నెలల క్రితమే పార్లమెంటు ఆమోదం లభించింది. నారీ శక్తి వందన్ అధినియం చట్టంలోని నిబంధనలు, అమలు ప్రణాళికపై చర్చించేందుకు వీలైనంత త్వరగా అఖిలపక్ష సమావేశాన్ని నిర్వహించాలని కోరుతూ నేను 2026 మార్చి 16నే లేఖను రాశాను. ప్రభుత్వం నచ్చిన తేదీని సూచిస్తే, సమావేశం అవుదామని ఆనాడు చెప్పాను. ప్రస్తుతానికి విపక్ష పార్టీలన్నీ అసెంబ్లీ ఎన్నికల ప్రచారంలో బిజీగా ఉన్నాయి. అందుకే ఎన్నికల ప్రచారం ముగిశాక, ఈ అంశంపై అఖిలపక్ష సమావేశాన్ని నిర్వహించాలని మేం కేంద్ర ప్రభుత్వాన్ని కోరాం" అని కాంగ్రెస్ చీఫ్ ఖర్గే పేర్కొన్నారు.

**నారీ శక్తి చట్టం అమలు తేదీని మార్చకూడదు**

"నారీ శక్తి వందన్ అధినియం చట్టం -2023ను 2029 లోక్‌సభ ఎన్నికల నుంచి అమల్లోకి తేవాల్సి ఉంది. దానిలో కేంద్ర ప్రభుత్వం చేయాలని భావిస్తున్న మరిన్ని సవరణల వల్ల, చట్టం అమలు తేదీపై ప్రభావం పడకూడదు. 2023 సెప్టెంబరు 21న ఈ చట్టంపై రాజ్యసభలో జరిగిన చర్చలో నేను మాట్లాడాను. వెంటనే ఈ చట్టాన్ని అమల్లోకి తేవాలని డిమాండ్ చేశాను. కానీ కేంద్ర ప్రభుత్వం నా డిమాండ్‌తో ఏకీభవించలేదు" అని ఖర్గే తెలిపారు. ఇక ఖర్గే రాసిన లేఖపై తృణమూల్ కాంగ్రెస్ మినహా పలు విపక్ష పార్టీలు సంతకాలు చేశాయి.

**నియోజకవర్గాల పునర్విభజనకు ముందే అమల్లోకి ?**

నారీ శక్తి వందన్ అధినియం చట్టం -2023లో చేయనున్న సవరణలపై చర్చించేందుకు అఖిలపక్ష భేటీని ఏర్పాటు చేయాలంటూ ఇతర విపక్ష పార్టీలు కూడా కేంద్ర మంత్రి రిజిజుకు లేఖలు రాశాయి. ఆ పార్టీలు కూడా ఏప్రిల్‌లో జరగనున్న అసెంబ్లీ ఎన్నికల తర్వాతే సమావేశాన్ని నిర్వహించాలని కోరాయి. నారీ శక్తి వందన్ అధినియం చట్టం 2023 సెప్టెంబరులో పార్లమెంటు ఆమోదాన్ని పొందింది. దీన్ని అధికారికంగా '106వ రాజ్యాంగ సవరణ చట్టం' అని పిలుస్తారు. దేశంలోని లోక్‌సభ, అసెంబ్లీ నియోజకవర్గాల పునర్విభజన ప్రక్రియ పూర్తి కావడానికి ముందే ఈ చట్టాన్ని అమల్లోకి తేవాలనే ప్రణాళికతో కేంద్ర ప్రభుత్వం ఉందని తెలుస్తోంది. దీనికోసమే వీలైనంత త్వరగా అందులో మరిన్ని సవరణలు చేయాలని భావిస్తున్నట్లు సమాచారం.

**15 రోజుల్లోగా రెండు రోజుల ప్రత్యేక సెషన్**

అంతకుముందు బుధవారం రోజు నారీ శక్తి వందన్ అధినియం చట్టంపై కాంగ్రెస్ పార్టీ కీలక వ్యాఖ్యలు చేసింది. ప్రధాని మోదీ యూటర్న్‌లు తీసుకోవడంలో ఉస్తాద్ అని, నారీ శక్తి చట్టం అమలు విషయంలోనూ ఆయన యూటర్న్ తీసుకోబోతున్నారని విమర్శించింది. నియోజకవర్గాల పునర్విభజన, జనగణన ప్రక్రియలు పూర్తి కాకముందే ఈ చట్టాన్ని అమల్లోకి తెచ్చే ప్లాన్‌లో మోదీ సర్కారు ఉందని పేర్కొంది. వచ్చే 15 రోజుల్లోగా రెండు రోజుల ప్రత్యేక పార్లమెంటు సెషన్‌ను నిర్వహించి ఈమేరకు నారీశక్తి చట్టానికి సవరణలు చేయాలని కేంద్ర ప్రభుత్వం భావిస్తోందని కాంగ్రెస్ తెలిపింది.

## దౌత్యంలో మోదీ ప్రభుత్వం ఘోర వైఫల్యం



పశ్చిమాసియా యుద్ధంలో మధ్యవర్తిగా పాకిస్థాన్ వ్యవహరిస్తోందనే అంశం ప్రాంతీయ దౌత్యంలో మోదీ ప్రభుత్వ వైఫల్యాన్ని సూచిస్తుందని కాంగ్రెస్ సీనియర్ నేత జైరాం రమేశ్ విమర్శించారు. ఈవిషయంలో భారత్ తత్తరపాటును కనిపించకుండా కవర్ చేసే ప్రయత్నాన్ని విదేశాంగ మంత్రి జైశంకర్ చేస్తున్నారని ఆరోపించారు. ఈమేరకు ఆయన ఒక ట్వీట్ చేశారు. సీమాంతర ఉగ్రవాదం, అణ్వస్త్ర విస్తరణ, సామాన్య ప్రజలపై దాడులు చేసిన దుష్ట చరిత్ర కలిగిన పాక్ లాంటి దేశాన్ని మధ్యవర్తిత్వ పాత్రకు పరిశీలించడం అత్యంత దారుణమని జైరాం రమేశ్ వ్యాఖ్యానించారు. "పశ్చిమాసియా యుద్ధాన్ని ముగించే చర్చలకు మధ్యవర్తిగా పాకిస్థాన్‌ను పరిగణించడం నిజంగా దారుణం. అది నాలుగు దశాబ్దాలకుపైగా భారతదేశంలో, ఇతర దేశాలలో ఉగ్రవాదాన్ని నడిపించిన దేశం. ఒసామా బిన్ లాడెన్ లాంటి భయంకరమైన ఉగ్రవాదులకు పాక్ ఆశ్రయం ఇచ్చింది. ఇతర దేశాలకు అణ్వస్త్ర టెక్నాలజీని అందించడానికి పాక్‌లోని ఏక్యూ ఖాన్ నెట్‌వర్క్ ప్రయత్నాలు చేసింది. దీని గురించి స్పష్టమైన ఆధారాలు ఉన్నాయి. పాక్ మాజీ అధ్యక్షుడు ముషారఫ్ ఈవిషయాన్ని బహిరంగంగానే అంగీకరించారు. ఈవిధంగా అణ్వస్త్ర వ్యాప్తి నిరోధక చట్టాలను పాక్ ఘోరంగా ఉల్లంఘించింది. అఫ్గానిస్థాన్‌లోని ఆస్పత్రులు, పౌర సౌకర్యాలపై పాక్ బాంబు దాడులు చేసింది. బెలూచిస్తాన్, ఖైబర్ పఖ్తూన్‌ఖ్వాలో సొంత పౌరులపైనే పాక్ ఎటాక్స్ చేసింది. వివిధ ప్రావిన్సులలో మతపరమైన మైనారిటీలపై దాడులు చేసింది. అలాంటి పాక్‌కు దౌత్యపరమైన వ్యవహారాల్లో స్థానం ఉండకూడదు" అని ట్వీట్‌లో కాంగ్రెస్ సీనియర్ నేత జైరాం రమేశ్ రాసుకొచ్చారు.

**మోదీ దౌత్యంలో ఆర్భాటమే తప్ప, ప్రభావం లేదు**

"పశ్చిమాసియా యుద్ధంలో మధ్యవర్తిత్వ పాత్ర కోసం పాక్‌ను పరిగణనలోకి తీసుకోవడం అనేది ప్రధానమంత్రి నరేంద్ర మోదీ దౌత్యంపై ప్రతికూల ప్రభావాన్ని చూపుతుంది. మోదీ కౌగిలింతల దౌత్యం(హగ్లోమసీ) ఆర్భాటంగా ఉందే తప్ప, ప్రభావవంతంగా లేదు. భారత ప్రధాని సాహసోపేతంగా స్వేచ్ఛాయుత నిర్ణయాలను తీసుకోలేకపోతున్నారనే ఆరోపణ ఉంది. తనను తాను విశ్వగురువుగా చెప్పుకునే ప్రధాని మోదీ వైఫల్యం వల్లే చీలిపోయిన పాక్ లాంటి దేశానికి బ్రోకర్‌గా మారే అవకాశం దక్కింది. 26/11 అనంతర కాలంలో మన్మోహన్ సింగ్ హయాంలో పాక్ అంతర్జాతీయంగా ఏకాకిగా ఉండేది. అయితే 2025 ఏప్రిల్ 22న పహల్గామ్ ఉగ్రదాడి జరగడానికి ముందు పాక్ సైన్యాధిపతి ఆసిమ్ మునీర్ రెచ్చగొట్టే వ్యాఖ్యలను చేసినా, పాక్‌ను భారతదేశం ఏకాకి చేయలేకపోయింది. దీనివల్లే ఆనాడు ఆసిమ్ మునీర్ వ్యాఖ్యలు అంతర్జాతీయంగా ప్రాముఖ్యతను సంతరించుకున్నాయి. ఆపరేషన్ సిందూర్ ముగిసిన (2025 మే 10) తర్వాతే అమెరికా అధ్యక్షుడు ట్రంప్‌కు ఇష్టమైన వ్యక్తిగా ఆసిమ్ మునీర్ మారారు" అని కాంగ్రెస్ సీనియర్ నేత జైరాం రమేశ్ పేర్కొన్నారు.

**భారత్ సమతూకమైన విదేశాంగ విధానం**

రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ అధ్యక్షతన బుధవారం అఖిలపక్ష సమావేశం జరిగిన నేపథ్యంలో కాంగ్రెస్ సీనియర్ నేత జైరాం రమేశ్ ఈ విమర్శలు చేశారు. పశ్చిమాసియా సైనిక ఉద్రిక్తతల విషయంలో భారత్ సమతూకమైన విదేశాంగ విధానంతోనే ముందుకు సాగుతుందని ఆ సమావేశంలో ప్రతిపక్ష నేతలకు కేంద్ర ప్రభుత్వం హామీ ఇచ్చింది. ఈ సమావేశంలో విదేశాంగ శాఖ కార్యదర్శి విక్రమ్ మిస్రీ, విదేశాంగ మంత్రి జైశంకర్, పెట్రోలియం శాఖ మంత్రి హర్దీప్ సింగ్ పురి మాట్లాడుతూ ఇంధన భద్రత, నౌకాయానం, విదేశాల్లో ఉన్న భారత పౌరుల భద్రతపై వివరించారు. పశ్చిమాసియా ప్రాంతంలోని అన్ని పక్షాలతో భారత్ దౌత్య సంబంధాలను కొనసాగిస్తోందని, సప్లై చైన్‌లను తెరిచి ఉంచుతోందని చెప్పారు. ఈ సమావేశంలో కాంగ్రెస్‌కు చెందిన ముకుల్ వాస్నిక్, తారిఖ్ అన్వర్, సమాజ్‌వాదీ పార్టీకి చెందిన ధర్మేంద్ర యాదవ్, జావేద్ అలీ, సీపీఐ(ఎం)కు చెందిన జాన్ బ్రిట్టాస్, డీఎంకేకు చెందిన పి. విల్సన్, ఆప్‌కు చెందిన సంజయ్ సింగ్ సహా పలువురు ప్రతిపక్ష నాయకులు హాజరయ్యారు. అయితే, తృణమూల్ కాంగ్రెస్ నాయకులు పాల్గొనలేదు.

# పెట్రో వాత షురూ!



మధ్యప్రాచ్యంలో ఇరాన్ యుద్ధం కారణంగా అంతర్జాతీయంగా చమురు సంక్షోభం ఏర్పడింది. ముడిచమురు ధరలు భారీగా పెరిగాయి. అంతేకాదు పెట్రోలు, డీజిల్ సరఫరాలో అంతరాయాలు వస్తాయనే ఆందోళనతో, వినియోగదారుల ప్యానిక్ కొనుగోళ్లతో దేశంలో పెట్రోలు బంకుల వద్ద రద్దీ ఏర్పడింది. మరోవైపు దేశానికి సరిపడా ఇంధన నిల్వలున్నాయని, ఆందోళన అవసరం లేదని కేంద్రం పదే పదే స్పష్టతనిస్తోంది. ఈ నేపథ్యంలో అతిపెద్ద ఇంధన విక్రయ సంస్థ పెట్రోల్, డీజిల్ ధరలను పెంచడం వినియోగదారులకు షాకిచ్చింది. మనీ కంట్రోల్ నివేదిక ప్రకారం భారతదేశపు అతిపెద్ద ప్రైవేట్ ఇంధన విక్రయ సంస్థ నయారా ఎనర్జీ పెట్రోల్, డీజిల్ ధరలను పెంచుతూ నిర్ణయం తీసుకుంది, పెట్రోల్‌పై లీటరుకు రూ.5 పెంచింది. అలాగే డీజిల్‌పై లీటరుకు రూ.3 పెంచేసింది. భారతదేశంలోని 1,02,075 పెట్రోల్ పంపులలో 6,967 పంపులను నిర్వహిస్తున్న నయారా ఎనర్జీ, పెరిగిన ముడిసరుకు ఖర్చులలో కొంత భాగాన్ని వినియోగ దారులపై మోపాలని నిర్ణయించింది. ఈ పెంపు నయారా బంకుల్లో మాత్రమే. నేటి నుండి పెరిగిన ధరలు అమలులోకి వస్తాయి. మరోవైపు పెట్రోల్, డీజిల్ అనేవి నియంత్రణ లేని వస్తువులని, వాటి ధరలను ఆయిల్ మార్కెటింగ్ కంపెనీలు స్వతంత్రంగా నిర్ణయిస్తాయని ప్రభుత్వం స్పష్టం చేసింది. నయారా వంటి ప్రైవేట్ సంస్థలకు అటువంటి రాయితీలు ఉండవు గనుక పెరిగిన ఖర్చుల భారాన్ని వినియోగదారులపై వేయక తప్పలేదని సంస్థ వర్గాలు తెలిపాయి. కాగా ఫిబ్రవరి 28న ఇరాన్‌పై అమెరికా-ఇజ్రాయెల్ దాడుల తర్వాత అంతర్జాతీయ చమురు ధరలు దాదాపు 50% పెరిగాయి. ఒక దశలో ముడిచమురు ధర బ్యారెల్‌కు 119 డాలర్లకు చేరుకుంది. దేశంలోని 90శాతం మార్కెట్‌ను నియంత్రించే ప్రభుత్వ రంగ సంస్థలు (×ూజ, దీూజూ, న్రూజూ))ఇప్పటికీ సాధారణ పెట్రోల్, డీజిల్ ధరలను పెంచలేదు.అయితే, గత వారం ఇవి కూడా ప్రీమియం పెట్రోల్ ధరను లీటరుకు రూ.2, పారిశ్రామిక అవసరాల కోసం వాడే బల్క్ డీజిల్ ధరను లీటరుకు సుమారు రూ.22 పెంచాయి.

# సౌత్ రాష్ట్రాల మధ్య సమన్వయం సాధ్యమేనా




**హైదరాబాద్ :** నియోజకవర్గాల పునర్విభజన , సీట్ల పెంపు అంశం ఇప్పుడు దేశవ్యాప్తంగా, ముఖ్యంగా దక్షిణాది రాష్ట్రాల్లో పెను సంచలనానికి కేంద్ర బిందువుగా మారింది. జనాభా ప్రాతిపదికన సీట్ల సంఖ్యను పెంచితే, జనాభా నియంత్రణను సమర్థవంతంగా అమలు చేసిన దక్షిణాది రాష్ట్రాలకు అన్యాయం జరుగుతుందనే వాదనను తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బలంగా వినిపిస్తున్నారు. దక్షిణాది రాష్ట్రాలన్నీ ఏకతాటిపైకి వచ్చి పోరాడాలని పిలుపునివ్వడం ఇప్పుడు జాతీయ రాజకీయాల్లో చర్చనీయాంశమైంది. అయితే, ఈ విషయంలో కాంగ్రెస్ అధిష్టానం ఇంకా అధికారికంగా ఎటువంటి స్పష్టమైన పాలసీని ప్రకటించలేదు. కాంగ్రెస్ పార్టీకి ఇది కత్తి మీద సాము లాంటి వ్యవహారం. ఒకవేళ దక్షిణాదికి అన్యాయం జరుగుతోంది అని కాంగ్రెస్ గట్టిగా ఉద్యమిస్తే, అది ఉత్తరాది రాష్ట్రాల్లోని ఓటర్లను కించపరిచినట్లు అవుతుందనే భయం జాతీయ నాయకత్వంలో ఉంది. ఉత్తర ప్రదేశ్, బీహార్ వంటి రాష్ట్రాల్లో జనాభా ఎక్కువగా ఉన్నందున అక్కడ సీట్లు భారీగా పెరుగుతాయి. ఆ రాష్ట్రాల్లో కూడా పాగా వేయాలని చూస్తున్న కాంగ్రెస్‌కు, రేవంత్ రెడ్డి వ్యాఖ్యలు కొంత ఇబ్బందికరంగా మారే అవకాశం ఉంది. జాతీయ పార్టీగా దేశమంతటా ఒకే విధానాన్ని అనుసరించాల్సి ఉండటంతో, అధిష్టానం ఆచితూచి వ్యవహరిస్తోంది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ధోరణి చూస్తుంటే, ఆయన జాతీయ రాజకీయాల కంటే తెలంగాణ, దక్షిణాది ప్రయోజనాలకే పెద్దపీట వేస్తున్నట్లు కనిపిస్తోంది. జాతీయ నాయకత్వం ఆలోచనలతో సంబంధం లేకుండా, క్షేత్రస్థాయిలో ప్రజల సెంటిమెంటును పట్టుకోవడంలో ఆయన సిద్ధహస్తుడు. దక్షిణాది రాష్ట్రాలకు సీట్ల కేటాయింపులో నష్టం జరిగితే, అది నిధుల కేటాయింపు, రాజకీయ ప్రాతినిధ్యంపై తీవ్ర ప్రభావం చూపుతుందని ఆయన భావిస్తున్నారు. అందుకే, పార్టీ లైన్ కంటే ప్రాంతీయ ప్రయోజనాలకే ఆయన ప్రాధాన్యత ఇస్తున్నట్లు విశ్లేషకులు భావిస్తున్నారు. నియోజకవర్గాల పునర్విభజన అనేది రాజ్యాంగబద్ధమైన ప్రక్రియ. 50 శాతం సీట్లు పెంచాలనే ప్రతిపాదన అన్ని రాష్ట్రాలకూ వర్తిస్తుంది కాబట్టి, దీన్ని కేవలం ఒక ప్రాంతానికి అన్యాయంగా చూడలేమని కొందరు నిపుణులు వాదిస్తున్నారు. అయితే, దక్షిణాది రాష్ట్రాలు కుటుంబ నియంత్రణను పాటించి అభివృద్ధి పథంలో దూసుకుపోతుంటే, జనాభా పెంచుకున్న రాష్ట్రాలకు ఎక్కువ సీట్లు ఇవ్వడం అనేది మంచి పని చేసిన వారికి శిక్ష వేయడమే అనే వాదనలోనూ పస ఉంది. ఈ క్లిష్టమైన సమస్యను నిపుణులు, మేధావులు లోతుగా విశ్లేషించాల్సిన అవసరం కనిపిస్తోంది. దేశవ్యాప్త ప్రభావం చూపే ఇటువంటి సున్నితమైన అంశాలపై ఒక ముఖ్యమంత్రి స్థాయి వ్యక్తి బహిరంగంగా ఉద్యమానికి పిలుపునివ్వడం సామాన్యమైన విషయం కాదు. ఇది భవిష్యత్తులో కేంద్ర-రాష్ట్ర సంబంధాలపై, అలాగే కాంగ్రెస్ అంతర్గత రాజకీయాలపై ప్రభావం చూపవచ్చు. ఉత్తరాది రాష్ట్రాల్లో బీజేపీ బలంగా ఉన్న తరుణంలో, రేవంత్ రెడ్డి వ్యాఖ్యలను బీజేపీ తనకు అనుకూలంగా మలుచుకునే అవకాశం ఉంది. కాంగ్రెస్ ఉత్తరాదిని వ్యతిరేకిస్తోంది అనే ముద్ర పడకుండా కాంగ్రెస్ అధిష్టానం ఎలా మేనేజ్ చేస్తుందన్నది ఆసక్తికరంగా మారింది. డీలిమిటేషన్ అంశం కాంగ్రెస్ పార్టీలో అంతర్గత విభేదాలను లేదా భిన్నమైన ఆలోచనా ధోరణులను బయటపెట్టింది. రేవంత్ రెడ్డి తనదైన శైలిలో దక్షిణాది సెంటిమెంటును రగిలిస్తుంటే, జాతీయ నాయకత్వం మాత్రం ఆచితూచి అడుగులు వేస్తోంది.

# కేసీఆర్, జగన్ ఫ్రెండ్ షిప్...

# గులాబీ గూటికి జీవన్ రెడ్డి



**హైదరాబాద్ :** తెలంగాణలో పార్టీ మారిన ఎమ్మెల్యేల విషయంలో స్పీకర్ తీర్పు వెలువరించినా.. ఈ వ్యవహారం మళ్లీ హైకోర్టుకు ఎక్కింది. స్పీకర్ నిర్ణయాన్ని రద్దు చేయాలంటూ.. పలువురు పిటిషన్లు దాఖలు చేశారు. తాజాగా ఆ పిటిషన్లను స్వీకరించిన తెలంగాణ హైకోర్టు.. కౌంటర్ దాఖలు చేయాలని.. తాజాగా ఏడుగురు ఎమ్మెల్యేలకు నోటీసులు ఇచ్చింది. ఇక ఇప్పటికే ఇదే వ్యవహారంలో దానం నాగేందర్‌కు హైకోర్టు నోటీసులు ఇవ్వడం గమనార్హం. తెలంగాణలో పార్టీ ఫిరాయింపుల వ్యవహారం ఒక కొలిక్కి రావడం లేదు. పార్టీ మారినట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్న 10 మంది ఎమ్మెల్యేల వ్యవహారంలో ఏదో ఒక నిర్ణయం తీసుకోవాలని సుప్రీంకోర్టు ఇచ్చిన ఆదేశాలతో తెలంగాణ అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్.. తన నిర్ణయాన్ని ఇటీవలె వెలువరించారు. 10 మంది ఎమ్మెల్యేలు పార్టీ మారినట్లు ఎలాంటి ఆధారాలు లేవని పేర్కొంటూ.. వారిపై అనర్హత వేటు వేయాలంటూ దాఖలైన పిటిషన్లను అన్నింటినీ కొట్టిపారేశారు. అయితే ఈ వ్యవహారం అంతటితో ఆగడం లేదు. స్పీకర్ గడ్డం ప్రసాద్ తీసుకున్న నిర్ణయాన్ని సవాల్ చేస్తూ.. మళ్లీ హైకోర్టులో పిటిషన్లు దాఖలయ్యాయి. ఈ క్రమంలోనే పిటిషనర్లు చేసిన వాదనలను విన్న తెలంగాణ హైకోర్టు.. పార్టీ మారినట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్న ఏడుగురు బీఆర్ఎస్ ఎమ్మెల్యేలకు తాజాగా నోటీసులు జారీ చేసింది. అదే సమయంలో స్పీకర్ గడ్డం ప్రసాద్‌కు కూడా నోటీసులు ఇచ్చింది. ఇప్పటికే ఇదే వ్యవహారంలో దానం నాగేందర్‌కు హైకోర్టు నోటీసులు జారీ చేసింది. తాజాగా కాలే యాదయ్య, అరికెపూడి గాంధీ, ప్రకాష్ గౌడ్, పోచారం శ్రీనివాస్ రెడ్డి, బండ్ల కృష్ణమోహన్ రెడ్డి, తెల్లం వెంకట్రావులపై పిటిషన్‌లు దాఖలు అయ్యాయి. ఈ పిటిషన్లపై విచారణ జరిపిన హైకోర్టు.. కౌంటర్ దాఖలు చేయాలని ఈ ఏడుగురు ఎమ్మెల్యేలకు ఆదేశాలు ఇచ్చింది. ఈ పార్టీ ఫిరాయింపుల వ్యవహారంలో తదుపరి విచారణను వచ్చే నెల 16వ తేదీకి వాయిదా వేస్తున్నట్లు హైకోర్టు స్పష్టం చేసింది. దీంతో పూర్తి అయిపోయింది అనుకున్న తెలంగాణ పార్టీ ఫిరాయింపుల కేసు మళ్లీ మొదటికి వచ్చింది. మరోవైపు.. ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్‌కు ఇటీవలె హైకోర్టు నోటీసులు జారీ చేసిన సంగతి తెలిసిందే. బీజేపీ శాసనసభా పక్షనేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి దాఖలు చేసిన పిటిషన్‌పై విచారణ చేపట్టిన హైకోర్టు నోటీసులు ఇచ్చింది. దానం నాగేందర్.. బీఆర్ఎస్ పార్టీ తరఫున ఎమ్మెల్యేగా గెలిచిన తర్వాత కాంగ్రెస్ పార్టీలో చేరారని.. ఆ తర్వాత కాంగ్రెస్ పార్టీ బీఫామ్‌పై లోక్‌సభ ఎన్నికల్లో సికింద్రాబాద్ నుంచి పోటీ చేసి ఓడిపోయినట్లు తెలిపారు. అయినప్పటికీ దానం నాగేందర్ పార్టీ మారినట్లు ఆధారాలు లేవని అనర్హత పిటిషన్‌ను స్పీకర్ గడ్డం ప్రసాద్ కొట్టేశారని.. ఈ నేపథ్యంలోనే స్పీకర్ ఇచ్చిన తీర్పును కొట్టేయాలని తన పిటిషన్‌లో ఏలేటి మహేశ్వర్ రెడ్డి హైకోర్టుకు విజ్ఞప్తి చేశారు.

# పెట్రోల్ బంకుల వద్ద కొనసాగుతున్న క్యూ



**హైదరాబాద్ :** హైదరాబాద్ నగరంలోని పలు ప్రాంతాల్లో ఉదయం పెట్రోలు బంకుల వద్ద వాహనదారుల రద్దీ విపరీతంగా పెరిగింది. పశ్చిమాసియాలో ఉద్రిక్తతలు కొనసాగుతుండటంతో పెట్రోల్, డీజిల్ కొరత ఏర్పడుతుందనే ప్రచారం సోషల్ మీడియాలో జోరుగా సాగుతోంది. మంగళవారం పలు బంకుల వద్ద నో స్టాక్ బోర్డులు కనిపించడంతో ఆందోళనకు గురైన వాహనదారులు తమ ట్యాంక్ ఫుల్ చేయించుకునేందుకు బంకుల వద్దకు పోటెత్తారు. కూకట్పల్లి, ప్రగతినగర్, ఎర్రగడ్డ, సనత్నగర్, అమీర్పేట, సికింద్రాబాద్, బేగంపేట, ఖైరతాబాద్ వంటి ప్రధాన జంక్షన్లలో కిలోమీటర్ల మేర వాహనాలు బారులు తీరాయి. అకస్మాత్తుగా పెరిగిన డిమాండ్ కారణంగా కొన్ని పెట్రోల్ బంకుల్లో స్టాక్ అయిపోయింది. దీంతో యాజమాన్యాలు 'నో స్టాక్' బోర్డులు ప్రదర్శించడంతో వాహనదారుల్లో మరింత ఆందోళన నెలకొంది. గంటల తరబడి క్యూ లైన్లలో వేచి చూడటం వల్ల ప్రధాన రహదారులపై ట్రాఫిక్ స్తంభించి పోయింది. చాలా మంది వినియోగదారులు ముందస్తు జాగ్రత్తగా క్యాన్లలో కూడా ఇంధనాన్ని తీసుకెళ్లేందుకు ప్రయత్నాలు మొదలుపెట్టారు. ఈ పరిస్థితిపై హైదరాబాద్ పోలీస్ కమిషనర్ సజ్జనార్ స్పందిస్తూ కీలక విజ్ఞప్తి చేశారు. పెట్రోల్, డీజిల్ కొరతపై వస్తున్న వార్తలన్నీ కేవలం వదంతులు మాత్రమేనని, నగరంలో ఇంధన సరఫరాకు ఎలాంటి ఆటంకం లేదని ఆయన స్పష్టం చేశారు. సోషల్ మీడియాలో వచ్చే తప్పుడు ప్రచారాలను నమ్మి ఆందోళన చెందవద్దని, బంకుల వద్ద అనవసరంగా గుమిగూడటం వల్ల ట్రాఫిక్ సమస్యలు తలెత్తుతున్నాయని ఇతర అధికారులు కూడా తెలిపారు. ప్రజలు సంయమనం పాటించాలని పోలీసులు కోరుతున్నారు. నగరవ్యాప్తంగా పెట్రోల్, డీజిల్, ఎల్పీజీ గ్యాస్ కొరత సామాన్యుడిని ఉక్కిరిబిక్కిరి చేస్తోంది. ముఖ్యంగా ఉప్పల్, మల్లాపూర్ వంటి ప్రాంతాల్లో పెట్రోల్ బంకులు అకస్మాత్తుగా మూతపడటంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. బంకుల వద్ద నో స్టాక్ బోర్డులు దర్శనమిస్తుండటంతో, ఇది నిజమైన కొరతనా లేక ధరలు పెరుగుతాయన్న ఆశతో యజమానులు సృష్టిస్తున్న కృత్రిమ కొరతనా అన్న అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ప్రభుత్వం తక్షణమే స్పందించి బంకుల్లో తనిఖీలు చేపట్టాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. మరోవైపు, ఎల్పీజీ గ్యాస్ కోసం ఆటో డ్రైవర్ల కష్టాలు వర్ణనాతీతం. లక్డీకాపూల్ వంటి రద్దీ ప్రాంతాల్లో వందలాది ఆటోలు కిలోమీటర్ల మేర క్యూ కట్టడం పరిస్థితి తీవ్రతకు అద్దం పడుతోంది. గంటల తరబడి నిరీక్షణతో ఆటో కార్మికుల ఉపాధి దెబ్బతినడమే కాకుండా, ఆ ప్రాంతంలో భారీగా ట్రాఫిక్ జామ్ ఏర్పడుతోంది. యుద్ధం కారణంగా సరఫరా దెబ్బతిందని చెబుతున్నా, క్షేత్రస్థాయిలో తలెత్తిన ఈ ఇంధన సంక్షోభం సామాన్యుల జీవితాలను అతలాకుతలం చేస్తోంది.

## ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆకస్మిక తనిఖీ.

## జిల్లా మాత శిశు సంరక్షణ అధికారి జయపాల్ రెడ్డి.

**ఇబ్రహీంపట్నం మార్చి 26** ప్రాథమిక ఆరోగ్యకేంద్రము జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండల కేంద్రంలోని జిల్లా మాత శిశు సంరక్షణ అధికారి డాక్టర్ జయపాల్ రెడ్డి ఆకస్మికంగా తనిఖీ చేశారు. తల్లులను ఆరోగ్య కేంద్రంతో అందుతున్న సేవల గూర్చి అడిగి తెలుసుకున్నారు. గర్భిణీ స్త్రీలకు పరీక్షలు నిర్వహించారు. అనంతరం గర్భిణీ స్త్రీలతో మాట్లాడుతూ ప్రభుత్వ ఆసుపత్రిలోనే కాన్పు చేసుకోవాలని అన్ని రకాల వసతులు ప్రభుత్వ ఆసుపత్రిలో ఉన్నాయని, సాధారణ కాన్పు వల్ల కలిగే లాభాలు, తల్లిపాల ప్రాముఖ్యత, వ్యాధి నిరోధక టీకాలు తదితర విషయాల గురించి తల్లులకు వివరించారు. ఆసుపత్రిలోని ల్యాబ్ లో నిర్వహిస్తున్న పరీక్షలు, డ్రగ్స్ స్టోర్ రూమ్, వ్యాక్సిన్ స్టోర్ రూమ్, ఓపి మొదలైన వాటినీ పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ఎల్ వనజ వైద్యాధికారి, సి హెచ్ ఓ విజయభాస్కర్, సూపర్వైజర్లు, నర్సింగ్ ఆఫీసర్స్, ఫార్మసిస్ట్, లాబ్ టెక్నీషియన్ ఏఎన్ఎం ఆశాలు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదాల నివారణే భాగంగా

## వాహనదారులకు, ప్రయాణికులకు అవగాహన

**సిద్దిపేట** : రోడ్డు ప్రమాదాల నివారణే లక్ష్యంగా చేపట్టిన 'అరైవ్-అలైవ్' రోడ్డు భద్రతా కార్యక్రమంలో భాగంగా గురువారం సిద్దిపేట మోడ్రన్ బస్ స్టాండ్ వద్ద వాహనదారులకు మరియు ప్రయాణికులకు ట్రాఫిక్ నిబంధనలపై విస్తృత అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ ఎస్.ఐ గోపాల్ రెడ్డి, ఎస్.ఐ ఉమేష్, ట్రాఫిక్ సిబ్బంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు ప్రయాణికులను ఉద్దేశించి మాట్లాడుతూ పలు కీలక సూచనలు చేశారు: ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా ఐ.ఎస్.ఐ ముద్ర కలిగిన హెల్మెట్ ధరించాలని, కార్లలో ప్రయాణించే వారు సీట్ బెల్ట్ పెట్టుకోవాలని సూచించారు. "వేగం కన్నా ప్రాణం ముఖ్యం" అని గుర్తు చేస్తూ, పరిమితికి మించిన వేగంతో వాహనాలు నడపవద్దని కోరారు. సిగ్నల్ జంపింగ్ చేయడం వల్ల జరిగే ప్రమాదాల గురించి వివరిస్తూ, ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలను స్వచ్ఛందంగా పాటించాలని పిలుపునిచ్చారు. డ్రంక్ అండ్ డ్రైవ్ వల్ల కలిగే అనర్థాలను ప్రయాణికులకు వివరించారు. రోడ్డు భద్రత అనేది కేవలం పోలీసుల బాధ్యత మాత్రమే కాదని, ప్రతి పౌరుడు బాధ్యతగా వ్యవహరించినప్పుడే ప్రమాద రహిత సిద్దిపేటను సాకారం చేసుకోవచ్చని అధికారులు ఈ సందర్భంగా పేర్కొన్నారు.

## జిల్లాలో ఇంధన కొరత లేదు

**పుకార్లను నమ్మవద్దు**

**జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్**

**నిర్మల్ :** జిల్లాలో పెట్రోల్, డీజిల్, ఎల్పీజీ గ్యాస్ నిల్వలు సమృద్ధిగా ఉన్నాయని, ప్రజలు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ గురువారం ఒక ప్రకటన లో తెలిపారు. ఇటీవల కొన్ని పెట్రోల్ బంకుల వద్ద క్యూ లైన్లు కనిపిస్తున్న నేపథ్యంలో, పరిస్థితిని సమీక్షించి సంబంధిత అధికారులకు తక్షణ సూచనలు జారీ చేసినట్లు వెల్లడించారు. జిల్లాలో ఇంధన కొరత ఉందంటూ వస్తున్న వార్తలు పూర్తిగా అపోహలేనని స్పష్టం చేసిన కలెక్టర్, అవసరం లేకపోయినా ప్రజలు బంకుల వద్దకు చేరుకోవడం వల్ల అనవసర రద్దీ ఏర్పడుతోందన్నారు. పెట్రోల్, డీజిల్ సరఫరా సజావుగా కొనసాగుతోందని, పెట్రోల్ బంకుల అసోసియేషన్ ప్రతినిధులు కూడా తమ వద్ద తగిన నిల్వలు ఉన్నట్లు ధృవీకరించినట్లు తెలిపారు. ఎల్పీజీ గ్యాస్ సరఫరా సాధారణంగానే? జిల్లాలో ఎల్పీజీ గ్యాస్ కొరత లేదని కలెక్టర్ స్పష్టం చేశారు. గ్యాస్ సిలిండర్ల బుకింగ్, సరఫరా ప్రక్రియ యథావిధిగా కొనసాగుతోందని, వినియోగదారులు ఆందోళన చెందవద్దని సూచించారు. క్షేత్రస్థాయిలో పర్యవేక్షణపరిస్థితిని దగ్గరగా గమనించేందుకు అదనపు కలెక్టర్లు పలు ప్రాంతాల్లో తనిఖీలు నిర్వహించినట్లు తెలిపారు. అవసరమైన చోట్ల వెంటనే చర్యలు తీసుకునేలా అధికారులను అప్రమత్తం చేసినట్లు పేర్కొన్నారు. పానిక్ బాయింగ్ చేయవద్దుసోషల్ మీడియా లేదా ఇతర మార్గాల్లో వ్యాపిస్తున్న అసత్య ప్రచారాలను నమ్మి ప్రజలు 'పానిక్ బాయింగ్'కు పాల్పడవద్దని కలెక్టర్ విజ్ఞప్తి చేశారు. జిల్లా యంత్రాంగం నిరంతరం పరిస్థితిని పర్యవేక్షిస్తోందని, ప్రజలకు అవసరమైన ఇంధన వనరులు నిరంతరం అందుబాటులో ఉంటాయని భరోసా ఇచ్చారు.

## మహిళా సాధికారత కోసం ప్రభుత్వం కృషి...

## ఎమ్మెల్యే సంజయ్ కుమార్...

**రాయికల్ :** జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్ గురువారం రోజున రాయికల్ మండలంలో వివిధ గ్రామాలలో 70 లక్షలతో మహిళ సంఘ భవనాల నిర్మాణాలకు శంకుస్థాపనలు చేశారు. రాయికల్ మండలం కిష్టంపేట గ్రామంలో 20 లక్షలతో రెండు, భూపతి పూర్ గ్రామంలో 20 లక్షలతో రెండు, వడ్డే లింగాపూర్ గ్రామంలో 10 లక్షలతో ఒకటి, వడ్డెర కాలనీ లో 10 లక్షలతో ఒకటి, చర్ల కొండాపూర్ గ్రామంలో 10 లక్షలతో ఒకటి మహిళా సంఘం భవనాలకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ జగిత్యాల నియోజకవర్గం లో 60 కి పైగా మహిళా సంఘం భవనాలు మంజూరు అయ్యాయి. మహిళా సాధికారత కోసం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుంది, మహిళలకు 1300 కోట్ల బ్యాంక్ వడ్డీ ప్రభుత్వం చెల్లించింది. 200 యూనిట్ల ఉచిత కరెంట్, సన్న బియ్యం, రేషన్ కార్డులు, ఇలా అనేక సంక్షేమ పథకాలు అమలు చేయడం జరిగిందని అన్నారు. ఆరోగ్య శ్రీ వైద్యం 10 లక్షలకు పెంచిందని, అత్యధిక పల్లె దవాఖానాలు జగిత్యాల మంజూరు అయ్యాయని, తెలంగాణ రాష్ట్రంలో విద్య వైద్యం మీద ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటుందని అన్నారు.

## నిర్భయ నిధులతో మహిళల భద్రతకు పెద్దపీట

**ములుగు** : నిర్భయ నిధులతో మహిళల భద్రతకు పెద్దపీట వేయడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ అన్నారు. గురువారం జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ మహిళలు, బాలికల రక్షణే ధ్యేయంగా కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన నిర్భయ నిధి పథకం ద్వారా ములుగు జిల్లాలో "ఇన్‌క్లూజివ్ సిటీస్ ఫర్ ఉమెన్ అండ్ గర్ల్స్" పైలట్ ప్రాజెక్టను సమర్థవంతంగా అమలు చేసేందుకు జిల్లా స్థాయి కమిటీ సమావేశాన్ని తమ ఛాంబర్ లో నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో మహిళా భద్రతా ప్రమాణాలను పెంచడంపై సంబంధిత అధికారులకు అవగాహన కల్పించడం జరిగిందని తెలిపారు. ములుగు జిల్లాలోని మహిళలు, బాలికలు మరింత సురక్షితమైన సౌకర్యవంతమైన అవకాశాలను కలిగి ఉండేందుకు గాను పింక్ ఆటోస్ సౌకర్యాలను కల్పించడం, జన సమూహ కూడలిలో సీసీటీవీ కెమెరాలను ఏర్పాటు, వివిధ వృత్తులలో పనిచేస్తున్న బాలింత మహిళలు, వారి శిశువుల భద్రత, పరిరక్షణకై పని ప్రదేశాలలో ప్రత్యేక క్రెష్ సెంటర్ల ఏర్పాటు, డే కేర్ సెంటర్లను ఏర్పాటు చేయడానికి, జిల్లాలోని ప్రధాన పర్యాటక ప్రదేశాలైన మేడారం, లక్నవరం, రామప్ప, బోగత, మల్లూరు దేవాదుల మొదలైన పర్యాటక కేంద్రాలలో అన్ని సౌకర్యాలతో కూడిన ప్రత్యేక సెంటర్లను ఏర్పాటు చేయడానికి సంబంధించిన ప్రతిపాదనలను సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ అంశాలతో కూడిన సమగ్ర ప్రాజెక్ట్ రిపోర్ట్ కేంద్ర ప్రభుత్వానికి సమర్పించాల్సి ఉండగా వెంటనే ప్రతిపాదనలను చేయాలని అన్నారు.

## జిల్లాలో సరిపడా ఇంధన, ఎల్పిజి గ్యాస్ నిలువలు

**ములుగు :** ములుగు జిల్లా ప్రజలకు సరిపడా ఇంధన, ఎల్పిజి గ్యాస్ సిలిండర్ల నిలువలు ఉన్నాయని ప్రజలు ఎవరు అసత్య ప్రచారాలను నమ్మి ఆందోళనకు గురి కావద్దని ములుగు జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఎల్‌పీజీ వంట గ్యాస్ మరియు పెట్రోల్, డీజిల్ సరఫరాకు సంబంధించి ప్రజలు ఎటువంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని స్పష్టం చేశారు. జిల్లాలో ఇంధన నిల్వలు సరిపడా అందుబాటులో ఉన్నాయని, సరఫరా నిరంతరాయంగా కొనసాగుతుందని తెలిపారు. జిల్లాలోని పెట్రోల్ బంకుల్లో ఇంధనం, ఎల్‌పీజీ గ్యాస్ ఏజెన్సీల వద్ద సరిపడా స్టాక్ అందుబాటులో ఉందని, ముందస్తు బుకింగ్స్ కూడా పూర్తి చేయడం జరిగిందని పేర్కొన్నారు. ఇంధన సరఫరాలో ఎటువంటి అంతరాయం కలగకుండా డీలర్లు రీటైల్ యూనిట్లు, సివిల్ సప్లైస్ అధికారులతో సమన్వయం చేయడం జరుగుతుందని, రాష్ట్రవ్యాప్తంగా కూడా సరఫరాలో ఎలాంటి ఇబ్బందులు లేవని అన్నారు. ఇంధనాన్ని గ్యాస్ సిలిండర్లను అక్రమంగా నిల్వ చేయడం, కృత్రిమ కొరత సృష్టించడం వంటి పనులకు పాల్పడితే చట్టపరమైన కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ ప్రకటనలో తెలిపారు




# రామ్ చరణ్ బర్త్ డే స్పెషల్.. టీజర్ రిలీజ్ టైమ్ ఫిక్స్.!

రామ్ చరణ్– బుచ్చిబాబు కాంబోలో వస్తోన్న మోస్ట్ అవైటేడ్ మూవీ పెద్ది. రూరల్ స్పోర్ట్స్ డ్రామాగా వస్తోన్న ఈ సినిమా కోసం మెగా ఫ్యాన్స్ ఎంతో ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు. ప్రస్తుతం ఈ మూవీ షూటింగ్ శరవేగంగా జరుగుతోంది. ఒక్క రోజు ముందే రామ్ చరణ్ ఎడమ కన్నుకు చిన్న గాయం కావడంతో కాస్తా గ్యాప్ ఇచ్చారు. మార్చి 27న రామ్ చరణ్ బర్త్ డే అప్‌డేట్ కోసం ఫ్యాన్స్ ఎంతో ఆసక్తిగా ఎదురు చూస్తున్నారు తాజాగా పెద్ది మూవీ టీమ్ అభిమానులకు గుడ్ న్యూస్ చెప్పింది. రేపు ఉదయం 9 గంటల 45 నిమిషాలకు అప్‌డేట్ రానుందని ప్రకటించారు. ఇక ఒక్క రోజు మాత్రమే మిగిలి ఉంది..ఇప్పటిదాకా బ్యాట్ పట్టుకుని అతన్ని చూశారు కదా.. ఇప్పుడు గదతో విరుచుకుపడబోతున్నాడు.. రేపు (మార్చి 27) ఉదయం 9:45 గంటలకు అతను రణరంగంలోకి అడుగుపెట్టబోతున్నాడు అంటూ గదతో ఉన్న ఫోటోను షేర్ చేసింది. చెర్రీ పుట్టినరోజు కానుకగా పెద్ది టీజర్ రిలీజ్ చేయనున్నట్లు తెలుస్తోంది. కాగా.. ఈ చిత్రం ప్రపంచవ్యాప్తంగా ఏప్రిల్ 30న ప్రేక్షకుల ముందుకు రానుంది.



# మ్యూజికల్ లవ్ స్టోరీతో రాబోతున్న అనన్య పాండే

బాలీవుడ్ యంగ్ బ్యూటీ అనన్య పాండే, నటుడు లక్ష్య జంటగా నటిస్తున్న సరికొత్త మ్యూజికల్ లవ్ స్టోరీ 'చాంద్ మేరా దిల్'. వివేక్ సోనీ దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఈ సినిమాను కరణ్ జోహార్‌కు చెందిన ధర్మ ప్రొడక్షన్స్ నిర్మిస్తోంది. మే 22న ఈ చిత్రాన్ని విడుదల చేయబోతున్నట్లు ప్రకటిస్తూ మేకర్స్ ఒక ఆసక్తికరమైన పోస్టర్‌ను వదిలారు. ఈ సినిమా పోస్టర్‌పై ఉన్న "ప్రేమ కాస్త పిచ్చివాళ్లను చేస్తుంది.. మీకు తెలుసా?" అనే క్యాప్షన్ ఇప్పుడు సోషల్ మీడియాలో హాట్ టాపిక్‌గా మారింది. కేవలం మామూలు ప్రేమకథలా కాకుండా, ప్రేమలో ఉండే ఆ గాఢతను, ఆ పిచ్చిని ఇందులో చాలా లోతుగా చూపించబోతున్నారని ఈ క్యాప్షన్ ద్వారా అర్థమవుతోంది. అనన్య, లక్ష్య ఒకరి చేతులు ఒకరు పట్టుకుని, ఎంతో ఎమోషనల్‌గా దగ్గరగా కూర్చున్న తీరు ప్రేక్షకులను కట్టిపడేస్తోంది. ఈ పోస్టర్‌లో మరో హైలైట్ ఏమిటంటే, ఆ జంట వెనుక ఉన్న బుద్ధ విగ్రహం. బుద్ధుని సాక్షిగా సాగే ఈ ప్రేమ ప్రయాణం ఎలాంటి మలుపులు తిరుగుతుందో అని నెటిజన్లు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. ధర్మ ప్రొడక్షన్స్ అంటేనే మంచి సంగీతం, విజువల్స్‌కు కేరాఫ్ అడ్రస్. అదే స్థాయిలో ఈ మ్యూజికల్ లవ్ స్టోరీని మే 22న సమ్మర్ కానుకగా థియేటర్లలోకి తీసుకురాబోతున్నారు. అనన్య పాండే తన గ్లామర్‌తో, లక్ష్య తన నటనతో ఈ సినిమాలో మ్యాజిక్ చేయబోతున్నారని తెలుస్తోంది.

# మాస్ ప్లాన్‌లో రామ్.. లోకేష్ అసిస్టెంట్‌తో మూవీ



ఎనర్జిటిక్ స్టార్ రామ్ పోతినేని ఇటీవల 'ఆంధ్ర కింగ్ తాలూకా' చిత్రంతో ప్రేక్షకులను అలరించిన సంగతి తెలిసిందే. ఈ సినిమా విడుదలై చాలా రోజులు గడిచినప్పటికీ, ఆయన తదుపరి చిత్రంపై అధికారిక ప్రకటన మాత్రం ఇప్పటివరకు వెలువడలేదు. దీంతో రామ్ నెక్స్ట్ ప్రాజెక్ట్‌పై అభిమానుల్లో ఆసక్తి నెలకొంది. గత కొంతకాలంగా రామ్ ఓ హర్రర్ థ్రిల్లర్ జానర్‌లో సినిమా చేయడానికి ఆసక్తి చూపుతున్నారనే వార్తలు సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి. ఈ నేపథ్యంలో తాజాగా ఆయన తదుపరి సినిమాకు సంబంధించిన ఆసక్తికరమైన సమాచారం ఇండస్ట్రీ వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది. ప్రస్తుతం అందుతున్న సమాచారం ప్రకారం, కోలీవుడ్ స్టార్ దర్శకుడు లోకేష్ కనకరాజ్ వద్ద అసోసియేట్‌గా దాదాపు మూడు నుంచి నాలుగు చిత్రాలకు పనిచేసిన లోగి విఘ్నేష్ దర్శకత్వంలో రామ్ తన తదుపరి చిత్రం చేయబోతున్నట్లు తెలుస్తోంది. ఇప్పటికే ఈ ఇద్దరి మధ్య కథా చర్చలు పూర్తయ్యాయని, దర్శకుడు విఘ్నేష్ వినిపించిన కథ రామ్‌కు నచ్చడంతో ఆయన ఈ ప్రాజెక్ట్‌కు గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్లు సమాచారం. త్వరలోనే ఈ ప్రాజెక్ట్‌పై అధికారిక ప్రకటన వచ్చే అవకాశాలు ఉన్నాయని, మిగతా నటీనటులు మరియు టెక్నీషియన్ల వివరాలు కూడా త్వరలో వెల్లడయ్యే అవకాశముందని తెలుస్తుంది.



# మరోసారి 'సితార'లో నితిన్?

ప్రస్తుతం టాలీవుడ్‌లో అత్యంత డేంజర్ జోన్‌లో కెరీర్‌ను కొనసాగిస్తున్న హీరోల్లో నితిన్ ఒకరిగా కనిపిస్తున్నారు. ఈయనకు ఆఖరుగా 2020లో విడుదలైన 'భీష్మ' చిత్రంతో మంచి విజయం దక్కింది.ఆ తర్వాత నుండి ఆయన నటించిన పలు చిత్రాలు బాక్స్ ఆఫీస్ వద్ద ఆశించిన స్థాయిలో విజయం సాధించకపోవడంతో, నితిన్ తదుపరి సినిమాలపై ఆసక్తి నెలకొంది. నితిన్‌కు బాగా కలిసి వచ్చిన నిర్మాణ సంస్థల్లో సీతారా ఎంటర్టైన్మెంట్స్ బ్యానర్ ముందు వరుసలో ఉంటుంది. ఈ బ్యానర్‌లో ఆయన ఇప్పటికే 'భీష్మ', 'రంగ్ దే' వంటి చిత్రాలు చేసి ప్రేక్షకులను అలరించారు. తాజాగా ముచ్చటగా మూడోసారి ఈ బ్యానర్‌లోనే నితిన్ సినిమా చేయబోతున్నట్లు ఇండస్ట్రీ వర్గాల్లో చర్చ సాగుతోంది. ఈ ప్రాజెక్ట్‌ను ఓ కొత్త దర్శకుడు తెరకెక్కించనున్నట్లు సమాచారం. ఇప్పటికే ఈ సినిమాకు సంబంధించిన కథ దాదాపు పూర్తయినట్లు, మరికొన్ని రోజుల్లో అధికారిక ప్రకటన వెలువడే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. ఇదిలా ఉండగా, నితిన్ వి.ఐ. ఆనంద్ దర్శకత్వంలో ఓ సైన్స్ ఫిక్షన్ చిత్రానికి గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్లు సమాచారం. ఈ మూవీపై అభిమానుల్లో మంచి ఆసక్తి నెలకొంది. అలాగే 'ఆయ్' చిత్ర దర్శకుడు అంజి కె మణిపుత్రతో కూడా ఓ సినిమా చేసే ఆలోచనలో ఉన్నట్లు టాలీవుడ్ వర్గాల్లో ఓ టాక్ నడుస్తుంది.

Printed by Sree Seshasai Enterprises Published by Vaddi Srinivas Reddy on behalf of Sai Krishna Publications, printed at # 3-88, Chandra Theater, Main Road, Gosala, Krishna District - 521151 Andhra Pradesh and published at D.No. 6-121, 1st Floor, Sphurthy Building, Gosala Village, Urdu School Street, Vijayawada, Krishna District-521151 Andhra Pradesh. Editor Vaddi Srinivas Reddy- 94402 31967 . PRGI No. APTEL/26/A0119,